Vol. I

Book – 2

26th June, 1984
(Tuesday)
5 Ashadh, 1906 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | Oral Answers to Questions. | 115 |
| 2. | Short Notice Questions And Answers | 155 |
| 3. | Matter Under Rule 329<br>Re : Delay in publication of Results of S.S.C. and Intermediate Examinations held in March, 1984 | 165 |
| 4. | Condolence Motion<br>Re : Demise of Sri P. Rahimkhan, former Member of A.P. Legislative Assembly | 188 |
| 5. | Business of the House | 188 |
| 6. | Papers Laid On The Table | 189 |
| 7. | Paper Placed On The Tab'e | 190 |
| 8. | Government Bills | |
| | Andhra Pradesh State Electricity Board (Recovery of Dues) Bill, 1984 (Passed) | 190 |
| | Andhra Pradesh Public Premises (Evection of Unauthorised Occupants) Amendment Bill' 1983 | 215 |
| 9. | Announcement<br>Re : Fixation of Time for the Receipt of Amendments | 220 |
| 10. | Appendix | 220 |

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At Janatha Printers, ONGOLE.

**THE**

# ANDHRA PRADESH LAGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | .... | Sri T. Satyanarayana |
| Deputy Speaker : | .... | Sri A. Bheem Reddy |
| Panel of Chairman : | .... | 1. Sri D. Narayana Swamy<br>2. Sri E. Vasudeva Rao<br>3. Sri M. M. J. Thomas Chowdary<br>4. Kumari K. Prasuna<br>5. Sri Mandali Venkata Krishna Rao<br>6 Sri P. Ramachandra Reddy |
| Secreta.y ; | .... | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | .... | Sri C. Venkatesan<br>Sri N. Pattabhi Rama Rao |
| Assistant Secretaries : | .... | 1. Sri P. Satyanarayana Sastry<br>2. Sri P. V. K. LN. V. Raghava sarma<br>3. Sri K. V. N. Appa Rao<br>4. Sri V. V. Subrahmanyam<br>5. Sri V. V. Bhaskara Rao<br>6. Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter : | .... | Smt. M. V. S. Jayalakshmi |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Second day of the Fifth Session of the
Andhra Pradesh Lagislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 26th June, 1984

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### ASSIGNMENT OF LANDS TO NON-RESIDENTS

11—

*2822—Q—Sri V. V. Narayana Reddy (Markapur) :— Will the Minister for Revenue be pleased to state :

a) Whether it is a fact that Waste Lands in S. Nos 752, 753 and 754/1-2-3 are assigned to non-residents of Yerragonda palem village of Yerragonda palem Taluk, Prakasam Dist;

b) if so, the names of the assignees and the extent assigned ;

c) When these lands have been assigned to them;

d) Whether these assignees are relatives and friends of the then Revenue Divisional Officer, Markapur; and

e) if so, the reasons for assigning these lands to non residents ?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :—

ఎ) ఈ మూడు సర్వే నెంబర్లకుగాను సర్వే నెం. 752, 754/1 - 2-3 లలో మాత్రమే గల 15-11 ఎకరా లభూమిని ముగ్గురు వ్యక్తులకు కేటాయించటం జరిగింది.

(బి) 1) ఇంటూరు వీరభద్రరావు —— 5.00 ఎకరాలు

2) ఇంటూరు రాజారావు —— 5.06 ఎకరాలు

3) ఓవెం సాంబశివరావు —— 5.05 ఎకరాలు

(సి) 1981 ఏప్రిల్ నెలలో కేటాయించారు.

(డి) కేటాయింపు పొందిన ముగ్గురు వ్యక్తుల కులం ఒక్కటే. అందులో ఇద్దరు వ్యక్తుల యింటి పేరు, అప్పటి రెవెన్యూ డివిజనల్ అధికారి యింటి పేరు ఒక్కటే. ఆ విషయం గురించి వివరంగా దర్యాప్తు జరిపించవలసిందని జిల్లా కలెక్టరును ఆదేశించడం జరిగింది.

(ఇ) ఈ కేటాయింపులకు సంబంధించి కలెక్టరు సంతృప్తికరమైన కారణాలను సమర్పించలేదు. అందుచేత స్థానిక గ్రామీణులు కానివారికి అక్రమంగా చేసిన కేటాయింపులను రద్దు చేయవలసిందిగా కలెక్టరును ఆదేశించటం జరిగింది.

శ్రీ ఎం. జగన్నాథం (వర్ధన్నపేట) :— అధ్యక్షా, ప్రభుత్వం భూములను ఇవ్వడానికి గాను కొన్ని నార్మ్స్ ఉన్నాయి. హరిజనులకు, గిరిజనులకు ఇంతశాతం భూములివ్వాలని, భూమిలేని వారికి ఇంత ఇవ్వాలనేటటువంటిది ఏమైనా పెట్టించారా? ఆ వ్యక్తులు హరిజనులా, గిరిజనులా?

శ్రీ పి. మహేంద్రనాధ్:— అధ్యక్షా, అందులో ఒకరుమాత్రం మాజీ సైనికుడని చెప్పారు. మరొకరు హైదరాబాదులోని బేగంపేట నివాసి అన్నారు. 1981లో జరిగిన వ్యవహారం యిది. ప్రభుత్వానికికూడా అసైన్‌మెంట్ సక్రమంగా అయిందా అని కనుక్కోవడానికి ఆధారాలు కనబడలేదు. శాఖకు రాలేదు. వెంటనే కాన్సిల్ చేయమని ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ జి. ఎర్రు నాయుడు (చోడవరం) :— అధ్యక్షా, గవర్నమెంటు ఇస్తున్న భూములలో చాలావరకూ ఇంతకుముందు స్థానికులకు కాకుండా ఇతరులకు కొన్ని వందల ఎకరాలు ఇచ్చారు, తరువాత స్ట్రగుల్ తెస్తుంటే, రిప్లయ్ ఇస్తున్నారు. చాలామంది తహశీల్దార్లు, ఆర్. డి. ఓలు స్థానికులు కానివారికి కూడా ఇంతకుముందు పట్టాలు ఇచ్చారు. స్థానికులుకాని పక్షంలో ప్రభుత్వ దృష్టికి తెస్తే రద్దుచేస్తారా? హరిజనులు, గిరిజనులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎప్పుడూ భూములు దొరకటం లేదు. కరణాలు, మునసబుల మాయ ఉండేది. పట్టాల వ్యవహారం లోపభూయిష్టంగా ఉంది. అటువంటివాటిని కాన్సిల్ చేసి, మిలేని పేదవారికి ఇస్తారా?

శ్రీ పి. మహేంద్రనాధ్ :— అధ్యక్షా, ఇటీవల ఎసైన్‌మెంటు కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా రాంగ్‌ఫుల్ ఎసైన్‌మెంట్సు జరిగితే, పరిశీలించి అవసరమైన వాటిని కాన్సిల్ చేయడానికి చర్య తీసుకోమని ఆదేశాలున్నాయి. గౌరవ

సభ్యులు ఏవైనా మా దృష్టికి తెస్తే స్వయంగా ఎసైన్‌మెంటు కమిటీలో చర్చించి అధికారులకు చెప్పి, రెవ్యూ చేసే ప్రయత్నం చేస్తాను.

శ్రీ బి. సమ్మయ (పరకాల) :— అధ్యక్షా, స్థానికులు కానివారికి లాండ్ ఎసైన్‌మెంటు చేయడమనే విషయం ఇక్కడ ప్రధానమైనది. ప్రత్యేకంగా ఈ గ్రామంలో లాండ్‌లెస్ పూర్ అనేవారే లేరా? వారు అప్లికేషన్ పెట్టుకున్నా కన్సిడర్ చెయ్యలేదా ? ఏమి జరిగింది? ఆంధ్రప్రదేశ్‌లో లాండ్‌లెస్ పూర్ లేని గ్రామం ఒకటి ఉందనేది దీని ప్రకారం ఋజువు అవుతోంది. అసలు జరిగిందేమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, ఇది 1981లో గౌరవ సభ్యులు మంత్రిగా వున్న హయాంలో జరిగింది. ఇది సరియైనది కాదని గుర్తించి, రద్దు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ జి. మల్లేశ్ (అసిఫాబాద్) :— అధ్యక్షా, ఈ భూములలో ఒక విషయం ఏమంటే ఆ గ్రామానికి సంబంధించనివారికి పట్టాలు ఇవ్వడమూ, రెండోది హరిజనులకి పేదవారికి ఇవ్వవలసినవి సంపన్న కుటుంబాల వారికి ఉద్దేశ్యపూర్వకంగా ఇవ్వడమూ. ఈ రకంగా చేసిన అధికారులపై ఎటువంటి చర్య తీసుకుంటారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, వారు తప్పు చేశారని నిరూపిస్తే, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటాము. ఇప్పుడిప్పుడే అన్ని కేసులూ ఎసైన్‌మెంటు కమిటీకి వెళ్ళబోతున్నాయి. బై వర్‌ట్యూ అఫ్ దైర్ పోస్ట్స్, దే అర్ ది మెంబర్స్ ఆఫ్ ది కమిటీ. సభ్యులు ఇటువంటి విషయాలలో ఆసక్తి కనపరిస్తే, పట్టుకోవడానికి వీలుంటుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రికల్) :—అధ్యక్షా, కమిటీకి జరిగిపోయిన వాటిని రెవ్యూ చేసే అధికారం లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఉంది. అక్రమంగా జరిగినవి ఉంటే చూడడం జరుగుతుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, కమిటీ ముందుకి ఏవీ రెవ్యూకి రావడం లేదు. గతంలో ఉన్న ప్రాక్టీసే ఇది. ఇప్పుడు క్రొత్తగా ఏమైనా చేస్తే....

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, అధికారులు అటువంటి విషయాలను చర్చించకపోయినా, గౌరవ సభ్యులు చర్చకు తీసుకురావచ్చును.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, కమిటీకి ఇచ్చే అధికారాలలో దానినికూడా మెన్షన్ చేయించండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— చేసాము.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ఆ జి. వో. కాపీ సభకు యివ్వండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పిస్తాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, ఎర్రగొండపాలెం ఆర్. డి. వో. బంధువుల పేరుతో పట్టాలు పెట్టారు. దానిపై ఎటువంటి చర్యతీసుకున్నారు? ఆ భూమిని నమ్ముకుని ఉన్న ప్రజానీకానికి కాకుండా ఎక్కడనుంచో వచ్చిన పట్టణ వాసులకు ఇస్తున్నారు. నిర్ధిష్టంగా ఆ విషయం ఈ కేసులో ఋజువయింది. ఆర్. డి. వో. మీద ఏమి చర్య తీసుకున్నారు? ఇటువంటి పనులు చేసిన అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్:— అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సమ్మరీ ఎంక్వయిరీ చేసారు. ధృవపడలేదు. కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వడమైంది. రెగ్యులర్‌గా నిచారణ చేసి ఆర్. డి. వో. తహశీల్దారులపై. బాధ్యులయిన అధికారులపై అవసరమైన చర్య తీసుకోమని ఆదేశాలు ఇచ్చాము. విచారణ చేస్తున్నారు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు (అవనిగడ్డ) : అధ్యక్షా, ఎసైన్‌మెంటు ఇచ్చిన భూముల విలువ ఎంత? కొన్నిచోట్ల 5 ఎకరాలు, కొన్నిచోట్ల 10 ఎకరాలకు ఎసైన్‌మెంటు చేస్తున్నారు. అప్పర్ లిమిట్ ఎంత? మాగ్జిమమ్ వాల్యూ ఎంత?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, అదేమీ లేదు. ఇది లాండ్‌లెస్ పూర్‌కి ఎసైన్‌మెంటు చేస్తున్న విషయం.

## INCOME TO R. T. C. FROM ADVERTISEMENTS

12 –

*4339-(M)-Q:-Sarvasri G. Venkata Swamy Naidu (Kadiam) E. Vasudeva Rao. (Visakhapatnam-II) and N. Venkataratnam (Guntur-II) — Will the Minister for Transport be placed to state :

(a) the annual income being derived by the R. T. C. from the Advertisements of Private Companies on the A.P.S R T.C. buses; the district - wise figures thereof ;

(b) Whether it is a fact that the public are inconvenienced due to the display of Advertisements on all the four sides of the buses ; and

(a) if so, the action taken by the Government ?

రవాణాశాఖమంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ).

(ఎ) 1982, నవంబరు నుండి ఆరు సంవత్సరాల కాలంపాటు ప్రకటనలను సేకరించడానికిగాను మొత్తం సంస్థకు ఒక సోల్ ఏజెంటును సంస్థ నిర్ణయించింది. ఒప్పందం తేదీ నుండి అంటే 1982, నవంబరు నుండి రెండు సంవత్సరాల పాటు సోల్ ఏజెంటు ద్వారా లభించిన ఆదాయం వివరాలు ఈ క్రింద తెలియజేయడమయింది.

1. 1982–83 —రూ. 5.50 లక్షలు (1982, నవంబరు నుండి 1983, మార్చివరకు)

1. 1983–84 —రూ. 14.20 లక్షలు (1983, ఏప్రిలు నుండి 1984, మార్చి వరకు)

రోడ్డు రవాణా సంస్థ జిల్లా వారీగా అకౌంట్లను నిర్వహించడం లేదు. 1978–79, 1979–80, 1980–81, 1981–82, సంవత్సరాలకు ఆయా ప్రాంతం వారిగా లభించిన వాస్తవిక ఆదాయం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| ప్రాంతం | 1978–79 రూ. | 1979–80 రూ. | 1980–81 రూ. | 1981–82 రూ. | 1982 (1983 అక్టోబర్ వరకు) రూ. |
|---|---|---|---|---|---|
| 1. హైదరాబాదు | 3,92,818 | 4,98,038 | 4,85,134 | 5,11,588 | 1,09,257 |
| 2. కరీంనగరు | 55,435 | 48,623 | 20,836 | 11,139 | 17,463 |
| 3. విజయవాడ | 1,71,480 | 1,76,011 | 2.16.000 | 1,58,955 | 9,966 |
| 4. కడప | 7,369 | 4.402 | 2.737 | 15,553 | 10,687 |
| 5. విజయనగరం | 700 | 15,405 | 7.845 | 10,501 | 6,364 |

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. వెంకటస్వామి నాయుడు :— 1984–85 సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి బస్ అడ్వర్టైజ్‌మెంట్లు చేసినందువల్ల ఎంత వచ్చింది? 1983–84లో ఎంత వచ్చింది ?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— జిల్లా వారీగా లెక్కలు తీయరు. రీజియన్ వైజ్‌గా లెక్కలు తీసుకుంటాము.

శ్రీ జి. వెంకటస్వామి నాయుడు :— బస్‌లకు నాలుగు ప్రక్కలా ఎడ్వర్ టైజ్ చేస్తున్నారు. అది రేటు ఏ రకంగా ఉంటుంది ?

శ్రీ యస్. సత్యనారాయణ :— బస్‌కు నాలుగు ప్రక్కలా ఎడ్వర్ టైజ్ చేయరు. మూడు వైపులే చేస్తారు.

శ్రీ జి. వెంకటస్వామినాయుడు :—అడ్వర్ టైజ్ చేసినందుకు సంవత్సరమునకు ఎంత తీసుకొంటారు ?

శ్రీ యస్. సత్యనారాయణ :— ఆరు సంవత్సరములకు ఒకసారే కంట్రాక్టుకు ఇచ్చాము. మొదటి సంవత్సరం 13 లక్షలు. రెండవ సంవత్సరానికి 15 లక్షలు ఆ విధంగా పెరుగుతూ పోయి మొత్తం ఆరు సంవత్సరాలకు కలిపి రు. 120 లక్షలు అవుతుంది.

శ్రీ ఇ. వాసుదేవరావు :— ప్రస్తుతం మనకు బస్సులమీద ఎడ్వర్ టైజ్‌మెంట్లు బోర్డులు తగిలించడం వల్ల వచ్చే ఆదాయం కన్నా వాటికి బోర్డులు తగిలించినందువల్ల వచ్చే రిపేర్సు ఖర్చులు ఎక్కువ అవుతాయో మోనని అనుమానంగా ఉంది. రెండవది ఎడ్వర్ టైజ్‌మెంట్సు బస్సులకు సైడ్స్‌లో పెట్టడంవల్ల ముఖ్యంగా సిటీస్‌లో తిరిగే బస్సులు ఏమి ఏక్కడికి వెళతాయో తెలియదు కనుక అడ్వర్ టైజ్‌మెంట్సు చేయకుండా ఉండటానికి తగిన చర్యలు తీసుకుంటారా ? ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— ప్రత్యేకించి అదనముగా ఖర్చులు పెరగవు. లాభమే వస్తుంది, కలర్స్ అవీ వారే వేసుకుంటారు. రెండవ విషయం గమ్యస్థానం సూచించే బోర్డు ముందు వైపుకి స్పెషల్‌గా ఉంటుంది కనుక తెలుసుకోవడానికి ప్రయాణీకులకు ఏమీ ఇబ్బంది ఉండదు. ఇబ్బందికరంగా ఉంది అని తెలిసినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకునేవారు.

శ్రీ జె. సత్యనారాయణ రాజు (గజపతినగరం) :— అడ్వర్ టైజ్‌మెంట్సుకు వేసే రంగులు ఆర్. టి. సి. వారు వేస్తారా ? అడ్వర్ టైజ్‌మెంట్సు కంపెనీ వారే వేస్తారా ?

శ్రీ యస్. సత్యనారాయణ :— కంపెనీవారే వేస్తారు.

శ్రీ. బి. సమ్మయ్య :— ఈ సోల్ ఏజెంటును నియమించటానికి అనుసరించిన పద్ధతులు ఏమిటి ? ఎడ్వర్ టైజ్‌మెంటు చేసి టెండర్స్ కాల్ ఫర్ చేస్తారా ? ఏ బేసిస్ మీద తీసుకుంటారు ? రెండవది. సోల్ ఏజెంటువల్ల రాష్ట్ర వ్యాప్తంగా మోనాపలీ వుంటుంది. జిల్లాలవారిగా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ? జిల్లావారిగా ఇవ్వడం వల్ల ఇంకా కొంత మందికి ఇవ్వడానికి సదుపాయం ఉంటుంది.

శ్రీ యస్. సత్యనారాయణ :— టెండర్స్ పిలిచి నిర్ణయిస్తారు: ప్రొసీజర్ ప్రకారంగా హైయస్ట్ టెండరు ఎవరు పెడితే వారికే ఇచ్చారు. జిల్లాలవారిగా ఇంతకు ముందు చూసాము. గత నాలుగు సంవత్సరముల లెక్కలు చూస్తే రు. 7 లక్షలకు మించలేదు. ఇప్పుడు రు. 17 లక్షల వరకు వచ్చే అవకాశం వుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):— ఆర్.టి.సి. లలో జరిగే అడ్వర్ టైజ్‌మెంటు రేట్లు తక్కువగా వుంటున్నాయి. బయట జరిగే అడ్వర్ టైజ్‌మెంట్లకు యెక్కువగా వుంటున్నది. బయటవారు అడ్వర్ టైజ్‌మెంట్లకు చెల్లించేవిషయం దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారా? లేక ఏ విధంగా చేస్తున్నారు ? బిజినెస్ అడ్వర్ టైజ్‌మెంట్లకు ప్రముఖమయిన స్థానం ఉంది. కనుక ఏ విధంగా చేస్తున్నారు ?

శ్రీ యస్. సత్యనారాయణ :— టెండర్సు పిలిచి ఆరు సంవత్సరములకు ఒకే సారే నిర్ణయించారు.

## NATIONALISATION OF VIJAYAWADA CITY BUS ROUTES

13—

*1223--Q-- Sarvarsi Md. Rajab Ali, (Shujathanagar) G. Mallesh, B. Bhupathi Rao. (Palair) V. Abbaiah (Burgampahad) Gangineni Venkateswara Rao, (Vinukonda) and A. Jayaprakash, (Vijayawada East) Will the Minister for Transport be pleased to state

a) Whether it is a fact that a delegation led by Sri Md Rajab Alii MLA, along with Vijayawada city bus employees representatives requested the Chief Minister for nationalisation of Vijayawada city bus routes immediately; and

(b) if so, the action taken by the Government in this regard ?

శ్రీ యస్. సత్యనారాయణ :

ఎ) అవునండి.

బి) విజయవాడ టౌన్ సర్వీసులను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ స్వాధీనం చేసుకునే పథకాన్ని ప్రభుత్వం 18—5—1983 తేది రవాణాశాఖ జి. ఓ. ఎం.

ఎస్. నెం. 180లో ఆమోదించింది. ఈ పథకాన్ని ఆమోదించడానికి ముందే సంస్థ తాత్కాలిక పర్మిట్లను తీసుకొని విజయవాడ పట్టణంలోని కొన్ని రూట్లలో 51 బస్సులను నడపడం ప్రారంభించినది. కొన్ని మౌలిక సదుపాయాలు లేనందువలన, ఆమోదిత పథకాల ప్రకారం బస్సులను ముందుగా ప్రారంభించడానికి వీలు కాలేదు. అయితే రోడ్ రవాణా సంస్థ 5-1-1984వ తేదీన మోటారు వాహనాల చట్టంలోని 68-ఎఫ్, విభాగం క్రింద పర్మిట్ల మంజూరు కొరకు కృష్ణాజిల్లా ప్రాంతీయ రవాణా అధికార వర్గం కార్యదర్శి దరఖాస్తు పెట్టుకుంటే ఇందులో ప్రయివేట్ బస్సు యజమానులు రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ దాఖలుచేసి విజయవాడ టౌన్ సర్వీసులను స్వాధీనం చేసుకునే విషయానికి సంబంధించి యథాపూర్వ స్థితిని కొనసాగించేందుకు 19-1-1984న తాత్కాలిక ఉత్తర్వులు పొందటం జరిగింది. 19-1-1984న జారీ చేసిన ఉత్తర్వులను రిట్ దరఖాస్తులు తీర్మానం అయ్యేంత వరకూ కొనసాగించాలని 30-1-1984న హైకోర్టు తిరిగి ఉత్తర్వు చేసింది. ఈ రిట్ దరఖాస్తులు రాష్ట్ర హైకోర్టులో పెండింగు ఉన్నాయి. రిట్ దరఖాస్తుల తీర్మానం అయిన వెంటనే సంస్థ చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- ప్రతిపక్షం వారందరూ ఈ విషయంలో విజయవాడ సిటీబస్సు రూట్లను తక్షణం జాతీయం చేయాలని కోరారు. జాతీయం చేసేముందే హైకోర్టులో రిట్ వేసారు. ప్రభుత్వ పక్షాన తీసుకున్న చర్యలు ఏమిటి? నిర్ణయాలు అమలుచేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ప్రయత్నించి కౌంటర్ ఫైల్ చేసి దానిని సాధించడానికి మీరు చేసిన ప్రయత్నాలు ఏమిటి?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— మొట్టమొదట యిది కడప జిల్లాలో ప్రవేశ పెడదామనుకున్నాము. ఒకేసారి ఈ రెండు స్కీములు అమలు చేయడానికి సరిపడు బస్‌లు లేవు. సిటీ బస్సులు కేటాయించవలసిన అవసరం వున్నది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు లేక ఇబ్రహీంపట్నం డిపోను కట్టే కార్యక్రమం చేపట్టారు. జనవరి నుంచి సిటీబస్సులను కడప జిల్లాలో నడిపే కార్యక్రమం తీసుకుందామనుకున్నారు. అంతలో స్టే తెచ్చారు. 100 బస్సులను తయారు చేసుకొని కార్యక్రమం మొదలు పెడదాము అనుకునే లోపల స్టే రావడం వలన ఈ పని ఆగిపోయింది. కానీ ప్రభుత్వం తరపునుంచి జాప్యం కానీ, అశ్రద్ధకానీ లేదు. నేషనలైజ్ చేయాలనే ప్రభుత్వానికి ఉన్నది.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అడిగిన ప్రశ్న ప్రభుత్వం వైపునుంచి స్టేను తొలగించడానికి చేసిన ప్రయత్నం ఏమిటి?

శ్రీ యస్. సత్యనారాయణ :— ప్రయత్నం చేస్తుంటే తిరిగి దానిని ధృవీకరించడం జరిగింది. జూలై నెలలో విచారణకు వస్తుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— చేసే ప్రయత్నం అంత గట్టిగా ఉన్నది. స్టే తొలగించడానికి బదులు అది యింకా గట్టిగా చేసేవైపు పోతున్నారు.

శ్రీ యస్. సత్యనారాయణ :— ఉభయత్రా ఉన్నది. మేము గట్టిగానే ప్రయత్నము చేస్తున్నాము. ప్రయత్న లోపంలేదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— సాంకేతిక లోపాలతో పని చేస్తున్నారు. వాళ్ల తెచ్చుకున్న స్టేను తొలగించడానికి చేసే ప్రయత్నం అది యింకా బలపడటానికి దోహదం చేసేదిగా ఉంది.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— ఆ విధంగా ఏమీ లేదండి. ప్రయత్నం చేస్తున్నారు. అందులో కొంచెమయినా కూడా....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ వివరాలు ఏమిటో చెప్పండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— స్టే వెకేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— అధ్యక్షా, ప్రైవేటు బస్సులను జాతీయం చేసి ప్రభుత్వ పరంగా బస్సులను ప్రవేశ పెట్టాలనే ఆలోచన వుందని మీరు ఎన్నికల నాటినుంచి ప్రచారం చేశారు. కానీ మీ ఆలోచనకు, వాళ్ల స్టే తెచ్చుకున్నదానికి మధ్య చాలా కాలయాపన జరిగింది. నిజంగా ఈ ప్రభుత్వానికి బస్సు రూట్లను జాతీయం చేయాలనే ఆలోచన ఏమయినా వున్నదా? ఆ ఆలోచన వున్నట్లయితే ఇంత కాలయాపన చేయవలసిన పనిలేదు. కేవలం ప్రభుత్వ పక్షం నుంచే ఈ చర్య జరగబోతూ ఉన్నది. కావాలనే తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేటు యాజమాన్యాన్ని స్టే తెచ్చుకోమని ప్రోత్సహిస్తున్నది. రాజధానిగా వున్న హైద్రాబాద్ నగరంలో వివిధ జిల్లా కేంద్రాలనుంచి ప్రైవేటు బస్సులు 32 ఉండేవి. ఈ వేళ అవి 140 బస్సులకు పెరిగి కొన్ని లక్షల రూపాయల ఆదాయం వస్తూ ఉన్నది. అలాంటప్పుడు ఇంకా నష్టాలు వచ్చినవని మంత్రిగారు అసెంబ్లీలో సమాధానం చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికయినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వెంటనే ఈ బస్సులను జాతీయం చేయడానికి తక్షణం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, చిత్తశుద్ధి లేకుంటే టెంపరరీ పర్మిట్ల మీద సిటీలో బస్సులు పెడతామా? ఇప్పటికే 51 బస్సులు టెంపరరీ పర్మిట్లమీద నడుస్తున్నాయి. కోర్టు అభ్యంతరాల వల్లనే ఇది కొనసాగుతున్నది. ఇవాళ కాక

పోతే రేపు అయినా కోర్టు తీర్పు వస్తుంది. ఆ నాడయినా మా సంగతి తెలుస్తుంది గదా. కోర్టు తీర్పు రాగానే ఖచ్చితంగా పెడతామని చెబుతున్నాను. ప్రయివేటు వాళ్ళ సంగతి నేను ఇదివరకు కూడా చెప్పాను. దాదాపు 1,000, 2000 ల కేసులు వున్నాయి. నిన్న వెంకయ్యనాయుడుగారు కూడా అన్నారు. వాళ్ళు మాటి మాటికి కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకుంటున్నారు. ఇంటర్‌ఫియర్ కావద్దని పదే పదే వారు ఆర్డరు తీసుకువస్తున్నారు. ఈ సంఘర్షణ జరుగుతూ వున్నది. అందుకొరకు మొన్న నేషనల్ లెవెల్‌లో జరిగిన ట్రాన్స్‌పోర్టు కౌన్సిల్‌లో కూడా మొత్తం రాష్ట్రాల నుంచి వచ్చిన మంత్రులందరు, మేము గట్టిగా ఈ అమెండుమెంటు తీసుకోవాలని, వాటిని అరికట్టాలని అన్నాము. అదనంగా ఆల్ ఇండియా టూరిస్టు పర్మిట్లను ఇస్తామంటే కూడా మేము వ్యతిరేకించాము. ఇది తేలేదాకా ఆల్ ఇండియా టూరిస్టు పర్మిట్లను ఇంకో పర్మిట్లను ఇచ్చేది లేదని ఆ యాక్టులో అమెండుమెంటు చేయాలని మేము పట్టుపట్టాము. దానికి వారు ఒప్పుకున్నారు. సబ్ కమిటీని వేసినారు. అది ఇప్పుడో అప్పుడో వస్తుంది.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వున్న ప్రయివేట్ బస్సుల సంఖ్య ఎంత? వచ్చిన తరువాత సంఖ్య ఏమైనా పెరిగిందా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అది ఎలా చెప్పగలము?

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :— అధ్యక్షా, విజయవాడలో బస్సులు వేయడానికి ఎందుకు ఆలస్యం జరిగింది. విజయవాడకంటే మొదలు కడపకు ఆర్.టి.సి. బస్సులు వేయాలని విధాన నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ విధాన నిర్ణయం వెనుకవున్న రహస్యం ఏమిటి? Why Cuddapah was preferred than Vijayawada for nationalisation? Whether the Vijayawada operators had more influence on this Government? రెండవది ఇది జాతీయంచేయాలని విధాననిర్ణయం 18-5-1983 నాడు తీసుకున్నారు. వాళ్ళుకోర్టునుంచి స్టేఆర్డరు 19-1-1984 తెచ్చుకున్నారు. After full 7 months. they could obtain stay orders Why the State Government is sleeping for all these 7 months? Is it the case of collusion of Vijayawada City bus operators and the State Government?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, కడపలో సిటీబస్సులు సరిపోవు గనుక స్లాక్ సీజన్ రాగానే జులైలో ఎక్కువ పెడదామనే అభిప్రాయం వున్నది. ప్రతి జిల్లానుంచి వాటిని సేకరించి, ప్రత్యేకంగా క్రొత్తవి అవసరం లేదు గనుక మొదట కడపలో తీసుకుందామనే అభిప్రాయం వున్నది. విజయవాడకు రెండు తలుపులు వున్న సిటీ బస్సులు కావలసిన అవసరం వున్నది. ఈ రెండు ఒకేసారి చేయలేము. ఇబ్రహీం పట్టణంలో వీటన్నిటినీ రిపేరు చేయడానికి, మొదలయిన

సదుపాయం కొరకు ఒక డిపో కట్టవలసిన అవసరం వున్నది. అందుకని జనవరి నుంచి ఈ ప్రోగ్రామ్ పెట్టుకున్నారు. ప్రత్యేకమైన బస్సులు కావలసివున్నవి. వీరు ఇటుపోయి పర్మిట్లు తీసుకువస్తూ వుంటే వారు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవటం అల వాటయిపోయినది. అలా జాప్యం జరిగింది తప్ప ఆర్. టి. సి. ప్రయత్నంలో ఏమీ లోపం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. కాశిరెడ్డి :— అధ్యక్షా, ఈ స్టేలు వెకేట్ చేయడంలో గవర్న మెంటు ప్లీడర్స్ ఎంతవరకు బాధ్యతతో వ్యవహరిస్తున్నారు? కోర్టు డైరెక్షన్ ఇస్తుంది, లేదా స్టే ఇస్తుంది. ఆ స్టే వెకేట్ చేయడానికి ఏ పాత్ర వహిస్తున్నారు. వాళ్ళ నెగ్లిజన్స్ వల్లనే ఇవన్నీ వస్తున్నాయి. ఈ ఒక్క ట్రాన్స్‌పోర్టే కాదు, రెవిన్యూ సైడ్‌న కూడా చాలా లోపాలు వున్నాయి. దానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, వచ్చే శనివారంనాడే మీటింగ్ పెట్టినాము. దీనికి ప్రత్యేకించి డిపార్టుమెంటల్‌గా కూడా వేరే ఎప్పటికప్పుడు అవ సరం వుండేటట్లు అడ్వకేట్స్‌ను అపాయింట్ చేసుకునే విధంగా మార్చుకోవాలి. వీళ్ళ ఒకరిని అపాయింట్‌మెంటు చేసిన తరువాత మరల తీసివేసే ప్రయత్నం లేకుంటే వాళ్ళు బాగా పని చేస్తున్నారనే అభిప్రాయం వస్తుంది. అందుకని ఎలా దానిని సవ రించాలి. వారు చురుగ్గా ఎలా పనిచేయాలి. అనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది.

శ్రీ ఎ. జైప్రకాశ్ :— అధ్యక్షా, ఇప్పుడు విజయవాడలో ప్రైవేటు బస్సులు ఆర్. టి. సి. బస్సులు సైమల్‌టేనియస్‌గా నడుపుతున్నారు. ఈ రద్దీని తగ్గించ టానికి ఇంకా ఎక్కువ సంఖ్యలో ఆర్. టి. సి. బస్సులను ప్రవేశపెట్టాలనే ఆలోచన వుందా? అదేవిధంగా హైదరాబాద్ సిటీలోలాగ విజయవాడలోకూడా కొన్ని టైమింగ్సులలో ప్రత్యేక బస్సులు నడిపే ఆలోచన ఆర్. టి. సి. వారికి ఏమయినా వుందా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :— ఇది అంతా ఆ ప్రయత్నమే గదా. ఇంకా అదనంగా పెట్టి చేయాలనేది ప్రభుత్వ ప్రయత్నం.

శ్రీ ఎ. జైప్రకాశ్ :— రద్దీ చాలా ఎక్కువగా వుంది. దానిని గురించి ....

శ్రీ ఎస్. సత్యనారాయణ :— వాటి గురించి ఆలోచిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రయివేటు బస్సులను ఇలాగే వుండనిచ్చి గవర్నమెంటు బస్సులను ఇంకా అదనంగా పెంచుతారా అనే అర్థంతో ప్రశ్న అడిగారా? లేక ప్రయివేటు బస్సులను జాతీయంచేసి గవర్నమెంటు బస్సులను చేయాలనే అర్థంతో అడిగారా అది కన్‌ఫ్యూజ్‌గా వుందండి.

మిస్టర్ స్పీకర్ :— వారి ప్రశ్నకు మీకు కన్‌ఫ్యూజ్ ఎందుకండీ.

శ్రీ ఎ. జై ప్రకాశ్ :— అధ్యక్షా, ఆ వుద్దేశంతో అడగలేదు. కోర్టులో స్టే వుంది కాబట్టి ఈ లోపల ప్రయివేటు బస్సు ఆపరేటర్లమీద పోటీగా ఆర్.టి.సి. నడిపిస్తారా అనే వుద్దేశంతో అడిగాను. బస్సులను జాతీయకరణ చేయాలని మొట్ట మొదటి కోరిన వాళ్ళలో స్థానిక శాసన సభ్యులం ముగ్గురం ఉన్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :— వారు ప్రశ్న అడిగింది నాకు అభ్యంతరం లేదు. కాని మంత్రిగారి సమాధానం వారి ప్రశ్నకు అనుకూలంగా యిచ్చారు. ప్రయివేటు బస్సులు యధావిధిగా నడుస్తున్నాయి. ఇప్పుడు ఆర్. టి. సి. బస్సులు వుండేటివి వున్నాయి. ఇంకా అదనంగా పెంచే విషయం ఆలోచిస్తున్నారని నేను విన్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— అధ్యక్షా, వారి అనుమానం తప్ప అదేమీలేదు. వచ్చే నెలలో తీర్పు అయిపోతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— అధ్యక్షా, ప్రయివేటు బస్సులను జాతీయం చేయాలని అన్ని రాజకీయ పార్టీలు, తెలుగుదేశం పార్టీతోసహా కోరుతున్నవి. విజయవాడ ఎన్నికల ప్రచార సందర్భంలో ముఖ్యమంత్రిగారు విజయవాడ పట్టణం లోని బస్సులన్నీకూడా వీలయినంత త్వరగా జాతీయం చేయాలని, ఇంతకుముందు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటని విమర్శించడం జరిగింది. బహుశః ప్రభుత్వ దృష్టిలో వుండి వుంటుంది. అన్ని రాజకీయ పార్టీలు, అందరూకూడా కోరుతూవుంటే ఏమి ఇబ్బందివచ్చి ఇంత ఆలస్యం జరుగుతుందో అర్థం కావడంలేదు. కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారని దీనికి మంత్రిగారు సమాధానం చెబుతున్నారు.

9-00 a.m. 16-1-1984 న హైకోర్టుకు వెళ్ళి వారు రిట్‌పిటీషన్ దాఖలుచేస్తే, కోర్టు స్టేని అబ్జల్యూట్ చేసినంతవరకు మన తరపున జరిగే ప్రయత్నం ఏమిటని జైపాల్‌రెడ్డి గారు అడిగారు. స్పష్టమైన సమాధానం రాలేదు. అదే ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. ఇందులో ప్రజా ప్రాముఖ్యత ఇమిడి వుంది. ఇంతకుముందు కూడా గొడవలు ఆందోళనలు జరిగాయి. స్టూడెంట్సు మూడు నెలలు కంటిన్యుయస్‌గా స్ట్రయికు చేశారు. ఎంతో ఆందోళన జరిగాక తప్పనిసరి పరిస్థితిలో గవర్నమెంటు, వారికి హామీ యిచ్చి ఆందోళన విరమింపజేసి బస్‌లను జాతీయం చేస్తామని చెప్పడం జరిగింది. ప్రైం ఫైం టు ఫైం పబ్లిక్ ఇంటరెస్టు యిన్‌వాల్వ్ అయిన కేస్‌లో హైకోర్టు స్టే యివ్వడం న్యాయంకాదని, మన అడ్వకేట్ హైకోర్టుకు సకాలంలో తెలియజేసి స్టే యివ్వడాన్ని వ్యతిరేకించారు. ఇప్పుడు కౌంటరు వేయడం పేరు, కేస్ గురించి కౌంటర్ వేయవలసిందే. కేస్‌లు రేపు ఆర్గ్యుమెంటుకు, కౌంటర్ ఆర్గ్యు మెంటుకు వచ్చాక హైకోర్టు ఏమి తీర్పు యిస్తున్నది వేరే విషయం. స్టే యివ్వకుండా

ఏమి తీర్పు ఇస్తుందన్నది వేరేవిషయం. స్టే ఇవ్వకుండా వుండటానికి మన ప్రభుత్వ అడ్వకేట్ కౌంటర్ అఫిడవిట్ వేశారా, పిటీషన్ దాఖలు చేశారా? కోర్టు స్టే యిస్తే వెకేషన్‌కోసం ప్రభుత్వ న్యాయవాది పిటీషన్ దాఖలు చేశారా, లేకపోతే యిప్పుడైనా ప్రయత్నంచేసి ఎక్స్‌పిడైట్ చేస్తారా?

శ్రీ యస్. సత్యనారాయణ :— ప్రయత్నం చేస్తున్నామండి. అందులో అశ్రద్ధ ఏమీ లేదు. రోజూ ఎప్పటికప్పుడు వెళ్ళి చూస్తున్నాము. ఆ ప్రయత్నం సాగుతోంది. తొందరలో అడ్వాన్సుచేసి, జూలైలో విచారణ జరపవచ్చు. జాప్యం ఎందుకు జరిగిందంటే అర్. టీ. సి. లో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు యింకా డెవలప్ కావలసిన అవసరం వుంది. రెండు దర్వాజాల సిటీబస్సులు ప్రత్యేకించి కావలసినందున, విజయవాడ సర్వీసులో ఆలస్యం జరిగింది, యితరత్రా ఆలస్యం ఏమీ లేదు.

శ్రీ యమ్. వెంకయ్యనాయుడు :— 19-5-1983 నుంచి 16-1-1984 వరకు ఆలస్యం ఎందుకు జరిగిందని అడిగితే, డబుల్ పేన్ వుండేనిర్మాణం అవసరం వుంది, బస్‌లు సేకరించుతున్నామని వారు చెప్పారు. కాని ఒకటో నెలనుంచి ఆరవ నెల వరకు ఎందుకు ఆలస్యం అయింది, దాన్ని మీరు ఎందుకు ఎక్స్‌పిడైట్ చేసి వెకేట్ చేయించలేదు, రిట్ పిటీషన్ దాఖలు చేశారా, ఎఫిడవిట్ దాఖలు చేశారా?

శ్రీ యస్. సత్యనారాయణ :— వీళ్ళు నవంబర్ 1983 లోనే రిట్ పిటీషన్ దాఖలుచేశారు. కాని అప్పుడు స్టే యివ్వలేదు. కాని మళ్ళీ జనవరిలో మేము పర్మిట్లకు దరఖాస్తు పెట్టగానే వీళ్ళు స్టేటస్ కో మైన్‌టైన్ చేయండని అన్నారు.

శ్రీ కె. పి. రెడ్డయ్య (వుయ్యూరు) :— అధ్యక్షా, ఈ ట్రాన్సుపోర్టు మినిస్టర్ గారికి ఈ పోర్టుఫోలియోమీద అధికారం లేనట్లు తోస్తుంది. ఎందుకంటే వీరు నోటిఫికేషన్ యిచ్చేముందు రెండు ద్వారాల బస్‌లు కావాలని కామన్‌సెన్సు వున్నవారికి ఎవరికి అయినా తెలీదా? జాతీయం చేసేముందు తెలుసుకదా, ఫినాన్షియల్ కెపాసిటీ వుందా లేదా అనేది తీసుకునేముందే మీ అడ్వయిజర్లు, జనరల్ మేనేజర్లు ఆలోచిస్తారు కదా. మీకు ఆబ్జొల్యూటు కంట్రోలు లేదు. ఉంటే ఏడు నెలలవరకు ప్రైవేటు అపరేటర్లకు స్టే ఆర్డరు యిస్తారా? స్టే ఆర్డరు యిస్తే మీ అడ్వకేటు జనరల్ ఏమి చేస్తున్నారు? ప్రయివేటు అపరేటర్లు వున్నారుకదా, దానికి కౌంటర్‌గా మీరు ఏమి చేస్తున్నారు?

శ్రీ యస్. సత్యనారాయణ :— రెడ్డయ్యగారు మాట్లాడుతూ వుంటే చాలా విడ్డూరంగావుంది. 1979 నాటి కేసెస్ హియరింగుచేసి తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక నేషనలైజ్‌చేసే సదుద్దేశ్యంతో ప్రయత్నం చేస్తూ వుంటే 1979 నుంచి 1983

దాకా ఏమి చేశారండి అని వారు అడుగుతూ వున్నారు. నా చిత్తశుద్ధిని శంకించేంత అధికారం వారికి లేదని అనుకుంటున్నాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— మీరు నోటిఫికేషన్ యిచ్చేముందు మీకు యివన్ని కావాలనేది తెలియదా ?

శ్రీ యస్. సత్యనారాయణ :— ఔనండి, మాకు తెలుసును. ఆరు నెలలు టైము తీసుకొని జనవరిదాకా బస్‌లను కట్టవలసివుంది. ఆ తరువాత 1979 నుంచి 1983 దాకా వీళ్ళు ఏమీ చేయలేని సందర్భంలో ఆరునెలల్లో మేము ఇన్‌ఫ్రాస్ట్రక్చరు డెవలప్ చేయడంగాని, బస్‌లు తయారుచేయడంగానీ జరుగుతున్నది.

శ్రీ యస్. విజయరామరాజు (నాగూరు) :— మంత్రిగారి చిత్తశుద్ధికి మాకు చాలా సంతోషమండి. ఇంతవరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో బస్ రూట్లను మీరు ఎందుకు జాతీయం చేయలేదు. ఈ జిల్లాలలో వుండే ప్రయివేటు బస్ ఆపరేటర్సుతో మీకు ఏమైనా లాలూచీ వుందా అనేది ఒకటి. దానికి సంబంధించి విజయనగరంజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అయిన శ్రీ గద్దె బాబూరావుగారు కూడా ప్రియవేటు బస్ ఓనర్. ఆయన ఇన్‌ఫ్లూయెన్సు ఏమైనా వుందా ?

శ్రీ యస్. సత్యనారాయణ :— అధ్యక్షా, ఈ విషయం రెండు మూడుసార్లు సభలో చెప్పాను. నేను వరసగా చెప్పుకుంటూ వస్తున్నాను. వరుసగా కడప సిటీ, నెల్లూరు, ఒంగోలు యిలా చేసుకుంటూ పోతున్నాము. ఒకేసారి బస్‌లు పెట్టడానికి స్థోమత సరిపోదు.

SRI A. MADAN MOHAN (Siddipet) :— Mr. Speaker, Sir, I am sorry. I do not know how the Hon'ble Minister is speaking like this. I am giving him only one suggestion.

మా స్నేహితులు సత్యనారాయణగారికి ఒక సలహా. బాధ్యతగల ఒక పదవిలో వున్న వాళ్లు తక్కువ మాట్లాడితే బాగుంటుంది. ఏదో పాపం రెడ్డయ్యగారు లేరు కదానని 1979 నుంచి 83 వరకు వీరు ఏమి చేశారంటూ చాలా మాట్లాడారు. కాని ఒక్క విషయం వారు మరచిపోయారు. వారి చిత్తశుద్ధిని గురించి చెప్పాలంటే తెలుగు దేశం పార్టీ వుద్భవించిన తరువాతకూడా, టిక్కెట్టువరకు కాంగ్రెస్‌లో వున్న సత్యనారాయణగారు వారి చిత్తశుద్ధిగురించి ఆలోచించి తెలుసుకోవాలి.

శ్రీ యస్. సత్యనారాయణ :— ఔనండి. అది పొరబాటు. అది రుజువు చేస్తే నేను దేనికైనా సిద్ధమే.

శ్రీ ఎ. మదన్ మోహన్ :— అధ్యక్షా, మేము వారిపై నేరారోపణ చేసి సాక్ష్యం యిస్తామని, వీరు లంచాలు తీసుకున్నట్లు ఋజువు చేస్తామని యిదే అసెంబ్లీలో చెప్పినప్పుడు ఎంక్వయిరీకి సిద్ధంగాలేని శ్రీ సత్యనారాయణగారు ప్రాయశ్చిత్త శుద్ధిని గురించి అనవసరంగా ఒక్క వేలు చూపించి ఐదు వేళ్ళతో చూపించుకొనే పరిస్థితి తెచ్చుకోవద్దని చెబుతున్నాను.

శ్రీ యస్. సత్యనారాయణ :— అదేమీ లేదండి, ఆనాడు ఏమి జరిగింది మీకూ తెలుసు. మేము వెనక్కు పోలేదండి.

## CONSTRUCTION OF STADIUM

14—

*168—Q—Sri D. Sambasivarao Chowdary and Koneru Nageswara Rao:— Will the Minister for Education be pleased to state :

a) Whether there is any proposal before the Government to construct a stadium for sports in each District head-quarters ?

b) if so, the expenditure likely to be involved ; and

c) the time by which the construction will be completed ?

Minister for Educatian (SRI. P. ANAND GAJAPATHI RAJU) :—

a) Yes, Sir

b) Rs. 3.50 Croses.

c) The Completion of construction of stadiums will depend on the quantum of funds to be made available for the purpose.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్ష్యా, పోయినసారి తెలుగులో రిటెన్ ఆన్సర్సు యిప్పిస్తామన్నారు. కాని సమాధానం యింగ్లీషులో వచ్చింది. మీ రూలింగ్‌కు విలువ వుండాలి.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :— అధ్యక్ష్యా, మంత్రిగారు ఏ ప్రశ్నకైతే యస్ అని సమాధానం చెప్పారో, ఇప్పుడు ఆ ఖమ్మం పట్టణంలో స్టేడియం కట్టడానికి ప్రతిపాదన వుందా. ఎప్పుడు మొదలు పెడతారు. దానికి ఎంత శాన్‌క్షన్ చేశారు ? ఈ మధ్య పేపర్‌లో రూ. 24 లక్షలు శాంక్షన్ చేశారని మేము చదివాము. యిది ఎంతవరకు నిజము. ఈ వివరణ మంత్రిగారు తెలియ జేస్తారా ?

SRI P ANANDA GAJAPATHI RAJU :— To day is the first day I have come to the Assembly. The Department was busy with other things, and they could not prepare the answer in telugu I will instruct them to immediately supply the answers in telugu from tomorrow on wards.

In regard to the construction of Khammam stadium, it has been started and it is to be complied with.

శ్రీ కె. నాగేశ్వరరావు :— యింతవరకు మొదలు పెట్టనేలేదు. ఎప్పుడు కట్టారు ?

SRI P. ANANDA GAJAPATHI RAJU :— It has been started.

శ్రీ కె. నాగేశ్వరరావు :— ఇంతవరకు ఖమ్మంలో స్టార్టు కాలేదు.

SRI P. ANANDA GAJAPATHI RAJU :— Let me mention, Sir, today, a policy decision has been taken to start pavillians in all districts, in which Khammam is also included So, in Khammam, a pavillian has to be completed yet ; but it is not yet compieted ?

శ్రీ కె. నాగేశ్వరరావు :— యింతవరకు అసలు మొదలు పెట్టనేలేదు. మీకు తెలీకపోతే తెలియదని చెప్పండి.

శ్రీ యం. యం. జె. థామస్ చౌదరి (డిచ్‌పల్లి) :— అధ్యక్షా, ప్రతి జిల్లాలో ఒక స్టేడియం నిర్మిస్తామన్నారు. నిర్మించడానికి ప్రతిపాదనలు చేశారా ? ఏ ఏ జిల్లాలలో యెప్పుడు వరకు పూర్తి చేస్తారు. నిజామాబాద్, విశాఖపట్టణంలో కన్‌స్ట్రక్షన్స్ యెంతవరకు వచ్చింది. యిప్పుడు కన్‌స్ట్రక్షన్స్ సగంలో ఆగింది కాబట్టి వాటి గురించి ఏ ఏ ప్రయత్నం చేస్తారో తెలియజేస్తారా, తెలియజేయండి.

SRI P. ANANDA GAJAPATHI RAJU :— I am having the list of stadiums where and in which district they have been completed; where the work of construction of stadiums has been started and where they are proposed I have no objection to place these details on the Table of the House.

Rs. 3.5 crores will be required as per today's decision to complete the stadiums, But the construction and completion of these stadiums depend on the quantum of funds available.

శ్రీ మహమ్మద్ రజాక్ అలీ :— అధ్యక్షా, మంత్రిగారు, అలా చూలా లేని విషయాన్ని "టు బి కంప్లీటెడ్" అని చెప్పారు. కనీసం ఇంత వరకు

ప్రారంభం కానీ ప్రయత్నం కానీ లేదు. నాగేశ్వరరావు ప్రశ్న వేశారు. మాదికూడా ఉందా అంటే ఆ మాట చెప్పడంలో అర్థం ఏమిటి ? పబ్లిక్ కంట్రి బ్యూషన్స్ దీని కోసమని చాలా వసూలు చేశాము. త్వరితగతిన పూర్తి కావాలనే ఆలోచనలో వున్నాము. మంత్రిగారు ఇచ్చే సమాధానం సంపూర్తిగా ఇస్తే బాగుంటుంది,

SRI P. ANANDA GAJAPATHI RAJU :— Mr. Speaker Sir, the question asked for his - whether there is a proposal before the Government to construct the Stadium for sports in each district headquarters The answer to this was "Yes". The second question is about the expenditure likely to be involved. I said Rs. 3.5 crores. The third question is as to when it would be completed. For that, It will depend upon the release of amount and the release of funds. Regarding starting of stadia in different districts. I will place the statement on the Table of the House and if the concerned Member is interested, he can discuss and I will definitely discuss about the completion of the stadium.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో కంప్లీట్ కానున్నదని అంటున్నారు. అసలు మొదలైందా ? మేము దాఖలు చేసిన డబ్బు అయినా ఖర్చు పెట్టారా ? ఆ డబ్బు ఎక్కడ ఉంది ? ఖమ్మంలో స్టేడియం కోసం ఇప్పటి వరకూ ఎంత ఖర్చు చేశారు ? యెంత ఎస్టిమేటు ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— This is a general questions. If he wants anything about Khammam Stadium. he can put a seperate question with regard to that and I will answers it separately.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, అట్లా అయితే చాలా పెద్ద సమస్య. జనరల్ క్వశ్చన్‌కాదు. ప్రశ్నను మీరు చూడండి. ఫలానా జిల్లాలో మొదలు పెట్టామని చెప్పిన తరువాత యెంత ఖర్చు పెట్టారో, యెంత ఎస్టిమేటు కూడా తెలుసుకోరా ? జిల్లాలవారిగా స్టేడియంలు నిర్మించనున్నారా అంటే అవునన్నారు. ఖమ్మంలో పూర్తి కానున్నదని అన్నారు. దీనికి సంబంధించిన సప్లిమెంటరీలు వస్తాయనే ధ్యాస కూడా వుండదా ?

SRI P. ANANDAGAJAPATHI RAJU ;— Sir, 23 districts are there and 23 stadia are involved, I have not got the information about all the 23 and I cannot have information of all. I will pass

on the information to the Hon'ble Member if he wants. Otherwise if he wants, he can put a seperate question. Then, I will answer it Sir Or I will pass on the information to the Hon'ble Speaker.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, "ఇఫ్ యూ వాంట్" ఏమిటి ? ఇది సప్లిమెంటరీ క్వశ్చన్ వేసే హక్కు మాకుంది. మంత్రి గారికి తెలుసుకోవలసిన బాధ్యత ఉందా లేదా ? ఒక ప్రశ్న వేస్తే దాని ఉప ప్రశ్నలు కూడా ముందే వ్రాసి పంపితేనే సమాధానం చెబుతారా? మంత్రిగారికి ఉప ప్రశ్నలు రాబోయేవి ముందే ఊహించి ప్రిపేర్ కావాలి. అది లేకుండా ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— మీ ప్రశ్నకు కావలసిన భోగట్టా వారి వద్ద లేదు. తరువాత పంపుతారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, సమస్య ఏమంటే, అసలు ఖమ్మంలో స్టేడియం మొదలే కాలేదు. మొదలు కాని దానిని అయిందని చెప్పడమేమిటి?

MR. SPEAKER :— If you have the information, please tell them.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— I did not have it now with me, I will pass it on to the Hon'ble Member. Let me kindly bring to your kind attention Mr. Speaker Sir, that the question was whether there is a proposal before the Government. Now he is asking about Khammam for which I said I will get the information. About the pavillian, it has yet to be completed. If he wants further information I have no objection in passing on the same to him. I have no objection, if he puts another question.

SRI M. OMKAR :— Sir, when our State is suffering from paucity of funds, and when we are in need to complete our irrigation, power and other projects and industries, why should we invest our huge amounts on these unproductive schemes ? Whether the Governe- ment is prepared to stop the works which are not grounded and divert these funds for the early completion of Irrigation, Power and other industrial projects ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Sir, I would go to the extent of saying that no project is unproductive and every project has its own place. After all we wanted all round development for humanbeings and when we want that all round development, all aspects have to be looked into. Sports is also a very important a spect and its importance cannot be ignored.

శ్రీ యం. కిషన్‌రావు (సికింద్రాబాద్):— అధ్యక్షా, సికింద్రాబాద్‌లో స్టేడియం కట్టాలని అప్పుడుండే కలెక్టరు మూర్తిగారు డి. వొ. లెటర్‌కి సమాధానం కూడా ఇచ్చారు. సీతాఫలమండిలో కడతామని హామీ ఇచ్చారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? మొదలుపెట్టే ఆలోచన ఉందా?

Sri P. AnandagajaPathi Raju :— I will find out about it.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్టణం) :— అధ్యక్షా, జిల్లాకు ఒక స్టేడియం కట్టే ప్రపోజల్ ఉందన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే కాకుండా మిగతా చిన్న ప్లేసెస్‌లో కూడా కట్టే ప్రపోజల్ ఉందా ? కొన్ని క్లబ్స్ తరఫునుండి సగం మొత్తం వారు భరించేటట్లు, సగం ప్రభుత్వం భరించేటట్లుగా చేసి స్టేడియం కట్టే ఏర్పాటు గురించి రిప్రజంటేషన్లు వచ్చాయి. మేముకూడా మా జిల్లా నుండి పంపాము ఆ విధంగా చేస్తే బాగుంటుంది. సగం డబ్బు క్లబ్స్ పే చేస్తే, మిగతాది ప్రభుత్వం పెట్టుకుని, అండర్‌టేక్ చేసే ఆలోచన వుందా?

Sri P. Aandagajapathi Raju ;— Regarding starting of stadium at every place in the state - for the present moment it will not be possible, because of paucity of funds. Regarding the arrangements of paying 50% and all these, definitely I will discuss this matter with the Hon'ble Member.

శ్రీ యం. గోపాలకృష్ణ (కాకినాడ) :— అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో కట్టేది రాజమండ్రిలో కట్టడానికి గాను మార్పుచేసే ప్రపోజల్ ఏమైనా ఉందా ?

Sri P. Anandagajapathi Raju :— Sir, the stadium will be built only in the district head quarters.

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీంపట్నం) :— అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో స్టేడియం గురించి, దిల్‌షుక్‌నగర్‌లో లాండ్ అలాట్‌చేసి రెండు సంవత్సరాలయింది. కాని ఈ గ్రౌండుకి ఏమీ డెవలప్‌మెంటు లేదు. ఎప్పుడు టేకప్ చేస్తారు?

Sri P. Anandagajapathi Raju :— As I mentioned earlier, I do not have the information and I will definitely pass on the information.

## SALE OF BAMBOO TO PAPER MILLS

*1749-Q- Sri Jalagam Prasada Rao (Sattupalli) :— Will the Minister for Agriculture & Co-operation be pleased to state :

a) the prices at which bamboo, timber and eucalyptus sticks are being supplied by the State Forest Department to Bhadrachalam paper mills Andhrapradesh Rayons Limited and Andhra Paper Mills;

b) the prices at which they are supplied to the ryots :

c) the price of the same in the open market ?

d) the reason for the differencen in the rates; and

e) the loss sustained by the Government due to its supply at lower rates to the above industries ?

వ్యవసాయ శాఖ మంత్రి :— శ్రీ కె. జానరెడ్డి

(ఎ) నుండి (సి) సమాచారం సభా సమక్షంలో వుంచడమయింది. కాని సి ప్రశ్నకు సమాధానం మాత్రం కరెక్టుగా లేదు. కరెక్టు ఇన్‌పర్మేషన్ తరువాత తెప్పించి యిప్పించే ఏర్పాటు చేస్తాను.

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

a) The price at which bamboo, timber and Eucalyptus sticks are being supplied by the State Forest Department to M/S. Bhadrachalam Paper Boards, Andhra Pradesh Rayons and Andhra Paper Mills,

Ans :

| Sl. No. | Name of the Industry. | Rate charged per tonne or bamboo | | Hardwood per tonne | | Eucalyptus per tonne. |
|---|---|---|---|---|---|---|
| | | Royalty Rate fixed by Govt. for 1983-84. | Rate paid by Mills as per interim orders of courts in the W.A.S. filled by Mills | Royalty rate fixed by Govt. for 83-84 | Rate paid by mills as per interm orders of Court in W.A.S filled by the Mills, | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 1. | Bhadrachalem Paper Board | Rs. 287/- | Rs. 140/- (upto 31.3.84) | Rs. 137/- | Rs 60/- (upto 31.3.84) | Not supplied· |
| 2. | A.P.Paper Mills | | Rs. 194/- (W e.f. 1.4 84) | | Rs. 90/- (w e.f. 1.4.84) | |
| 3. | A.P. Rayons | Not Supplied | | Rs. 137- | Rs.30/- (upto 31 3.84 (Appeal filed by Govt. is pending). | Rs 70/- |

It is stated that agrieved with the steep increase in the revised rates fixed by Govt. in G. O. Ms. NO. 538, Forests & Rural Development (For. III) Department dated 4.11-1981, the paper and Pulp Industries had filed W. Ps in the A.P. High Court. The High Court dismissed the W.Ps of the five industries and allowed the W. P. of A.P. Rayons on 7.4.1984 The five mills have since filed W.As and Govt. preferred W.A in the case of A.P. Rayons. The Division Bench of the High Court, while admitting all the five W.As, have given interim direction the mills to pay at Rs. 194/- per tonne for bamboo and Rs. 90/- per tonne or hard wood. The Court also directed the mills to furnish Bank Guarantee for half the amount of arrears due from them before eight weeks from the date of the order i.e. 17.4.1984. The Division Bench further extended the time for furnishing bank guarantees upto 16.7.84 in its order dated 15 6 84.

Government have also issued orders in G. O Ms NO. 65 Forests and Rural Development (For. III) Department Dated. 9-2-1984 discontinuing the 50% concession in the rates of bamboo and hardwood to M/s. Bhadrachalam Paper Boards from 1-10-1983 and to M/s. Sree Rayalaseema Paper Mills Limited with effect from 1-10-1982 The Bhadrachalam Paper Board limited has filed a W P. against the above orders which was dismissed by the High Court on 26·4.1984. The mill have filed a W. A, and the same was admitted by the Division Bench, without, however, any,

stay orders on 4 5.84. The Sree Rayalaseema Paper Mills Limited have also filed similar W. P. in the High Court.

b) The prices at which they are supplied to ryots:

Ans: Bamboo and Eucalyptus are not being supplied by the Forest Department to the ryots The following rates are fixed for supply of fuel wood to tobacco barns for 1983-84 are as follows:

| Name of the District | Rate |
|---|---|
| Nellore<br>Guntur<br>Prakasam | Rs. 42-00/Cum or Rs 84 per Tonne. |
| Khammam<br>Karimnagar<br>Warangal | Rs. 68-50/ Cum or Rs. 137 per tonne. |
| East Godavari<br>West Godavari | Rs. 77-00/Cum or Rs 154 per tonne. |

Subsequently in G.O. Ms No. 131, Forests and Rural Development (For. III) Department dt. 21-3-1984, Government have reduced the above rate uniformly by Rs. 5/- per cum (Rs. 10/- per tonne) with effect from 22-2-1984.

c) the prices of the same in the open market:

Ans: The following are the average market rates of bamboo after deducting extraction charges.

| Circle | Grade of Bamboos | Rate per tonne in Rs. 1980-81 | 1981-82 | 1982-83 | 1983-84 |
|---|---|---|---|---|---|
| Hyderabad | —— | —— | 226 | —— | —— |
| Khammam | II | —— | 443 | 283 | 246 |
| | III | —— | 113 | 133 | 423 |
| Kurnool | II | —— | 406 | 484 | 236 |
| | III | —— | 130 | 193 | 136 |
| Guntur | II | —— | 312 | 320 | 441 |
| | III | —— | 45 | 77 | 129 |
| LPC Rajah- | II | —— | 457 | 367 | 235 |
| mundry | III | —— | 82 | 211 | 267 |

Market rates of timber varies from species to specis

The Eucalyptus wood sold in open auction is not being supplied to Andhra Pradesh Rayons, and it is supplied only . fuel wood component.

d) the reasons for difference in the rates :

Ans : At present the rates at which the material is to be supplied to the Mills and the rates at which it is being supplied to other sectors is approximately same.

e) the loss sustained to Government due to its supply at Lower rates to the above industries :

Ans : As the rate of royalty is determined by Government based on expert study and basing on the guidelines spelt out by Central Board of Forestry, it cannot be said that there has been loss to Government in supplying raw material to the industries at a particular rate of royalty.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ప్రశ్నను వాయిదా వేయండి

శ్రీ జలగం ప్రసాదరావు :— ఈ సమావేశంలో 'సి' కి ఆన్సర్ ఇస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— ఇస్తాను.

## LEASE TO PRIVATE PERSONS FOR FISHING IN KANIGIRI RESERVOIR

16—

★4144—Q. :— Sarvasri M Yarraya Reddy (Bhadrachalam), M Omkar and Smt. M. Swarajyam (Thungathurthi) :— Will the Minister for Agriculture & Coop. be pleased to state :

(a) Whether it is a fact that the Kanigiri Reservoir in Nellore district has been removed from the jurisdiction of the A P. Fisheries Development Corporation and given to private persons at low rate during the current year

(b) If so, the reasons therefor; and

(c) The loss incurred their on ?

వ్యవసాయ సహకార శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి)—ఎ, బి, సి. :— కనిగిరి దువ్వూరు రిజర్వాయరును 1391 ఫసిలీనుండి 1395 ఫసిలీ వరకు 5 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థకు కౌలుకివ్వడం జరిగింది. దీని వార్షిక కౌలు మొత్తం 3 లక్షల, 31 వేల, 821 రూపాయలు. ఆ సంస్థ 1391 ఫసిలీ సంవత్సరానికి అంటే 30-6-1982 తో అంతమయ్యే కాలానికి కౌలు మొత్తాన్ని చెల్లించింది. ఆ సంస్థ 1392 ఫసిలీ సంవత్సరంలో కౌలు షరతులను పాటించలేదు. అందుచేత, 1392 ఫసిలీ సంవత్సరంనుండి అంటే 1-7-1982 నుండి కౌలును రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

1392 ఫసిలీ సంవత్సరంలో మిగిలిన కాలానికి 2-3-83న బహిరంగవేలం జరిపారు. దీనివలన రూ. 42,500/- లు ఆదాయం వచ్చింది. వేలానికి ముందు శాఖ ద్వారా జరిపిన కృషి వల్ల 1392 ఫసిలీకి వచ్చిన రూ. 24,875/-లకు ఇది అదనం. ఆ సంవత్సరంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన ఎక్కువ ఆదాయం రాలేదు.

1393 ఫసిలీ సంవత్సరంలో అంటే 1-7-1983 నుండి 30-6-1984 వరకు గల కాలానికి కనిగిరి దువ్వూరు రిజర్వాయర్‌లో చేపలుపట్టేహక్కును 5-9-1983 న బహిరంగ వేలం వేయడం జరిగింది. దీని వలన 3 లక్షల 83 వేల 200 రూపాయల మొత్తం వచ్చింది.

శ్రీ ఎం. ఓంకార్ :— కనిగిరి, దువ్వూరు రిజర్వాయరుకు సంబంధించిన కుంభకోణం లోమాజీ మంత్రిగారి హస్తం వుంది. 1391-1395 ఫసిలీలకు, అంటే అయిదు సంవత్సరాలకు ఫిషర్‌మెన్ కార్పొరేషన్‌కు లీజ్ ఇవ్వటం జరిగింది. వారు షరతులను ఉల్లంఘించలేదు. వారు మొదటి సంవత్సరం 3 లక్షల 31 వేలు కట్టారు. తరువాత ప్రతి సంవత్సరం అయిదు శాతం ఎన్‌హాన్స్ అవుతూ వుంటుంది. రెండు సంవత్సరాల డిపాజిట్ ఒకేసారి కట్టలేము, చేపలు అమ్మిన తరువాత కడతాము అని అన్నారు. 7, 8 గ్రామాలలో వున్న ట్రైబ్స్, ఎస్. సి.లు చేపలు పట్టేవారు. అక్కడున్న ఆచారం ప్రకారం సగం చేపలు తాము ఉచితంగా తీసుకుని సగం కార్పొరేషన్‌కు ఇస్తారు. అక్కడి మార్కెట్ రేటుకే అమ్ముతారు. దాని వల్ల కార్పొరేషన్‌కు లాభం వుంది. అందువలన అక్కడున్న పెద్దమనుష్యులకు కళ్లు కుట్టి అనాడువున్న డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్‌ను పట్టుకొని, అయనను మేనేజ్ చేసి బాండ్ మీద సంతకం పెట్టలేదనే ఒక టెక్నికల్ పాయింటుమీద దానిని రద్దు చేసి ప్రయివేటు వ్యక్తికి ఇవ్వడం జరిగింది. పబ్లిక్ ఆక్షన్‌లో రు. 3 లక్షల 31 వేలు వచ్చినది. ఆ సంవత్సరం కేవలం రు. 42 వేలు మాత్రమే వచ్చింది. అక్కడ ప్రతికూల ప్రకృతి వుందనేది కారణం కాదు. ఆ సంవత్సరం ఫ్లడ్స్‌గాని, డ్రౌట్ గాని లేదు. ఇప్పటికయినా ఆ ఫయిల్స్‌ను ప్రతిపక్షలవారు పరిశీలించడానికి అవకాశం ఇస్తారా? ఇప్పటికి ఇంకా చేపలు పట్టడం ప్రారంభించలేదు కనుక ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీ వారికి ఇస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : — ఆ సంవత్సరం రెండు పర్యాయాలు చెరువు ఎండిపోవడం, లేటుగా నీరు రావడం, పెద్ద మొత్తంలో చేపలు లేకపోవడం అనేవి న దగ్గరున్న ఇన్ఫర్మేషన్. 10 పర్సెంటు డిపాజిట్ కట్టలేదని, వెంటవెంటనే డబ్బు ఇవ్వడంలేదని గవర్నమెంటు లీజు కాన్సిల్ చేసింది. నేను పరిశీలించినప్పుడు ఇందులో కొంత అవకతవక జరిగిందని అర్థం చేసుకొని దీనిపై విచారణ జరిపి రిపోర్టు పం: వలసినదిగా డిపార్టుమెంటును కోరాను. వివరాలుసే కరించి ఎవరు కారకులయి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— దీనికి బాధ్యులయిన అధికారులపై చర్యతీసుకోవడానికి వీలుగా కన్సరన్డ్ డిపార్టుమెంటు అధికారులనే కాకుండా వేరే వారితో విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, నేను నిన్న పరిశీలించినప్పుడు కొన్ని రికార్డులు అందుబాటులో లేవని తెలుసుకున్నాను. మొత్తం కరెస్పాన్డెన్స్ ఎలా జరిగిందో రికార్డ్సు తెప్పించవలసిందని అధికారులను కోరాను. అవి చూచి విచారణ జరిపిస్తాను.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— ఇప్పటికయినా ప్రయివేటు కంట్రాక్టర్లను రద్దు చేసి సొసైటీకి ఇస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— అది ఆలోచించాలి. ఇది చాలా పెద్ద రిజర్వాయరు ఎన్ని సొసైటీలు వున్నాయి. వేటిని కలపాలి అనే విషయాలను ఆలోచించాలి.

శ్రీ. ఎం. ఓంకార్ :— గతంలో జరిగిన దాని గురించి విచారణ జరిపిస్తామని మంత్రిగారు తెలిపినందుకు సంతోషం. అందుకు వారిని అభినందిస్తున్నాను. డిపార్టుమెంటు వారిచే ఎంక్వయిరీ జరిపిస్తే బాగుండదు. సీనియర్ ఐ. ఏ. ఎస్. ఆఫీసర్‌చేత విచారణ జరిపించండి. లేదా, ఎ. సి. బి. వారిచే విచారణ జరిపించండి. కేవలం బాండ్‌పై సంతకం పెట్టలేదనే టెక్నికల్ కారణంతో రద్దుచేయడం మంచిదికాదు. వారంతా పేదవారు. కనుక కార్పొరేషన్ వారికి తగిన రేటు ఇచ్చేట్లు చూస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— కార్పొరేషన్ వారు తగినరేటు ఇచ్చేట్లు చూస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— థాంక్స్.

## NOTICE BY RBI FOR COLLECTION OF DOLLARS

17—

*1438—Q—Sri Y. S. Rajasekhar Reddy ;— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the Directorate of Enforcement at Hyderabad (attached to Reserve Bank) has served notices to the Donors and Management of Siddharta Medical College, Vijayawada, regarding collection of dollars without prior permission;

(b) if so, whether the Management has informed the same to the Government of Andhra Pradesh;

(c) the total assets and liabilities of Sirddhartha Medical College as shown to the Government;

(d) whether they are genuine; and

(e) if not, the action taken against the Management ?

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (శ్రీ ఎస్. రామమునిరెడ్డి)—(ఎ) (బి) ఈ విషయంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేదు. అయితే, మద్రాసులోని ఎన్‌ఫోర్స్‌మెంటు కార్యాలయం నుండి అందిన సమాచారం ప్రకారం సిద్ధార్థ వైద్య కళాశాల దాతలకు, యాజమాన్యానికి ఎటువంటి నోటీసులు జారీచేయలేదు.

(సి) యాజమాన్యం ప్రభుత్వానికి అందచేసిన విధంగా, 31-3-1983 తేదీ నాటికి సిద్ధార్థ వైద్య కళాశాల అస్తులు, అప్పులు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :—

| అస్తులు | అప్పులు |
|---|---|
| రూ. 32,22,271-97 పైసలు | రూ. 27,48,694-84 పైసలు |
| | మూల నిధి రూ. 4,73,577-13 పైసలు |
| | రూ. 32,22,271-97 పైసలు |

(డి) (ఇ) విజయవాడ మునిసిపలు కార్పొరేషను కమిషనరు సిద్ధార్థ వైద్య కళాశాల వ్యవహారాల గురించి దర్యాప్తు చేశారు. నిధులు దురుపయోగం లేదా దుర్వినియోగం జరిగిన సంఘటనలను తాను కనుగొన లేదని ఆయన తెలియ చేశారు. సిద్ధార్థ వైద్య కళాశాల నిధులను నిర్వహించడానికి ఒక సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కళాశాల ఖాతాలో 30-8-1983 తేదీ నాటికి మిగిలిన నిల్వలను ఈ నిధికి బదిలీ చేయడ మయింది.

శ్రీ కె. పి. రెడ్డయ్య (పుయ్యూరు) :— అధ్యక్షా, తమకు తెలుసు. లోగడ సిద్ధార్థ ఎసెట్సును ట్రాన్స్‌ఫరు చేయడానికి సంబంధించి ఒక గంటసేపు చర్చ చేస్తామన్నారు. యింతలో అసెంబ్లీ ముగింపు అయింది, అది జరుగలేదు. ముఖ్యంగా యీ మెడికల్‌కాలేజీ డాలర్సురూపములో డొనేషన్సు ఫ్రం ఫారిన్ స్టూడెంట్సు స్పెషల్‌గా డిస్క్రిమినేట్‌గా వసూలు చేసుకోవచ్చని మీ ప్రభుత్వం వారికి పర్మిషను యిచ్చింది. Before giving permission do you know that under the rules of

**Ferra, if you do not take prior permission either the Government or the management can be prosecuted? Did you obtain the permission from the Central Government to give your consent to collect dollars from foreign students? I want a specific answer from the Minister.**

రెండవది లోగడ చెప్పాము. కాని ఫండ్సు మిస్‌మేనేజ్‌మెంటు చేయడం జరిగింది; సరిగా చూడడం లేదు అని. అవి అన్ని ట్రాన్స్‌ఫరు అయినాయా? ఎన్ని కమీషన్సు వేసినా పట్టుకోలేవు. ఆ మేనేజ్‌మెంటులో వున్న బంధువులకు తక్కిన వారికి వున్నటువంటి ఎసెట్సు పర్మిషను తీసుకోకముందు ఎన్ని? సిద్ధార్థ ఎకాడమీ వచ్చిన తరువాత ఏవిధంగా ప్రపోర్షనేటుగా పెరిగినవి? ఇవి అన్ని బుక్స్‌లో చూపించారా, అది టెస్ట్. ఆ విధంగా ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి దానిని ఆ పరిధిలోకి తీసుకు వస్తారా? మూడవది, అదేవిధంగా ఫెర్రా అబ్జెక్ట్‌చేస్తే **are you going to face the Prosecution of the Ferro agency? Kindly give a specific answer.**

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఇంతకుముందు చెప్పడం జరిగింది, ఎటువంటి అబ్జక్షన్సు ఇంతవరకు రాలేదని. మూడు సంవత్సరాల నుండి కలక్ట్ చేస్తున్నప్పటికీ ఆర్ బి ఐ నుండి అడుగ లేదు, వారి పర్మిషను కావాలని. ఉన్నటువంటి రూల్సు ప్రకారము కొన్ని డాలర్సు రూపాయల్లోకి మార్చుకోవడం జరిగింది. పర్మిషను గురించి గౌరవ సభ్యులు తెలియజేశారు. దాని గురించి లేదు. యింతవరకు అబ్జక్షన్సు ఏమీ లేవు. ఆస్తుల గురించి యింతవరకు ప్రశ్న రావడం దానికి సంబంధించిన వివరాలు అందజేయడం జరిగింది. దీనికి సంబంధించిన బిల్లు కూడ డిస్కస్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి (కల్వకుర్తి):— ఇంతకుముందు సభలో చర్చ జరిగిందనేది వాస్తవం. కాని సభలో వివరాలు అందించామని చెప్పడం వాస్తవంకాదు. నోటి మాటతో చెప్పారు. ఎవరైతే ఎకౌంట్సు పరిశీలించారో వారి స్టేటుమెంటు యీ హౌస్‌ముందు పెట్టలేదు. 13 ప్రైవేటు యింజనీరింగు కాలేజీల ఎకౌంట్సును జిల్లా కలక్టర్లు స్క్రూటినైజ్ చేయడం జరిగింది. సభ ముందు పెట్టలేదు. ఆరోగ్యశాఖ మంత్రి యీ కాలేజీకే పరిమితం కావాలనుకోండి. మేము ఇంతకుముందు చెప్పాము. సిద్ధార్థ మెడికల్ కాలేజీవారు దాదాపు 6 కోట్లు వసూలు చేశారు అని. మీరు చెప్పింది మూడు కోట్ల మేరకు. మీరు ఎంక్వయిరీ చేశారు, మీరే చెప్పారు సభలో, చాలా మంది విద్యార్థులు చెప్పడానికి ముందుకు రాలేదని. రెండవది, సిద్ధార్థ మెడికల్‌కాలేజీ పేర వసూలుచేసి ఎకాడమీ పేరుతో డైవర్టు చేశారు, ఆ ఎమౌంటు వారి చేతిలో

వుంది. సిద్ధార్థ మెడికల్ కాలేజీలో విద్యార్థుల నుండి వసూలు చేసి ఆ కాలేజీలో పెట్టకుండా ఆ ఎకౌంటులో పెట్టకుండా కొత్తగా పెట్టిన ఎకౌంటుకు ట్రాన్స్‌ఫరు చేయకుండా మిగిలిన వాటికి ట్రాన్స్‌ఫర్ చేశారు. మంత్రి గారే చెప్పారు. When the College was taken over only for two days, this was the only first college in the history of India where it was taken over and then handed back to the private management. అప్పుడు వారు ఏమన్నారంటే టేకోవరు చేసినప్పుడు ఫండు. గురించి అడిగినట్లయితే దానినిగనుక సవాలుచేస్తే ఈ సిద్ధార్థ మెడికల్‌కాలేజీ ఎకౌంట్సుగురించి అడుగుతామన్నారు. Is it a private deal between the Government and Siddhartha Medical College ? అంటే మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చినప్పుడు వారు యిచ్చిన ఎకౌంట్సు సరికావని నమ్మి యీ మాట చెప్పారు. దానికి సూటిగా సమాధానం చెప్పడంలేదు. ఎకౌంట్సు చూచినవారు పొరపాటు వున్నట్లు చెప్పలేదు అనేది చాలా కుంటి సమాధానంగా వుంది.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఎల్లుండి మళ్ళీ సమాధానం చెప్పడానికి అవకాశం వుంటుంది. ఆర్రోజు దీనికి సంబంధించిన కమిటీ వెళ్ళి అక్కడ పరిశీలించిన విషయాలు, యిక్కడ వచ్చిన విషయాలు, వీటి అన్నింటికి సమాచారము టేబులుమీద పెడతాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— దాని మెంబర్సుయొక్క ఆస్తుల గురించి విచారణ జరిపించి స్టేటుమెంటు యిస్తారా ? ఆరు కోట్లకు మూడు కోట్లు చూపించారు. మిగిలింది ఎక్కడ వుంది ? అది కూడ విచారణ జరిపించండి.

## COMMITTEE FOR IMPROVEMENT OF HOSPITALS

*2047—Q. Sri M. Venkaiah Naidu : Will the Minister for Health & Medical be pleased to state :

(a) whether the Government have appointed one-man Committee for the improvement of the working of Hospitals in the state :

(b) if so, the terms of references of the Committee ; and

(c) the tenure of the Committee ?

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. రామమునిరెడ్డి :—

(ఎ) లేదండీ.

(బి, సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆసుపత్రులు మెరుగుపరిచే వుద్దేశం లేదా? కమిటీ వేసే వుద్దేశం లేదా? రాష్ట్రములో వుండే ప్రభుత్వ ఆసుపత్రుంలో వాటి పని విధానం సక్రమంగా లేదని ఆసుపత్రుల్లో పేషంట్సు నానారకాల బాధలు పడుతున్నారని అన్ని ప్రాంతాల నుండి పిర్యాదులు వస్తున్నవి. వాటిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? To improve the functioning of these hospitals. Government has constituted a Committee with Dr. Venkata Rao, అనే వార్త వచ్చింది. అది వాస్తవంకాదా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఏకసభ్య కమీషను లేదని చెప్పాను. స్టేటు ఎడ్వయిజరీ బోర్డు ఆన్ హెల్త్ అనేది ఒకటి కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. దానికి వెంకటరావు చైర్మన్. డాక్టరు సి. సీత, డాక్టరు ఎ. రంగనాథరావు, డాక్టరు పి. ఎన్. వాగ్రే, డైరెక్టరు హెల్త్ అండ్ ఫ్యామిలీ ప్లానింగు, మెంబర్సు, డైరెక్టరు మెడికల్ ఎడ్యుకేషన్ మెంబరు సెక్రటరీ, యీ విధంగా బోర్డును కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. వాటిని మెరుగుపరచడానికి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. వారి రిపోర్టు రావాలి. రిపోర్టును సంవత్సరం లోపల యివ్వమని చెప్పడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈ కమిటీ, ఏకసభ్య కమిటీ కాదు బహుసభ్య కమిటీ అని చెప్పారు. ఆ కమిటీ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు ఏమిటి? ఏ ఏ విషయాలను అధ్యయనం చేసి సిఫారసు చేయమని చెప్పారు? ఈ కమిటీ వివిధ ప్రాంతాలను సందర్శించి స్థానిక శాసన సభ్యులను సంప్రదించి విషయాలు తెలుసుకోవాలా లేకపోతే హైదరాబాదును కేంద్రంగా పెట్టుకొని యిక్కడి నుండియే పని చేస్తుందా? ఆసుపత్రులకు వెళ్ళి ప్రజల సాధకబాధకాలు తెలుసుకొని సిఫారసు చేస్తుందా?

SRI S. RAMA MUNI REDDY: The terms of reference to the Board are as follows:

1) To register a plan of action for efficient and comprehensive medical and health delivery system from the village to the district level keeping in view the proposed reorganisation of administration with Mandal as the base and focal unit.

2) To identify the major areas and categories of population specially health hazards such as malnutrition, water/air-borne diseases etc. and recommend specific programmes of public health to reduce incidence of such diseases.

3) Explore possibility and suggest ways and means of phased upgradation of existing medical facilities by setting up new departments of specialities and super specialities in the district and teaching hospitals.

4) To review the working of existing taluk, district and teaching hospitals and other medical institutions and recommend measures for the betterment besides improving medical care facilities and examine the possibility of introducing a sysstem of charging for certain services like dentures and for certain categories of people who may be willing to pay for the privilege better quality of facilities in government hospitals.

5) Suggest ways and means for organising hospitals of super spcialities in urban centres by mobilising resources from private and voluntary organisations and other agencies such that the assistance so obtained would be additional to State resources for development and expansion of medical and health services.

They may submit interim or subject-wise reports on projects within one year. The Board may meet as often as is necessary at a place to be fixed by the Board in the State. It may also invite experts in specialities for discussions.

శ్రీ యన్. వెంకటరత్నం :— ఆ కమిటీ వేశారు. చాలా సంతోషం.
9-40 a.m. దీనికి సంబంధించిన అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలన చేసి వాటిని సంవత్సరం లోపల సబ్‌మిట్ చేయమన్నారు. బాగానే వుంది. అది కాకుండా ఈ ఉన్నటువంటి హాస్పిటల్స్ పరిస్థితి మెరుగుపరచేందుకు గాను ప్రతి హాస్పిటల్లో కొంతమందితో కమిటీలు వేయడం జరిగింది. ఈ కమిటీలు వేయడం మన ప్రభుత్వం వచ్చిన తరువాత కాదు యిదివరకుకూడా ఈ కమిటీలు వేయడం జరుగుతోంది. ఈ కమిటీలు మీట్ కావడం యింతవరకు జరుగలేదు. మా గుంటూరులో మా అందరితో కమిటీని వేసి మాకు నోటీసులు పంపించినారు. ఇప్పుడు మన గవర్నమెంటు వచ్చి ఒకటిన్నర సంవత్సరం అయింది. మాకు నోటీసులు పంపి ఒక సంవత్సరం అయింది. కాని

యింతవరకు ఒక మీటింగు కూడా జరుగలేదు. నామకః కమిటీలు వేస్తున్నారు తప్ప అవి పంక్షన్ కావడం లేదు. నేను కోరేదేమిటంటే ఈ కమిటీలు పంక్షన్ చేయించండి. అవి కనీసం నెలకు ఒకసారి అయినా మీట్ అయ్యేటట్లు చేస్తే మాకు వచ్చి వచ్చినటువంటి గ్రీవెన్సెస్ ఆ కమిటీముందు పెట్టడానికి అవకాశం ఉంటుంది. కనుక అట్లా అవి మీట్ అయ్యేటట్లు డైరెక్షన్ ఇవ్వండి?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అధ్యక్షా, గుంటూరులో ఆ కమిటీ యింకా ఫారమ్ చేయలేదు. అది త్వరలోనే ఫారమ్ చేస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అది ఫారమ్ చేసినట్లు, నన్ను మెంబరుగా తీసుకున్నట్లు నాకు నోటీసు కూడా వచ్చింది. కనుక ఆ విషయం తమరే తేల్చాలి.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అధ్యక్షా, నాకు మొన్ననే ఫైలు వచ్చింది. ఆ విధంగా సభ్యునికి యెట్లా వచ్చిందో తెలుసుకుంటాను. ఆ అడ్వయిజరీ బోర్డ్సు అప్పుడప్పుడు మీట్ అయ్యేటట్లు వారికి తెలియజేస్తామని మనవి చేస్తున్నాను.

SRI A. MADAN MOHAN :— What happend to the One Man Commission appointed by the Telugu Desam Government soon after they came into power ? It he remember well, Dr. Venkata Rao, former Director of Medical & Health was appointed as one man Commission. Now he is saying about a different Committee altogether. Who are the Members of the present Committee.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఒన్‌మేన్ కమీషన్‌ను యేర్పాటు చేయలేదు.

SRI A. MADAN MOHAN -- Probably the Health Minister does not remember the announcement made by Chief Minister and it appeared in the newspapers also that Dr. Venkata Rao was appointed as the one man commission to go into the working of medical and health to suggest ways for improvement and for the efficient administration.

శ్రీ యస్. రామమునిరెడ్డి :— ఒన్‌మేన్ కమీషన్‌ను యేర్పాటు చేద్దామని ఎనౌన్స్ చేసినారు. కాని మరల ఆ ఆలోచనను విరమించుకొని యీ అడ్వయిజరీ బోర్డును యేర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎం. కిషన్‌రావు :— ఈ హాస్పిటల్ పరిస్థితి మీద వచ్చిన ఫిర్యాదులు వీటన్నింటిని దృష్టి లోపెట్టుకొని చూడటానికి యిప్పుడు ఉండేటటువంటి అడ్వయిజరీ బోర్డులో, నేను రెండు హాస్పిటల్స్‌కు అడ్వయిజరీ బోర్డు మెంబరుగా ఉన్నట్లు నాకు

నోటీసు పంపించినారు. కాని యింతవరకు ఒక మీటింగు జరుగలేదు. ఆ మీటింగ్ యొక్క సమాచారం కూడా రాలేదు. ఈ అడ్వయిజరీ బోర్డ్సు అనేవి, మిగతా బోర్డ్సు అనేవి ఉన్నాయి కాని మొత్తంమీద హాస్పిటల్స్‌లో ఫంక్షనింగ్ సరిగా జరగడం లేదనేది అందరికి తెలిసినదే. దీని మీద ఒన్ మేన్ కమీషన్‌ను కాని లేక పబ్లిక్ రిప్రజంటేటివ్స్‌తో కాని యింకా యేదైనా కాని ఒక కమీషన్‌ను వేసి ఓవరాల్‌గా అడ్మినిస్ట్రేషన్ గురించి యెటువంటి అడ్మినిస్ట్రేషన్ వుంటే బాగుంటుంది; ఈ మెడికల్ విషయములో ఈ విధంగా చేయటానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా? కారణం ఏమిటంటే యీనాడు హాస్పిటల్స్‌లో ఉన్న పరిస్థితి దృష్టిలో పెట్టుకొని టెక్నికల్‌గా కాకుండా, అసలు యీ లంచగొండితనం కాని క్లీన్లీనెస్ కాని, డాక్టరు లేకపోవడం గాని, దీనికి కావలసిన ఎక్సరే ఉన్నా, దీనిని ఆపరేట్ చేసే వ్యక్తి లేకపోవటం కాని, అనేది విధాలుగా బాధ పడుతున్న పరిస్థితిని మనము కళ్ళారా చూస్తున్నది వాస్తవం. దీనికి ఒక కమిటీని వేసి క్షుణ్ణంగా పరిశీలించడానికి ప్రభుత్వం నిర్ణయం చేస్తుందా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఇప్పుడు బోర్డు వేసినాము. ఆ బోర్డుకూడా రిపోర్టు యిస్తుంది. వారు చెప్పినట్లు యిప్పుడు ఉంటే అడ్వయిజరీ కమిటీలు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కాని లేకపోతే యితరత్రా ఉన్నటువంటి హాస్పిటల్స్‌లో కాని అవి సరిగా ఫంక్షన్ అయేటట్లు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—అడ్వజరీ బోర్డును నియమాకం చేసిన తర్వాత పని ప్రారంభించటం జరిగిందా? ఇంతవరకు ఆ ప్రోగెస్ మీ దగ్గర ఉన్నదా? ఈ అడ్వయిజరీ బోర్డు స్టాండింగు బాడీ యిది పర్మినెంటుగా ఉంటుందా? లేకపోతే తాత్కాలికంగా మీరిప్పుడు ప్రకటించిన ఉద్దేశ్యాలు పూర్తిచేయడానికి యేర్పాటు చేయబడిందా?

శ్రీ యస్. రామమునిరెడ్డి :— ఇప్పుడు ప్రకటించిన ఉద్దేశాలు గురించి మాత్రమే యేర్పాటు చేయడం జరిగింది. అయితే యిది గత నెలలోనే ఎర్పాటు చేయడం జరిగింది. ఒకటి, రెండుసార్లు కూర్చోవడం జరిగింది. వారు అన్ని రకాలయిన హాస్పిటల్స్ విజిట్ చేసి అక్కడ వున్న డిఫికల్టీస్ యే విధంగా ఓవర్‌కమ్ కావాలనేది వారి సూచనలో యిస్తారని తేలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— ఈ కమిటీలు ఏర్పాటయి, యింతవరకు ఫంక్షన్ కాలేదని వారే ఒప్పుకుంటున్నారు. ఇంతకుముందు డి. ఎమ్. హెచ్. నుంచి యెక్కడయినా జిల్లాల్లో హాస్పిటల్స్‌లో యీ విధంగా డాక్టర్లుకాని, వేరే సిబ్బందికాని పని చేయటం లేదని యెన్నో హాస్పిటల్స్ పాడయిపోయినట్లు ఆరోగ్య శాఖామంత్రి గారికి యిన్ఫర్మేషన్ వచ్చిందా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఈ ప్రశ్నకు ఆ ప్రశ్నకు సంబంధం లేదు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం : ఈ అడ్వయిజరీ బోర్డులను యేర్పాటు చేసినారు కదా. అవి జిల్లా ప్రాతిపదికమీద చేసినారా ? చేస్తే యే యే జిల్లాలలో ఏర్పాటు చేసినారు? ప్రాంతీయ హాస్పిటల్స్ ఉన్నాయి. కనుక ప్రాంతీయ అడ్వయిజరీబోర్డులను ఏర్పాటు చేసే ఆలోచన ఉందా ?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— మామూలుగా ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్సులో వుండేటటువంటి హాస్పిటల్సుకు బోర్డు వుంటుంది. అందులో స్థానికంగా వుండేటటు వంటి శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు వీరికి ప్రాధాన్యం కూడా వుంటుంది. అయితే తాలూకా లెవెల్‌లో ఒక చిన్న బోర్డు వుంటుంది. తర్వాత ప్రాంతీయ హాస్పటల్స్‌లో కూడా బోర్డు వుంటుంది. కాని యెన్ని జిల్లాలలో యేర్పాటు అయిన దనేది యిప్పుడు నా దగ్గర ఆ వివరాలు లేవు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— ఇప్పుడే మా తోటి శాసన సభ్యులు వెంకటరత్నం గారు చెబుతూ గత ప్రభుత్వంలో కూడా యీ కమిటీలు వేసినారు, అవి యిప్పుడే కాదు అప్పుడు కూడా పని చేయలేదని అంటున్నారు. మదన్‌మోహన్‌గారు ఆరోగ్య శాఖా మంత్రిగా ఉన్నప్పుడు నేను ఫీవర్ హాస్పిటల్ అడ్వయిజరీ బోర్డుకు సభ్యునిగా కూడా వున్నాను. గత ప్రభుత్వం కూడా యిదే విధంగా చేసిందని చెబుతున్నారు. ఇదివరకు కూడా మేము ఎం. ఎల్. ఎస్. అయినప్పుడు, మమ్ములను అందులో బోర్డు మెంబర్సుగా వేసినారు. అప్పుడు అడ్వయిజరీ బోర్డు మీట్ కాలేదని మేము అనలేదు. అప్పుడు సరిగానే జరిగింది. నేను వుస్మానియా ఆసుపత్రికి ఒక పేషెంటును చూడ డానికి వెళ్ళినాను. అక్కడ డాక్టర్ల సంగతి అట్లా వుంచండి, వుస్మానియా ఆసుపత్రిలో ఎఫ్. ఎం. 8 వార్డుకు పోయేవరకు కనీసం 4 వార్డులు పాస్ అవుతూ పోవాలి. ప్రతి వార్డులో ఎలక్ట్రిక్ బల్బు లేదు. అక్కడ సిస్టర్సును అడిగితే తమ దగ్గర ఎలక్ట్రిక్ బల్బ్సు లేవని, కొరత వుందని, అందువల్ల పెట్టలేదని అన్నారు. కనుక మంత్రి గారు కనీసం సిటీస్‌లో హాస్పటల్స్‌లో అయినా ఆ బల్బ్స్ యిచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— సిటీల్లో తిరుగుతూనే వున్నాము. నేను కూడా ప్రత్యేకంగా అప్పుడప్పుడు ఆసుపత్రులను విజిట్ చేస్తున్నాను. కృష్ణగారు అప్పు డప్పుడు పర్సనల్ పనిమీద గాని, మరే సందర్భంగా గాని ఆసుపత్రులు విజిట్ చేయడం జరిగితే, ఆ సందర్భంగా వారి దృష్టికి ఎక్కడయినా ఇబ్బందులుగా వున్నట్లు

కనబడితే వాటిని వారు లెటరు మూలకంగా ప్రభుత్వానికి అందజేస్తే తప్పకుండా నేను చర్య తీసుకుంటాను. ఒకవేళ మ్యానేజిమెంటు సరిగా లేకపోతే చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఏ. జి. కృష్ణగారు తమ పార్టీ ప్రభుత్వ వ్యవహారము ఎంత అధ్వాన్నంగా వుండిందో ఇపుడు కూడా అంత అధ్వాన్నంగా ఆసుపత్రిం పరిస్థితి వుందనియా వారి వాదన ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఏ. జి. కృష్ణగారు ఫీమేల్ వార్డు నెం. 3 కి రాత్రివేళ ఎలా వెళ్ళగలిగారు. ఎఫ్. ఎం. 3 వార్డుకు ఎలా వెళ్లారు ?

(నవ్వులు)

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— జిల్లా ఆసుపత్రిలకు స్థానిక శాసనసభ్యులను వేస్తున్నామని అన్నారు. జిల్లా ఆసుపత్రి గనుక జిల్లా శాసన సభ్యులనందరనూ అడ్వయిజరీ బోర్డు మెంబర్లగా వేస్తే ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఏవయినా సూచనలు చేయటానికి అవకాశము వారికి కలుగుతుంది. లేకపోతే యిబ్బంది ఏర్పడుతుంది. రీజినల్ ఆసుపత్రిలు కర్నూలు, విశాఖపట్టణం గుంటూరు జిల్లాలలో వున్నాయి. 3-4 జిల్లాలకు సంబంధించిన వారితో శాసన సభ్యులతో కమిటీని వేస్తే ఎక్కువ ప్రయోజనంగా వుంటుంది.

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— ప్రాంతీయ ఆసుపత్రిలకు ఈ విధంగా గౌరవ సభ్యులు సూచించిన విషయాలను పరిశీలన చేస్తున్నాము. చేయలేదనే ప్రశ్న లేదు. జిల్లాలో ఏలాగూ జెడ్. పి. లో మీటు అవుతున్నారు కాబట్టి అక్కడ శాసన సభ్యులు తెలుపుకోడానికి వీలుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— జిల్లాలో జెడ్. పి. మీటు అవుతున్నాము కదా యని అన్నారు. అక్కడున్న 34 ఐటమ్స్‌తోబాటు ఇదొక ఐటం అవుతుంది. జిల్లా ఆసుపత్రి అయినప్పుడు జిల్లా శాసనసభ్యులను వేయడంలో వున్న అభ్యంతరమేమిటి ? ఆసుపత్రిలు అభివృద్ధి చెందుతాయి. టి. ఎ. డి. ఎ. లను వారికి యివ్వమని చెప్పడం లేదు. ఆనరరీగా వేయమనండి.

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— అభ్యంతరము ఏమీలేదు. గాని జిల్లాలో 36 ఐటంలు కూడా ముఖ్యమైనవే. ఇది కూడా ముఖ్యమైనదే.

శ్రీ డా. ఎ. శంకరరావు (షాద్‌నగర్) :— ఆసుపత్రిలలో బెడ్‌లను

ఎక్కువ చేసినంతమాత్రాన సరిపోదు. దానితోబాటుగా స్టాఫును కూడా పెంచాలి. సరియైన మందులు ఆసుపత్రిలలో వుండడంలేదు. అడిగినప్పుడు ఫండ్సు లేవని అంటున్నారు. 10 ఏండ్లనాడు ఎంత ఫండ్సు కేటాయిస్తున్నారో ఇవుడు కూడా అంతే మొత్తాన్ని కేటాయిస్తున్నారు. పేషెంట్ల సంఖ్య ఎక్కువ అయిపోతున్నది. ఫెసిలిటీస్ లేవు. స్ట్రెంగ్తుని ఎక్కువ చేయాలని, ఫండ్సు ఎక్కువ చేయాలని, స్పెషలిస్టుల సర్వీసులను ఉపయోగించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— బెడ్ స్ట్రెంగ్తు ఎక్కువ చేసినప్పుడు ఆటోమాటిక్‌గా స్టాఫు స్ట్రెంగ్తు కూడా పెరుగుతుంది. ఫండ్సు చూస్తే ప్రయిమరీ హెల్తు సెంటరుకు రు. 20 వేలు ఇస్తూ వుంటే దానిని రు. 35 వేలు, జిల్లా ఆసుపత్రులకు రు. 10 వేలు వుంటే రు. 25 వేలు, కొన్నిట్లో 0.75 లు వుంటే దానిని రూపాయికి జనవరి నుండి పెంచడం జరిగింది. ఈ విధంగా మొత్తముమీద 50 శాతం పెంచాము. బెడ్ స్ట్రెంగ్తు 2500 వున్నదానిని 4 వేలు, 4500 వున్నదానిని 6 వేలు చేయడం జరిగింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— ఈ కమిటీలకు టైంబౌండు ప్రోగ్రాము పెట్టండి. ప్రభుత్వానికి ఫలాని టైంలోపల రిపోర్టు యిచ్చే ఏర్పాట్లుచేయండి. ఆనరరీ కమిటీలని టైం పెట్టకపోతే లాభము లేదు. ఆసుపత్రుల పరిస్థితి దినదినం దిగజారిపోతున్నది. ఎక్కడ చూచినా డాక్టర్ల కొరత, నర్సుల కొరత, మందులు లేకపోవడం వుంటున్నది. మూడు నెలలలో రిపోర్టులు వచ్చేటట్లు చూస్తారా ?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— టైం బౌండు పెట్టాము. అన్ని పాయింట్సు మీద చూచి రిపోర్టు ఒక సంవత్సరము లోపల యివ్వమని టైం యిచ్చాము.

శ్రీ మొహమ్మద్ రజబ్ అలీ :— గత ప్రభుత్వములో కమిటీలు ఫారం అయినాయి. అవి రెగ్యులర్‌గా ఫంక్షను కావడంలేదు. నేను కూడా ఖమ్మంలో ఈ కమిటీలో మెంబరుగా వున్నాను. రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా రోజు రోజుకు ఆసుపత్రుల ప్రమాణాలు దిగజారి పోతున్నాయి. డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసుతో ఆసుపత్రిలలో రోగులను నిర్లక్ష్యం చేస్తున్నారు. కమిటీలకు మంచి పవర్స్ యిచ్చి, ఈ కొత్త ప్రభుత్వమయినా ఒక జి. ఒ. ఇస్తుందా ? యిచ్చిన గైడ్‌లైన్సు ఏమి ? వారు చేయవలసిన విధులు ఏమి ? ఏ ఏ జిల్లాలలో ఈ కమిటీలు రెగ్యులర్‌గా ఫంక్షను అవుతున్నాయో ప్రభుత్వానికి సమాచారము అందిందా ? భవిష్యత్తులో పరిస్థితిని బాగుపరచుటకు ఈ రిపోర్టులు వుపయోగపడతాయి.

(Mr. Deputy Speaker in the chair)

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— అడ్వయిజరీ కమిటీలు ఎక్కడయినా సక్రమంగా జరగకుండా వుంటే ఇప్పటి నుండి తప్పకుండా ఫంక్షను అయ్యేటట్లు, కమిటీ మీటింగ్సు యొక్క మినిట్సుని డైరెక్టొరేట్‌కు వచ్చేటట్లు, మరియు సభ్యులు సూచించిన విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని వెంటనే తగు ఆదేశాలు ఇస్యూచేస్తాము. స్థానికంగా ఒకేచోట 3-5 సంవత్సరాలు వున్న డాక్టర్లను ఇప్పుడు మార్చాము.

శ్రీ బి. సమ్మయ్య :— తాలూకా హెడ్‌క్వార్టర్సు అడ్వయిజరీ కమిటీలు సరిగ్గా పనిచేయటంలేదని మంత్రిగారి దృష్టికికూడా వచ్చింది? ఇప్పటికైనా ఫంక్షన్ అయ్యేట్లు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా ? ఇంతవరకు అడ్వయిజరీ కమిటీలకు ఆర్. డి. ఒ. లను చైర్మన్‌లుగా వేయడంవల్ల సరియైన ఇంటరెస్టుతో వాళ్ల చూడలేకపోతున్నారు. అందువల్ల సంబంధించిన ఎం. ఎల్. ఎ. లను వారి స్థానంలో చైర్మన్‌లుగా వేస్తే బాగుంటుంది. అర్. ఎం. ఒ. లను సూపర్‌వైజర్లుగా వేస్తే ఎప్పటికప్పటికి సూపర్ వైజ్ చేయుటకు వీలుగా వుండును. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎం. ఎల్. ఎ. లను అడ్వయిజరీ కమిటీలకు చైర్మన్లుగా వేయుటకు ప్రభుత్వము చర్య తీసుకుంటుందా ?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— గౌరవ సభ్యులు చేసిన సూచనలను పరిశీలన చేయిస్తాను.

శ్రీమతి జి. మాధవి :— ఆసుపత్రిలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకొంటామని మంత్రిగారు అన్నారు. ఇప్పటి వరకు ఆసుపత్రిలలో పడకల రిక్వయిర్‌మెంటు ఎంతవరకు వుంది ? కొన్ని ఆసుపత్రిలలో ఎక్కువగా వెహికల్స్ కావాలని, ఎక్కువ పడకలు వేయాలని, అంబులెన్స్‌లు ఎక్కువగా చేయాలని ఎక్కడెక్కడయితే అడిగార్లో అక్కడ రివైజుడు ఎస్టిమేట్సు కాల్‌ఫార్ చేశారా ? జిల్లా అభివృద్ధి కమిటీలను మెరుగు పరచడానికి సత్వర చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎస్. రామముని రెడ్డి :— ఆసుపత్రిలలో పడకలున్నచోట ఎక్కువ చేయడం, లేనిచోట పడకలు ఏర్పాటుచేయడం మొదలైన అన్ని విషయాలు గుర్తించుకొనే చేస్తున్నాము.

**Mr. Dy. Speaker, On No. 19 is postponed.**

## SLUM CLEARANCE

**20—**

**★570—Q—Smt. Grandhi Madhavi :— Will the Minister for Law & Municipalities be pleased to state ;**

(a) whether there is any proposal before the Government to clear the slums in the cities like Vizag, Vijayawada, Tirupati and Hyderabad;

(b) if so, the stage at which the matter stands now;

(c) if not, the reasons therefore :

న్యాయ, మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

ఎ) విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, హైదరాబాదు వంటి నగరాలలో మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక ప్రతిపాదన అంటూ ఏదీ లేదు. అయితే, రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, మునిసిపలు కార్పొరేషనులలో పరిసరాల అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది. దీనిలో మురికివాడల నిర్మూలన కార్యక్రమం కూడ చేరి ఉంది. ఈ పథకం ద్వారా మురికి వాడలలో నివసించేవారి జీవనాన్ని అభివృద్ధి చేయడానికి నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి, రోడ్లు మొదలయినటువంటి సౌకర్యాలను కల్పిస్తారు. దీనికి అయ్యే తలసరి వ్యయం రూ. 250/- లు.

బి) పై పథకం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :—

| | | |
|---|---|---|
| 1) | విజయవాడ, విశాఖపట్నం, మునిసిపలు కార్పొరేషనులలో గుర్తించిన మురికివాడల మొత్తం సంఖ్య | 1575 |
| | ప్రయోజనం పొందే జనాభా | 23 లక్షల 42 వేల 908 మంది |
| | ఇప్పటి వరకు పథకం అమలు జరిగిన మురికివాడల సంఖ్య | 1000 |
| | ప్రయోజనం పొందిన జనాభా | 14 లక్షల 93 వేల 680 మంది |
| | ఇంకా పథకం అమలుపరచాల్సిన మురికివాడల సంఖ్య | 575 |
| | ప్రయోజనం పొందే జనాభా | 8 లక్షల 49 వేల 228 మంది |
| 2) | హైదరాబాదుల మునిసిపలు కార్పొరేషన్‌లో గుర్తించిన మురికివాడల సంఖ్య | 470 |
| | ప్రయోజనం పొందే జనాభా | 5 లక్షలు |

| | |
|---|---|
| ఇప్పటివరకు పథకం అమలు జరిగిన మురికివాడల సంఖ్య | 228 |
| ప్రయోజనం పొందిన జనాభా | 2 లక్షల 53 వేలు |
| ఇంకా పథకం అమలు పరచాల్సిన మురికివాడల సంఖ్య | 242 |
| ప్రయోజనం పొందే జనాభా | 2 లక్షల 47 వేలు |

సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

10-00a.m. శ్రీమతి గ్రంధి మాధవి :— అసలు రాష్ట్రంలో వున్న మురికివాడలు నిర్మూలించడానికి 1984-85 సంవత్సరానికి ఎంత బడ్జెటు కేటాయించారు? హైదరాబాదు నగరంలో ఏ ఏ మురికివాడల విషయంలో పని జరిగిందో మంత్రిగారు చెప్పారు. అదే విధంగా విశాఖపట్టణం కార్పొరేషన్‌లో ఏ ఏ మురికివాడలను బాగు చేశారో మంత్రిగారు చెబుతారా? తరువాత ఈ మురికివాడల నిర్మూలన కొరకు, బాగు చేయడానికి ఇంగ్లండు మొదలయిన ఇతర దేశాలనుంచి, ప్రపంచ బ్యాంకునుంచి ఋణ సౌకర్యాలు పొందడానికి యీ ప్రభుత్వం ప్రయత్నము చేస్తున్నదా? అటువంటి ప్రతిపాదనలు ఏమైనా వుంటే మంత్రిగారు చెబుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— మురికివాడల నిర్మూలన కోసము, బాగుచేయడం కోసం 1984-85 సంవత్సరానికి 5 కోట్ల 45 లక్షల రూపాయలు బడ్జెటు ప్రొవిజన్ పెట్టడం జరిగింది. విశాఖపట్నం కార్పొరేషన్‌లో ఏ ఏ ప్రాంతాలు బాగుచేశారో వివరాలు నావద్ద లేవు. తరువాత గౌరవ సభ్యురాలికి అందజేస్తాను. తరువాత మురికివాడల నిర్మూలన పథకం క్రింద జంట నగరాలలో యితర దేశాలనుంచి ఒక టీమ్ వచ్చి పరిశీలన చేసి 8 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. కాని ఆ సహాయం ఏమీ ఇంతవరకూ రాలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇపుడు ప్రభుత్వం వారు ప్రకటించిన లెక్కల ప్రకారంగా ఏ ఏ పట్టణాలలో ఎన్ని మురికి వాడలు వున్నాయనేది తెలుస్తున్నది. హైదరాబాద్ పట్టణంలో 450 మురికివాడలు వున్నాయి అన్నారు. కాని యీ ప్రభుత్వం గుర్తింపుకు రాకుండా వున్న మురికివాడలు యింకా ఎక్కువ సంఖ్యలో వున్నాయి. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? రెండవది మురికివాడలలో వుండే ప్రజలకు గృహవసతి, పారిశుధ్య వసతి కలిగించడానికి ప్రభుత్వం దగ్గర ఏదైనా నిర్దుష్టమైన ప్రణాళిక వుందా? ఆ విధంగా లేకపోతే ఒక మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం రూపొందిస్తుందా? హైదరాబాదు సిటీలో గాని, మొత్తం రాష్ట్రంలో గాని ఎంతమంది అన్ అథరైజ్డ్ ఆక్యుపెంట్సు మురికివాడలలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివశిస్తు

న్నారు. వారికి గృహవసతి వేరొకచోట చూపకుండా ఖాళీ చేయించము అని పోయిన ప్రభుత్వం యిచ్చిన స్పష్టమైన హామీ వుంది. ఆ పేదవారు నివసించే భూములకు పట్టాలు యివ్వాలి. లేకపోతే వేరొకచోట యిళ్ళయినా కట్టి యివ్వాలి. అట్లాగ జరగకుండ యీ పేద ప్రజలను మురికివాడలనుంచి బేదఖలుగా ఖాళీచేయిస్తున్నారు. ఈ విషయంలో బాధ్యులయిన వారిమీద మంత్రిగారు కఠినమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ పై. రామకృష్ణుడు:— నేనుచెప్పిన మురికివాడల విషయంలో ఒక కమిటీవేసి దాని ద్వారా ఆథరైజ్డ్ స్లమ్ ఏరియాలను గుర్తించడం జరిగింది. కాని అనాథరైజ్డ్‌గా యింకా స్లమ్ ఏరియాలు వున్నాయి. అవి ప్రయివేటు లాండ్సులోనో మునిసిపల్ కార్పోరేషన్ వారి లాండ్సులోనో అనాథరైజ్డ్‌గా ఆక్యుపై చేసి వున్నాయి. అనాథరైజ్డ్‌గా వున్న మురికివాడలలో కూడా వాటర్, కరెంటు, వైద్య సౌకర్యాలు రోడ్లు వేయడంకూడా చేస్తున్నాము. దీని కొరకు 1984-85 సంవత్సరంలో 8 కోట్ల 45 లక్షల రూపాయల బడ్జెటును కేటాయించడం జరిగింది. మురికివాడల నిర్మూలనకు గవర్నమెంటుకు ఒక ప్రణాళిక అనేది లేదు. గౌరవ సభ్యులు చెప్పిన మాస్టర్‌ప్లాను విషయంలో తప్పకుండా దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తాము. తరువాత మురికివాడలలోని ప్రజల రిహాబిలిటేషన్ విషయంలో వేరేచోట వారికి నివేశన స్థలాలు యివ్వాలనేది ప్రభుత్వ వుద్దేశ్యం. కాని మురికి వాడలలో వుండే ప్రజలు వేరేచోట్ల స్థలం చూపించినా పోవడంలేదు. దూరమని అంటున్నారు. అటువంటి సమస్యలు వచ్చినపుడు ఎప్పటికప్పుడు వాటినికూడా పరిష్కారము చేస్తున్నాము.

శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాద్) :— ప్రభుత్వం వారు యీ పేదలకు భూములను యిచ్చేముందు మునిసిపాలిటీ వారిని కన్‌సల్ట్ చేయడంలేదు. ప్రభుత్వం భూములు యిచ్చిన తరువాత పేద ప్రజలు అందులో ఇళ్ళు కట్టుకుంటే ఆ కాలనీలో రోడ్లు, డ్రయినేజి, ఎలక్ట్రిసిటీ వంటి సౌకర్యాలు కలుగజేసి మురికివాడలను బాగు చేయాలన్నప్పుడు ప్రభుత్వం వారు ఆ భూములను మునిసిపాలిటీకి హాండోవర్ చేయడం లేదని మునిసిపాలిటీలు అంటున్నాయి. అవి హాండోవరు చేస్తేగాని ఆ మురికివాడలను అభివృద్ధి చేయలేమని అంటున్నారు. రెవెన్యూ అధికారులు, సొసైటీ వారు యీ మురికివాడలకు సంబంధించిన భూములను హాండోవరు చేయడంలేదని మునిసిపాలిటీ వారు ఆ కాలనీలను బాగుపరచడానికి నిర్లక్ష్యం చూపిస్తున్నారు. కాబట్టి యిప్పుడు మంత్రిగారు ఆ పేదలకు యిచ్చిన భూములు మునిసిపాలిటీలకు స్వాధీనం చేయాలా వద్దా అనేది తేల్చుకోవాలి. ఆ విషయాలు తెలుసుకొని మురికివాడలను బాగు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడు :— ప్రభుత్వ కాలనీలలోనే కాకుండా మునిసిపాలిటీలలోవున్న మురికివాడలలో కూడా వారికి అన్ని ఎమెనిటీస్ కలుగజేయడం జరుగుతోంది

తోంది. ఇపుడు ఒక సమస్యను గౌరవ సభ్యులు చెబుతున్నారు కాబట్టి దానిని తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ కె. పి. రెడ్డియ్య :— నేను పోయినసారి మురికివాడల విషయం సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటుమీద గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చాను. ముఖ్యంగా యీ స్లమ్ క్లియరెన్స్ అనేది తమిళనాడు గవర్నమెంటు చాలా చక్కగా దానిని అమలు చేస్తున్నది. వారు ఏ విధంగా యీ స్లమ్ క్లియరెన్స్ పనులు తీసుకుంటున్నది సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇపుడు మంత్రిగారు చెప్పినట్లు యీ మురికి వాడల నిర్మూలనకు 5 కోట్లు ఎలాటు చేసినా డబ్బు సరిపోనపుడు, తమిళనాడు ప్రభుత్వంవారు ఎక్సయిజ్ పన్నులనుంచి, ఎరాక్ షాప్సులద్వారా వచ్చిన డబ్బునుంచి 50 శాతం డబ్బు అదే ఏరియాలలో ఖర్చుచేసి బాగుచేస్తున్నారు. తరువాత యీ మురికివాడలను నిర్మూలించడానికి పేద ప్రజలను ఖాళీచేయిస్తే వారు సిమెంటుతో కట్టిన ఇళ్ళలోకి వెళ్ళమంటే వెడతారు. అందువలన మల్టి స్టోరీడ్ బిల్డింగ్సు కట్టి పేదవారికి యిచ్చే వుద్దేశ్యం యీ గవర్నమెంటుకు వుందా ? లేకపోతే ఈ పెద్ద ప్రాబ్లమ్‌ను ఏ విధంగా సాల్వ్ చేస్తారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :— మొట్టమొదటి స్లమ్ క్లియరెన్స్ ప్రోగ్రాముగా వుంటే ఆ ప్రోగ్రాము సక్సెస్‌ఫుల్‌గా జరగడంలేదని. ఆ స్లమ్ క్లియరెన్స్ అనేది తీసివేసి స్లమ్ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రాముగా వేయడం జరిగింది. తరువాత తమిళ నాడులో మల్టీఫర్‌పస్ స్టోరీ బిల్డింగులు కడితే అక్కడ పేదప్రజలు ఎవరూ ఆక్యుపై చేసుకోలేదు. దానిని ఎగ్జామిన్ చేశాము. అది ఎంకరేజిమెంటుగా లేదు. కాబట్టి యీ మల్టీస్టోరీడ్ బిల్డింగ్సును యీ గవర్నమెంటు ఎంకరేజ్ చేయటంలేదు. గౌరవ సభ్యులు చేసిన సూచనను తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటాను.

శ్రీ యం. కిషన్‌రావు :— హైదరాబాదు నగరంలో వున్న ఆథరైజ్డు స్లమ్సుని ఎన్ని సంవత్సరాల లోపల నిర్మూలన చేయడానికి నిర్ణయించారు? దానికేమైనా ప్రణాళిక వుందా? రు. 5½ కోట్లు ఈ సంవత్సరం కేటాయించామన్నారు. స్లమ్ ఇంప్రూవ్‌మెంటు క్రింద ఫ్రీగా మనకు యితర దేశాలనుంచి వచ్చే డబ్బు ఎంత ? దానితో ఈ సంవత్సరం ఎన్ని స్లమ్సుని ఇంప్రూవ్ చేయడానికి పూనుకున్నారు?

శ్రీ వై. రామకృష్ణుడు :— హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో 450 స్లమ్సు వున్నాయి. సబ్జెక్టు టు కరెక్షన్. చాల వరకు అభివృద్ధి చేయడం జరిగింది. 1983-84 లో రూ. 65 లక్షల వరకు కార్పొరేషన్‌కు యివ్వడం జరిగింది. 60 స్లమ్సు వరకు డెవలప్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 120 స్లమ్సు సబ్జెక్టు టు కరెక్షన్ చేయాలని తలపెట్టడం జరిగింది. 55 స్లమ్సు వరకు డెవలప్ చేయాలని

బ్రిటన్‌వారు హామీ యిచ్చినప్పటికి వారినుంచి మాకు ఏ విధమైన డబ్బు రాలేదు. బ్రిటన్ నుంచి ఒక కమిటీ వచ్చి చూశారు. వారినుంచి ఏ విధమైన ఆదేశాలు రాలేదు.

శ్రీ యం. కిషన్‌రావు :— 60 లక్షలు నా నియోజకవర్గములోని స్లమ్సు ఇంప్రూవ్‌మెంటుకు శాంక్షన్ చేశారని యు. పి. డైరెక్టరు 2 రోజుల క్రితమే ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. మేము ప్రజలకు చెబుతున్నాం. డబ్బు ఏమీ రాలేదని మంత్రిగారు అంటే మేము దేనిని నమ్మాలి? విషయం స్పష్టముగా చెబితే ప్రోగ్రామ్ నిర్ణయించుకొనడం జరుగుతుంది. ప్రభుత్వానికి సరియైన ఇన్ఫర్మేషన్ లేదా? లేక యు.సి.డి. డైరెక్టరు మమ్ములను మిస్‌లీడ్ చేస్తున్నారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ సంవత్సరం ఇచ్చిన అమౌంటులోనుంచి ఖర్చుపెడదామనే ఉద్దేశమో ఏమో నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం నేనుచెప్పాను. ఏమైనప్పటికి క్లారిఫై చేసి గౌరవ సభ్యులకు మనవిచేస్తాను.

శ్రీ యన్. వెంకటరత్నం :— స్లమ్ క్లియరెన్సు స్కీము స్టేట్సుకు వున్నట్లుగా కేంద్రం కూడ దీనిక్రింద కొంత అలాట్‌మెంటు యిస్తుంది. దాని క్రింద కేంద్రమునుంచి మనకు ఎంత డబ్బు వచ్చింది.

శ్రీ వై. రామకృష్ణుడు :— దీని క్రింద కేంద్రమునుంచి ఏమీ రాదు. ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంటు ఆఫ్ స్మాల్ అండ్ మీడియం టౌన్సు క్రింద కేంద్రమునుంచి గ్రాంటు వస్తుంది. దానికి సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేయాలి. ప్రత్యేకముగా స్లమ్ ఇంప్రూవ్‌మెంటు క్రింద సెంట్రల్ అసిస్టెన్సు లేదు. మన రాష్ట్రములో సక్రమముగా, బాగా చేశారనే ఉద్దేశ్యముతో ఇన్‌సెంటివ్ గ్రాంటు క్రింద రు. 150 లక్షలు 1983-84 లో ఇవ్వడం జరిగింది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWER

### Non availability of Text Books and Note Books at contrelled prices

S. N. Q. No. 4635-A :—M. Omkar, A. Narendra (Himayat-nagar), Indrasena Reddy (Malakpet), Ch. Janga Reddy (Shyampet), M Venkaiah Naidu (Udayagiri), M. Ramakrishnarao (Khammam), N. Raghava Reddy, M. Yerraiah Reddy, Smt. M. Swarajyam :

Will the Minister for Education be pleased to state :

(a) whether the Government are aware of the fact that text books and exercise note books are not available at controlled price to the students in the State; and

(b) If so, the reasons therefore and steps taken by the Government ?

Minister for Education (Sri P. Anandagajapati Raju) :—

(a) No, Sir.

(b) Does not arise.

SRI M OMKAR :— Hon'ble Minister has summarily denied the genuine grievances of the students. It is a fact that in all towns in all villages there is a general complaint that the pupils or students are not getting text books, especially the exercise note books and for which they are undergoing many difficulties. It is not true to say that such complaint is not there. I would like to know from the Minister whether the Government would collect information and take the representations from the people and set right the things.

SRI P. ANANDA GAJAPATHI RAJU :— Definitely I agree with the hon'ble Member that there has been some problem as far as the distribution of note books and text books are concerned. Definitely in this connection we will take the representations of various representatives of the people to take corrective action in the matter, but in this matter I would like to bring to your kind notice that we are supposed to get the levy paper from the Central Government. The mills are supposed to supply. The mills don't supply that levy paper. That is why we have to go in the open market and purchase the paper for a total sum of Rs. 1 crore 68 lakhs According to the programme of manufacture, the total demand is 156 lakh note books are required out of which 69 lakh note books have been supplied. 40 lakh note books are in the stock in the district level Therefore the total goes upto 109 lakh note books. There is a shortfall of 41 lakh note books. Because of the problem of levy paper being not supplied, we are paying the money It is only after the payment of the money they are releasing the paper. They are not keeping to the schedule. After the paper comes they have to be given to the binders. I agree there's a shortfall but it is due to reasons beyond our control. Coming to text books, the total projected demand is 2.3 lakhs out of which total books supplied to-day is 2.16 lakhs There is a shortfall of some 20 or so and this also will be printed—70% before the end of this month, 30% by 10th ot July. These are the details I do agree there is

a shortfall. Out of 179 titles to be printed in the text books 170 titles have been printed. For the tenth class three titles in respect of Physical Sciences, Mathematics and Social Studies. I do agree there has been a shortfall, but I only say the shortfall is beyond our control and we are taking all steps to see the that this shortfall is met and the textbooks and note books are supplied.

SRI M. OMKAR : The Minister has been saying that it was beyond their control since the Paper mills have not cooperated with them and the levy paper was not supplied. When the Government was prepered to buy the required quota in the open market why it had failed to take the decision earlier. Many textbooks are linked with the guides. The private management people are linking the sales of their guides with the textbooks If guides are taken then only the textbooks will be supplied. That should be stopped How far this is true ? What steaps have been taken in this regard. The text books supplied by the social welfare department are not being supplied to the students, on the other hand they are sold in the black market,

SRI P. ANANDA GAJAPATHI RAJU — Regarding the first point as to why have not taken action before hand so that the paper can be bought before hand and the exercise books can be printed. Ofcourse this is a relevent point. It involves commitment of around Rs 2 Crores for note books and textbooks. This cannot be made unless all actions are explored to see that levy paper is bought in. Unless we know that levy paper will not come then only we will buy paper in the open market, otherwise we will be squandering the funds of the Government. Therefore, after exploring all the possibilities, after convening meetings and after discussing that it was not possible to get the paper, then only we took the decision to purchase the paper in the open market. Regarding supply of exercise books it is not being done properly he said;

SRI M. OMKAR : Textbooks are being linked with guides

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Definitely we will examine the question. This kind of tendency should be discouraged. We will examine and see that stpes can be taken

SRI M. OMKAR :— What about the blackmarketing of books ?

SRI P. ANANDA GAJAPATHI RAJU :— This matter has not been brought to my notice This is regarding exercise books. Regarding blackmarketing of text books, they are distributing through the Dy. Inspector of Schools. The Principals have to go there. There is no open channel for distribution of these books. The Principals go there and collect the stocks and they are given one month's credit. Therefore even if this procedure is taken you find there is blackmarketing of textbooks. This particular incident can be brought to our notice and we will definitely take action in this regard.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఆంధ్రదేశం అదృష్టం కొద్దీ అన్నగారు వీరిని విద్యాశాఖా మంత్రిగా పెట్టారు. వారి స్వాధీనంలో లేదట. వారి స్వాధీనంలో ఉంటే పాఠ్య పుస్తకాలు అందిస్తారు. లేకపోతే లేదు. పిల్లలు పాస్ కాకపోతే పుస్తకాలు చదవలేకపోతే అది వారి కర్మ అన్నట్లుగా వుంది.

SRI P. ANANDAGAJAPATHI RAJU ;— He must confine himself to certain modalities. He cannot make wild allegations I have explained the reasons. I have given all the details for the information for Members.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈనాటికి 5వ తరగతి పాఠ్య పుస్తకాలు మార్కెట్లోకి దిగలేదు. అవే ప్రవేట్ మేనేజ్‌మెంటువారు అమ్ముతున్నారు. గవర్నమెంటు సప్లయి చేయలేక పోతోంది. ప్రవేటు వారు చేయగలుగుతున్నారు. శాసనసభ్యులు ఆ విషయం మీకు చెప్పవలసి వస్తున్నది. పాఠశాలలు ప్రారంభం అయ్యి దాదాపు 15 రోజులు అవుతోంది. ఇంతవరకూ పాఠాలు మొదలుపెట్టకపోతే ఎలా ? పాఠ్య పుస్తకాలు బ్లాక్‌లో పర్చేజ్ అయినా సకాలంలో అందించడానికి చర్య తీసుకోవలసి ఉంది. వాస్తవం మాట్లాడితే విమర్శలాగా ఉంటుంది. 5 వ తరగతి, 10 వ తరగతి పుస్తకాలు ఎన్ని రోజులలో అందిస్తారు ? ఏదన్నా చెబితే విమర్శ అంటారు.

SRI P ANANDA GAJAPATHI RAJU :— The Member is little emotional.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— లక్షలమంది పిల్లలు బాధతో అల్లాడుతుంటే మీకు ఎమోషనల్‌గానే కనపడుతుంది.

SRI. P. ANANDAGAJAPATHI RAJU :— As I mentioned earlier there are certain problems, but I have given all the figures and details. Out of 179 titles, we have published already 176. If

the Member wants all those details I will pass on those details to you. If he so wants I will place the details on the Table of the House to what extent the textbooks have been printed etc. I have no objection to place Let the Members go through and if they decided any inconsistencies are there they can raise the matter. I am definitely responsible for this. All I can say is there are certain factors which are beyond our control. After all in Government there is a certain procedure. Therefore certain problems, I would like to bring to your notice.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నేను 5వ తరగతి, 10వ తరగతి పాఠ్యపుస్తకాల గురించి ప్రస్తావించాను. నకిరికల్‌లో ప్రవేటుగా పుస్తకాలు అమ్ముతుంటే డి. ఇ. ఓ. కు చెబితే ఆ కొట్టు మూసివేయించారు. మరి ప్రత్యామ్నాయం ఏమి చేస్తారు అంటే జవాబు రావటంలేదు.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— He brought to my notice fifth class books are not received. Regarding tenth class also he has mentioned. I will definitely investigate into the matter.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, మంత్రిగారు ఆలస్యం జరిగిన దానికి నేను బాధ్యత తీసుకుంటాను అన్నారు. బాధ్యత తీసుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారంకాదు.

The problem cannot be solved by that way. He must definitely take the responsibility He is the Minister concerned. He says 70% and 30%. This is not the correct approach. What are the textbooks that are still not available in the market. What are the textbooks that are not printed ? What is the deadline he is going to set up now to see that these books reach the students He said that Raghavareddy is emotional There is lot of emotion outside. That is why he is telling. There is so mnch of unrest. Let the Minister come with a concrete proposal by what date these textbooks will come to the market. What are the textbooks that are not yet printed.

SRI P, ANANDAGAJAPATHI RAJU :— Regarding textbooks only three titles have to be printed in respect of tenth class. They are physical science, mathematics and social studies. The rest have all been printed. About textbooks, as I mentioned 70% of

the shortfall is there. It is around 20 lakhs to 25 lakhs. Except 30%, all the books will be supplied before the end of this month. The balance of 30% will be supplied before 10th or 15th of July. That is one thing. That is the deadline which I am mentioning about textbooks, About note books as I mentioned earlier, the total projected demand was 150 lakhs of which 69 lakhs were supplied. 40 lakhs stocks are there at district level. That takes upto 109 lakhs of note books, out of which there is a short fall of 41 lakhs of note books. This I cannot assure the Hon'ble Member as to when it will be completed, because one thing is there – i, e. the mills are taking their own time to supply paper. Even though we are paying them the cash for this thing, they are telling "we are having this labour trouble, this and that". That is the problem they are putting forward, So I cannot give a definite date about the full supply of note books but about the text books I have given the details.

SRI S. JAIPAL REDDY :— Sir, like calamities such as floods and cyclones, the text books and note books problem has become a recurring annual chronic feature of our State. This problem has been known to the Government and in regard to the problem of this kind and this magnitude, perspective planning is required. The Minister's reply does not give us an indication of the perspective planning that they have gone into the whole question. Secondly, the details furnished by the Minister are so cumbersome – they cannot be mastered off hand on the floor of the House. They must necessarily form part of the comprehensive note which could be made available to-morrow for fhe consumption of the Members in Telugu and English.

Thirdly, the Minister's Statement is really ambivalent apart from being ambiguous. It is at one stage a counsel for patience and voice of despair. He wants us to wait. He wants us to exercise the patience but he is not in a position to tell us as to when the short fall would be made good. He is not even in a position to indicate the dead line. The Telugu Desam Government appears to have made a fine art of passing on the bug to the Central Government in every area, as everybody knows. I am no admirer to the Government but it is not the way of functioning at all as a Government.

SRI P. ANANDAGAJAPATHI RAJU .— Sir, it is not correct to say that we are passing on the bug. That is not a correct thing to say but I can only say that regarding the text beoks I have given a dead line because the stocks are on hand and everything is there.

Regarding the note books, I said that the Mills are yet to supply us the paper—but I would like to bring to the notice of the Hon'ble Members that definitely we are not evading our responsibility. We have to go through all the procedures and see that levy paper comes in first If we purchase in the open market without exploring the possibilities of getting levy paper—then it would not be correct: Therefore after exploring all posibilities of getting levy paper and to what extent we can get it—then only we can go to the open market and purchase paper. This necessarily takes sometime and there are certain procodures to be adopted, definitely 80 to 85% of the text books and note books are already distributed. There are certain pit-falls There are no pit-falls but these things are beyond our control, We are not able to do any perspective planning, as far as the printing of note books and text books are concerned—Since the levy paper is not forth coming. Even if the levy paper was forthcoming a few months before i. e. 5 or 6 months, for printing of text books and note books, we could have printed them all in time and supplied them all in time. Nevertheless, because the levy paper has got been forthcoming, these difficulties are arising the State Government has been generous enough to allocate Rs. 1 80 crores and around that figure to see that paper is purchased from the open market and the students are not put to any difficulty. 80 to 85% of the note books and text books have already been supplied. There is a small short fall and definitely we will see that this short fall is met with.

SRI S. JAIPAL REDDY : Sir, with regard to that saying "small short fall"—I may first say that it is not a "small short fall". Secondly, the moment there is an admitted short fall, a psychosis is created which only accentuates the problem further, which is leading to black-markeing of these books and other malpractices. Secondly, with regard to the short supply of paper by Paper Mills in the State, I think we have lot of levears to operate on them. For example, bamboo and other various products are supplied to these paper mills in the State at concessional rates, as we have seen during the question hour. Therefore we should be able to operate such levers to see that they make timely and adequate supply of paper.

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Sir, definitely, we discussed this problem comprehensively and we in fact went to the extent of even threatening the Mills that they should supply paper to us - but the licencing is not with the State Government. The licencing is with the Central Government and therefore the control of the State Government on the Paper Mills is very minimal and to that extent we find it difficult to apply more pressure beyond certain point. Definitely we want to do some perspective planning as far as text books and note books are concerned. What is there in starting a few months earlier rather than starting a few months later ? We will definitely be able to supply everything in time and see that everybody receives it. But it is only not possible because we have to wait for the levy paper. We have to see that the option of not getting levy paper is over and then only we can go to the open market. Because if we go into the open market a few months earlier and purchase the papers - everybody will blame us for not having gone through the option of getting levy paper. They would charge this Government for squandering funds, for buying in the open market, when you can get the paper way of levy. That is why, we cannot take this decision beyond this point. We have to take them in a certain level of time and therefore there has been a short fall and definitely we will see that the short fall is rectified.

SRI M. OMKAR :— Sir, I think the State Government has got 50% of shares in these Mills.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— షార్టునోటీస్ క్వశ్చన్‌కు ఇన్ని సప్లమెంటరీస్ అయితే ఎలా ?

10-30 a.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారు ఈ సంవత్సరం క్రొత్తగా మంత్రి అయివుండి ఈ కారణం చెప్పివుంటే మనం తప్పనిసరిగా అప్రిషియేట్ అయి వుండే వారము. మేముకూడా వారన్నట్లు లెవీ పేపర్ కొనకుండా ఓపన్ మార్కెట్‌లో పేపర్‌కొని ప్రింటుకు యిచ్చివుంటే తప్పనిసరిగా యిందులో కుంభకోణం వుందని అందరూ అని వుండేవారు. గత సంవత్సరం వారు విద్యాశాఖను చేపట్టిన తరువాత రాబోయే సంవత్సరంలో ఆ సంవత్సరం మొదటిలానే పుస్తకాలు ఇస్తామన్నారు. "we will start printing in advance and we will start printing this year, the note-books and text books meant for next year"- He has made this statement. Will the Minister agree with me ?

There was no paper shortage in the State. మరి అలాంటప్పుడు పేపర్ షార్టేజ్ రాష్ట్రంలో లేదు. The Mills are selling it in the open market at the higher rates and they are hesitating to give to the Government at levy price. మన దగ్గర నుంచి కర్ర తీసుకుని మనకు మాత్రం తక్కువ రేటుకు యివ్వడానికి వెనుకాడుతున్నారు. ఓపన్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. దానిని మరి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారా? He was saying that the licencing is with the Central Government, Has the State Government taken this to the notice of the Central Government? Secondly, they can disconnect the electricity when they are not giving us the levy paper in time. Then they can also stop giving even bamboos and other raw-material from the State Government. Will the Minister atleast initiate such proposals now?

SRI P. ANANDAGAJAPATI RAJU :— Sir in the routine manner, we have been always informing the Central Government of the problem we are facing that levy paper should be made available to us early. There have been also several meetings in this regard and our representatives have gone to New Delhi to discuss this matter - but we find that levy paper never comes to us in time and even this year we have to go into the open market and purchase. These are the problems and if we do not go through the option now, we have to pay to the papermills. We have to pay them the money and then only the stock released. But they are not giving us the stock and all these problems are there. Taking into consideration of the fact that the levy paper policy has to be decided by the Central Government and once they decided the levy paper policy, then only our problems of text books and note books can be finally solved. That is the major problem. Inspite of that, the State Government is taking all the necessary steps to see that note books and text books are sent in time and 80 to 85% of the problems have been solved. There is a minor short fall and we will definitely see that the short fall is met with.

SRI S. JAIPAL REDDY :— Sir, is the Minister furnishing comprehensive note to-morrow?

SRI P. ANANDAGAJAPTHI RAJU :— Sir, I cannot say definitely - to-morrow. It has to be typed and cyclostyled but definitely I will see that is placed on the Table of the House in this session as to what books were printed and upto what extent

note books were supplied so far etc., I will furnish those details.

శ్రీ యం. జె. థామస్ చౌదరి :— అధ్యక్షా, ఈ నోట్ బుక్స్ షార్టు ఫాల్ ఎందుకు వస్తుందనేది క్షుణ్ణంగా పరిశీలించాలి. ఈరోజు షార్టు ఫాల్ అంటూనే ఎల్. కె. జి. చదివే వాడికి పది, ఒకటో తరగతి వాడికి యాభై, ఐదవ తరగతివాడికి వంద యిలా నోట్ బుక్సు పెట్టడం అవసరమా, ఈ నోట్ బుక్సులో సంవత్సరాంతానికి సగం మిగిలిపోతూ వుంటాయి, చిత్తు కాగితాల క్రింద అమ్ముడుపోతూ వుంటాయి. ఈ విషయమై ప్రైవేటు స్కూల్సులో, యితర స్కూల్సులో సీలింగ్ ఏదైనా పెడతారా. ఇలా సీలింగ్ పెడితే షార్టేజ్ రానేరాదు. ఈ విషయమై ఒక కమిటీ వేసి, ఒక్కొక్క విద్యార్థికి ఎన్ని నోటుబుక్సు వుండాలి, ఎన్ని అవసరం, ఎన్ని అనవసరం తెలుసుకొని కంట్రోల్ ఏమైనా చేస్తారా ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :— Sir, the Hon'ble Member is spe king about economy drive. Definitely we can even consider that.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఐదవ తరగతి పుస్తకాలు ప్రభుత్వం ప్రింటు చేసింది కాని సప్లయి చేయలేదు. విషయం ఏమంటే ప్రైవేటు వారికి సప్లయి చేయడం వారు మార్కెటులో డబుల్ రేటుకు - అంటే మూడు రూపాయల పుస్తకం ఆరు రూపాయలకు - అమ్ముతున్నారు. మొత్తం నల్గొండ జిల్లాకు ఐదవ తరగతి పుస్తకాలు రాలేదు. నేను ఈ విషయం డైరెక్టరుగారికి ఫోను చేసి చెప్పడం వారు డి. యి. వో. గారికి ఫోను చేసి ప్రైవేటు అమ్మకాలను ఆపించడం జరిగింది. కాని ఎవరు సప్లయి చేశారు, దీనికి కారణాలు ఏమిటి, మంత్రిగారు చెబుతారా, లేక విషయం బియాండ్ కంట్రోలు యేనా ?

SRI P ANANDA GAJAPATHI RAJU :— Sir, as I mentioned earlier, I request the Hon'ble Member to pass on the information to me then I will go into that bnt as far as the information about the distriburion taken place, pertaining to the note books and other particulars, I will furnish the details before this Session. About his particular insidence I will definitely find out if he passes on the information to me.

## MATTERS UNDER RULE 329

### Re-DELAY IN PUBLICATION OF RESULTS OF S. S. C AND INTERMEDIATE EXAMINATIONS HELD IN MARCH 1984

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఆలస్యంగా ప్రకటించడానికి గల స్పష్టమైన కారణాలను ప్రభుత్వం యిప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. నిన్న విద్యాశాఖ మంత్రిగారు పత్రికా విలేఖరుల సమావేశం పెట్టి, కంప్యూటర్‌లో పొరపాట్లు వచ్చాయని, అది ఫెయిల్ అయిందనీ, ఇ. సి. ఐ. యల్. కంప్యూటర్ కాకుండా ప్రయివేటు కంప్యూటర్‌కు ఇవ్వడం అందులో బ్రేక్‌డౌన్ వచ్చినందున ఆలస్యం జరిగిందనీ, వీటిని రెక్టిఫై చేసి ఒక వారం రోజులలో ఫలితాలను అందిస్తామని చెప్పడం, పత్రికలలో రావడం జరిగింది. నిన్న పేపర్ చూస్తే ఒక ప్రభుత్వ అధికార ప్రతినిధి కంప్యూటర్ లోపం ఏమీ లేదు. పొరబాటు జరుగలేదు. దీని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అని చెప్పినట్లు వచ్చింది. ప్రభుత్వంవారే ఈ కంప్యూటర్స్ చెడిపోయాయా, కరెక్టుగా వస్తున్నాయా అని ఒక కన్‌క్లూజన్‌కి రాకముందే అనవసరంగా పత్రికలకు చెప్పి వేలాది మంది విద్యార్థుల, తల్లిదండ్రుల మనసులలో ఆందోళన, అపనమ్మకం ఏర్పడే విధంగా వాతావరణం కల్పించినందుకు ప్రభుత్వం సంజాయిషీ చెప్పవలసిన అవసరం వుంది. ఈ చిన్నవయస్సులో విద్యార్థులు పొరపాటున పేపర్ ప్రింటులో తప్పు జరిగినా ఆ క్షణంలో అఘాయిత్యానికి పాల్పడే సంగతి, ఇంటర్ మీడియట్ రిజల్ట్సు ప్రకటించినపుడు ఐదు లేక ఆరు మంది విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భంలో చూశాము. తరువాత వారు పాసు కావడం, ఈ విషయమై శాసనసభలో గందరగోళం జరగడం మనము చూశాము. ఆ తరువాత ఇంటర్‌మీడియేట్ బోర్డును స్ట్రీమ్‌లైజ్ చేస్తున్నాము అని ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు ఈ పదవ తరగతి రిజల్ట్సు ఈ విధంగా ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం పోయినసారి సకాలంలో పరీక్షలు పెడతామనీ, సకాలంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామనీ హామీ ఇవ్వడం, మేముకూడా ప్రభుత్వానికి సహకరిస్తామని కాపీ కొట్టేవారిని, తప్పు పనులు చేసేవారిని సపోర్టు చేయడం జరగదని చెప్పడం జరిగింది. There is no incidence where in the members have encouraged copying. In this House also we have given our moral support to the Government మరి సకాలంలో పరీక్షలు జరిగినప్పటికీ ఫలితాలు సకాలంలో రాకపోవడానికి కారణాలు ఏమిటో మంత్రిగారు అధికార పూర్వకంగా ఇప్పుడైనా వివరించాలి. రెండవది కేంద్ర ప్రభుత్వం యొక్క రాష్ట్రప్రభుత్వ పోలీస్‌శాఖయొక్క కంప్యూటర్లు వుండగా ప్రయివేటు కంప్యూటర్సుకు ఆర్డరు ప్రొడ్యూస్ చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

జనరల్ కొటేషన్స్ కాల్ ఫర్ చేశారా, కాల్ ఫర్ చేస్తే కంప్యూటర్ ఏజన్సీ వాళ్లు ఎంత రేటుకు చేస్తామని ముందుకు వచ్చారు. టెండర్ సిస్టమ్ద్వారా చేశారా? పత్రికలద్వారా ప్రకటన చేశారా, లేక రెప్యూటెడ్ ఫరమ్స్ద్వారా కాల్ ఫర్ చేసి ఈ విధంగా చేశారా, ఈ విషయాలన్నీ మంత్రిగారు సభకు తెలియజేయవలసిన అవసరం వుంది. ఈ రిజల్ట్సులో ఏ పొరపాటు జరుగలేదు అని మంత్రిగారికి విశ్వాసం వుందా, బైట కన్ఫ్యూజన్ వుంది కాబట్టి "అయ్యా ఈ పొరపాట్లు జరిగాయనో, ఏ పొరపాటు జరగ లేదనో" మంత్రిగారు చెబితే బైట ప్రశాంతత ఏర్పడే అవకాశం వుంది. వారికి ఆత్మవిశ్వాసం వుంటే ఆ విషయం ప్రకటన చేయండని వారిని కోరుతున్నాను. ఈ కంప్యూటర్ 94 పెర్సెంట్ పేపర్ అన్ని కొన్ని పత్రికలలో, 94 పెర్సెంట్ పెర్సన్ అని కొన్ని పత్రికలలో వచ్చింది. కొద్దిమందికి అధికలాభం కట్టబెట్టటానికి కుంభకోణం జరిగిందని కొన్ని పత్రికలలో వచ్చింది. ఇది ఎంతవరకు వాస్తవం? ఈ విషయంలో లోటుపాట్లను విచారించడానికి విచారణ జరిపిస్తామని మంత్రిగారు ప్రకటన చేశారు. ఎడిషనల్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్సు ఎంక్వయిరీ కండక్టు చేస్తారని చెప్పినట్లు పత్రికలో వచ్చింది. సెక్రటరీ స్థాయిలో జరిగిన నిర్ణయాన్ని విచారించమని కమీషనర్ను చెప్పడం అన్యాయం, హాస్యాస్పదం. విద్యాశాఖకు సంబంధించని అధికారులచేత ఈ విషయంమీద సమగ్రమైన దర్యాప్తు చేయించవలసిన అవసరం వుంది. ఈ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని నేను అడుగుతున్నాను. స్కూల్సును ఆరవ తారీఖున తెరిచారు. పాలిటెక్నిక్ ఎగ్జామ్స్ రిజల్ట్సు రాకముందే ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ, టెక్నికల్ ఎడ్యుకేషన్కానీ, రెగ్యులర్ ఎడ్యుకేషన్ కానీ, ఒకే మంత్రిగారి అధ్వర్యంలో వుంది. కో ఆర్డినేషన్ పెట్టుకొనికూడా రిజల్ట్సు రాకముందే షెడ్యూలు ఎనౌన్స్ చేయడం పొరపాటు కాదా, ఎందుకు అలా జరిగిందని అడుగుతున్నాను. దీని గురించి సంజాయిషి యిచ్చి ప్రభుత్వం వీరికి కూడా అవకాశం కల్పించవలసిన అవసరం వుంది. ఇక మూడవది ఏజన్సీ ఫిక్స్ చేసే విషయంలో జరిగే అవకతవకలపైన బుద్ధిపూర్వకంగా జరిగే అవకతవకలపైన విద్యాశాఖకు సంబంధించిన సీనియర్ అధికారి చేత మొత్తం దర్యాప్తు చేయించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగావుందా అని అడుగుతున్నాను.

శ్రీ యన్ రాఘవరెడ్డి :— అధ్యక్షా, మూడు నాలుగు సంవత్సరాలుగా ఈ విషయం ప్రహసనంగా తయారయింది. వారు చేసిన తప్పులే తిరిగి చేయడం, చేసిన వాగ్దానాలే చేయడం, మేము అడిగిందే మళ్ళీ అడగడం, వచ్చే సంవత్సరం చక్కగా చేస్తామని వారు చెప్పడం మళ్ళీ ఎప్పటిలాగే జరగడం వస్తూ వుంది. గత సంవత్సరం క్రొత్త ప్రభుత్వం రావడంవలన కొంత యింప్రూవ్ అయింది. మేము

కాంగ్రెసు సంప్రదాయంలోకి వెళ్ళిపోవడం, వాళ్ళు కాంగ్రెస్ కంటే రెండు ఆకులు ఎక్కువే చదివామని నిరూపించుకొనడం జరిగింది. అధికారులమీద వదిలిపెట్టడం వలన యిలా జరిగిందా, మంత్రులు బాధ్యత తీసుకోకపోవడం వలన యిలా జరిగిందా, మొత్తానికి ఏదో జరిగింది. అది లక్షల మందికి ప్రాణసంకటంగా పరిణమించినట్లు కనబడుతోంది. ఈ చిన్నారుల భవిష్యత్తులలో ఆడుకునే పని ప్రభుత్వం ఎందుకు చేస్తుందో చెప్పవలసి వుంటుంది. మంత్రిగారు ఎమోషన్‌లోనికి వెళ్ళిపోతున్నానని అంటున్నారు. యింతమంది భవిష్యత్తు ఏమైపోతుందో ఆలోచించండి. ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు చదువుకొనేందుకు పోయేవారు వున్నారు. అక్కడ వారికి సీటు దొరకదు. యిక్కడ కొన్నిచోట్ల సీట్లు అయిపోతున్నాయి. ఒక దానికి మరో దానికి సంబంధంలేని పరిస్థితిని సృష్టిస్తున్నారు. తప్పులు జరుగలేదని చెప్పటానికి మంత్రిగారికి అస్కారం లేదు. ప్రయివేటు వారికి ఎందుకు ఇవ్వడం జరిగింది. ప్రయివేటు వారికి యిస్తే ఈ ప్రభుత్వ రంగంలో ఎవరినయినా అడిగారా, "ఇ. సి ఐ. యల్. ను అడిగాము, అడిగితే కాదన్నారు" అన్నారు. ఎట్లా కాదన్నారు. ముందు దానితో మాట్లాడాలికదా. యిది చాలా ముఖ్యమయినపని. కొన్ని లక్షలమంది భవిష్యత్తు దీనితో ముడిపడివుంది. అందుకని మీరు ముందుగానే మాట్లాడి వుంచవలసింది. ఏదీ లేదు. ఒక ప్రయివేటు కంపెనీకి యిచ్చారు. ఆ ప్రయివేటు కంపెనీకి కంప్యూటర్లు వున్నాయా, లేదా, నాకు సరిగ్గా తెలీదు. ఇదీ కార్యక్రమం అని ముందుగా పెట్టుకోవాలి. అదీ లేదు.

సక్రమముగా వుందీ, చెడిపోయిందీ తెలియదు. కాని యిచ్చాము. వారికి మెషిన్ వుందా లేదా చూడకుండా వారికివ్వడం ఎందుకు ? మంత్రిగారు తాను బాధ్యత వహిస్తున్నాను అన్నారు. వారు వహించిన బాధ్యత ఏమిటి ? అయితే ఆలస్యమైనందుకు రాజీనామా యివ్వండి. మీరు వహించిన బాధ్యత ఏమిటి ? మా ఆఫీసర్లను ఏమీ అనకండి, నన్ను తిట్టండి అనా ? ఆ బాధ్యత ఏమిటి ? ఎంతో మంది ఆందోళన పడుతున్న విషయంలో వారు చేసుకొన్న ప్రాయశ్చిత్తము ఏమిటి ? భవిష్యత్తులో అయినా పిల్లల భవిష్యత్తుతో ఆటలాడకుండా దీనికి కారకులైన అధికారులను బయటకు పంపించాలి. వారికి విద్యాశాఖను నడిపించడం చేతకాదని తేలిపోయింది. సకాలములో పుస్తకాలు అందవు. సక్రమముగా రిజల్ట్సు ప్రకటించలేరు. అలాంటి అధికారులు ఈ డిపార్టుమెంటును నడిపించలేరు కనుక వారిని బయటకు పంపించండి. లేకపోతే మీరు ఐనా బయటకు పోవాలి. ఏవిధంగా సరిదిద్దుతారో చూడండి. ప్రజలు పడే ఆవేదనను మాటలలో చెబితే సరిపోదు. ప్రజలు తిడుతున్న తిట్లు మీరికి అర్థముకావు. పేదవారు ఒక సంవత్సరం చదివించుకోవాలంటే వారి పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచించండి. ఇంటర్మీడియట్‌లో రిజల్ట్సు 30

పర్సంటుకంటె లేదు. 70 పర్సంటును బయటకు పంపించే పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఈ పరిస్థితులన్నిటిని సరిదిద్ద వలసిన అవసరం ఎంతైనా వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— 10వ క్లాస్ పిల్లలు 4 1/2 లక్షలు, ఇంటర్ మీడియట్ పిల్లలు 4 1/2 లక్షలు, మొత్తము 9 లక్షల పిల్లలకు సంబంధించిన వ్యవహారము యిది. పరీక్ష జరిగిన చివరి రోజునుంచి 45 రోజులలో ఫలితాలు ఇవ్వాలి. ఎస్. ఎస్. సి. 30 మార్చితో ఐనవి. ఇంటర్ పరీక్షలు 13 ఏప్రిల్ నాటికి అయిపోయినవి. కోడింగ్ అంతా 11వ తేదీ నాటికి ఐపోయింది. జరిగిన ఆలస్యమంతా తరువాతే జరిగింది. 15-4-1984 లోపల రిజల్ట్సు రావాలి. ఆలస్యము ఎందుకు అయినది ? మ్యాన్ పవర్‌తో చేస్తే ఆలస్యం జరుగుతోంది, అవినీతి జరుగుతోంది అని కంప్యూటర్‌కి యిచ్చాము. కంప్యూటర్‌వల్ల ఇప్పుడు అవినీతి ఎక్కువ ఐంది. ఇ. సి. ఐ. ఎల్. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీవారికి కంప్యూటర్స్ వున్నాయి. ఇదివరకు వారికిస్తే చాల సాఫీగా వచ్చాయి. కాని ఇప్పుడు ప్రైవేటువారికి ఇవ్వడం జరిగింది. కుంభకోణము ఇక్కడనుంచి స్టార్టు ఐంది. ఎంతోమంది సకాలములో అందించినవారు వుండగా వారిని కాదని ప్రైవేటు వారికి ఇచ్చారు. ఎక్స్ ఐ. జి. పి. నారాయణరావుగారి కంపెనీకి ఇచ్చినట్లు పత్రికలలో వచ్చింది. ఆ కంపెనీ కంప్యూటర్లకు కెపాసిటీ వుండా లేదా అని ఆలోచించి ఇచ్చారా, లేకుండా ఇచ్చారా ? ఆలోచించి ఇస్తే ఫలితాలు సకాలములోనే వచ్చేవి. కెపాసిటీ లేకుండా ఆయన కంపెనీకి ఇచ్చారనేది అర్థమవుతున్నది. ఎవరిచ్చారనేది ఇప్పుడున్న సమస్య. దీనికి సెక్రటరీ మూర్తిగారిది లోపమని, పెంచలయ్యగారిది లోపమని పేపర్సులో వచ్చింది. "నాకు సంబంధం లేదు, నేను సెలవులో వున్నాను అని మూర్తిగారు స్టేటుమెంటు ఇచ్చారు. అట్లాగే పెంచలయ్యగారు స్టేట్మెంట్లు ఇచ్చారు. దీనికి ఎవరిదిబాధ్యత అంటే అంతా శ్రీవైష్ణవులే గంపెడురొయ్యలు ఏమైనట్లు అన్నట్లుగా వుంది. వారికి బాధ్యతలేదని అంటున్నారు. దీనికి బాధ్యత ఎవరిది ? బాధ్యతను తేల్చాలి. ప్రతి స్టూడెంటుకు కంప్యూటరైజేషన్‌కు 94 పైసలు చొప్పున ఇస్తున్నామని మంత్రిగారు అంగీకరించారు. స్టూడెంటుకు 190 పైసలు ఇస్తున్నట్లు మాకు తెలుస్తున్నది. మాగ్నిట్యూడ్ ఆఫ్ ది ప్రాబ్లమ్ అర్థమవుతోంది. 9 లక్షల పిల్లలు. ఇంత ఖర్చుకేసినా ఇంత ఆలస్యము జరుగుతూ వుంటే పిల్లల భవిష్యత్తు ఏమికావాలి ? కారకులు ఎవరైనాకాని సరియైన జాగ్రత్త సకాలములో తీసుకొనలేదేమో అనిపిస్తోంది. 15-4-84 నాటికి రావలసిన ఫలితాలు ఆలస్యమైనది. లోపము ఎక్కడవుంది ? విశాలాంధ్రలో ఎడిటోరియల్ వచ్చేవరకు ఎవరూ పట్టించుకొనలేదు. పిల్లలు స్ట్రయిక్సుచేసి, గేట్సు పట్టుకొని ఆందోళనచేస్తే అప్పుడు నేత్రము తెరచినట్లు

ఐంది. 10 రోజులలో ఫలితాలు వస్తాయనుకొన్నది వారం రోజులలో వచ్చాయి. ఈ చర్య ఒక నెల ముందె తీసుకొనివుంటే ఈ సమస్య వచ్చేదికాదు. ఒకసారి మాది తప్పుకాదు, కంప్యూటర్ తప్పు అన్నారు కంప్యూటర్‌కు సరిగా కరెంటు సప్లయి కాకపోవడంవల్ల తప్పు అయింది అన్నారు. తరువాత యాంత్రికలోపము కాదు, కొన్ని కారణాలవల్ల లోపము జరిగింది అన్నారు. అసలు ఎక్కడ వుంది లోపము? వీటన్నింటి వెనుక అదృశ్య హస్తము వుంది. లక్షల కుంభకోణము జరుగుతోంది. దీనిని విచారణ చేయించడానికి మంత్రిగారు అంగీకరించారు. క్షుణ్ణంగా విచారించవలసిన అవసరం వుంది. ఇకముందైనా ఇట్లాంటివి జరగకుండా చూడవలసి వుంటుంది. ఎవరికో లక్షల రూపాయలు యిచ్చేబదులు మనమే గవర్నమెంటు తరపున కంప్యూటర్ తీసుకొని చేస్తే బాగుంటుందేమో అనే సూచన వచ్చింది. ఎట్లా చేస్తే బాగుంటుందనేది ఆలోచించి పిల్లల జీవితాలతో చెలగాటమాడకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటముగా తయారైనాయి పరీక్షలు. లక్షల విద్యార్థులు, వారి తలిదండ్రులకు ఆందోళన కల్గించే పరిస్థితి యిది. ఇతర గౌరవసభ్యులు చెప్పిన విషయాల వివరాలలోకి పోవడంలేదు. నష్టము ఎంత తీవ్రముగా జరిగిందంటే అప్పుడే బి. టెక్., పాలిటెక్నిక్ ఎంట్రన్సు పరీక్షలయిపోయినవి. ఇతర రాష్ట్రాలలో సీట్సు సంపాదించుకొనే అవకాశం లేదు. ఈవిధమైన నష్టము కలుగుతున్న కారణముచేత వాటిల్లో అడ్మిషన్స్‌కి డేట్సు ఎక్స్‌టెండు చేయవలసిన బాధ్యత మంత్రిగారిపైన వుంది. ఆవిధంగా అయినా జరిగిన నష్టమును కొంతవరకు పూడ్చవచ్చు. చివరి సమయములో చేసిన ప్రయత్నముతో ప్రకటించిన ఫలితాలు కరెక్టేనా? ఫెయిల్ అయిన వారు నిజముగా ఫెయిల్ అయినారా? ఒకసారి ఫెయిల్ అయినారని ప్రకటించాం కాబట్టి వారిగురించి ఆలోచించే అవసరము లేదనుకొంటే ప్రమాదము వుంటుంది. వాటిని రివాల్యుయేషనో ఏదో చేయించవలసి వుంటుంది. హడావుడిగా చేసిన పొరపాటుకు పిల్లలు బలి కాకుండా చూడాలి. ఈ కుంభకోణానికి కారణాలు రెండు. 1. ప్రైవేటు వ్యక్తులు కొంతమందికి లాభము యివ్వాలనే ఉద్దేశ్యముతో చేసినపని. బాధ్యతగల స్థానములో వున్నవారు బాధ్యతారహితముగా వ్యవహరించడం మరొక కారణం. 35 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం పరిశుద్ధమైన పరిపాలన అందిస్తుందని ఆశిస్తున్నాం. కాని కాంగ్రెసుకంటె అధ్వాన్న పరిస్థితిఏర్పడడం అంటే తేలికగా అంచనా వేసుకొనడం వల్ల నష్టమవుతుంది. తేలికగా అంచనా వేసుకో వద్దు.

11-00 a.m.

అధ్యక్షా, మరొక విషయం, దీనికి ఎవరి బాధ్యత అన్నపుడు అధికారుల పేర్లు పత్రికా సమావేశంలో రావడం జరిగింది. ఏ ఒక్క అధికారిని కాని సమర్థించడం నా వుద్దేశ్యం కాదు. మంత్రుల సమక్షంలో ఏ అధికారి పేరు చెప్పాలన్నా తగిన విచారణ జరిపి, ఆధారాలు వుంచేనే చెప్పడం మంచిది. మంత్రుల సమక్షంలో అధికారి పేరు చెప్పినప్పుడు అది మంత్రుల ఆమోదంతో చెప్పినట్లుగా నిర్ధారణ అవుతుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగంలో తీవ్రమైన సంక్షోభం వచ్చింది. నీతిపరులు, అవనీతిపరులు, మంచివారు, చెడ్డవారు అందరినీ ఒకే త్రాటికి కట్టడం వలన వుత్సాహంతో పనిచేసేవారు పనిచేయలేని గందరగోళ పరిస్థితిలో వున్నారు. ఇతి చేతులారా చేసుకున్నదనండి, కర్మ అనండి, ఇది పునరావృతం కావడం మంచిదికాదు. కె. ఎన్. ఆర్. మూర్తిగారు బహిరంగంగా ప్రెస్‌కు అందజేసిన స్టేట్‌మెంటులో అనేక విషయాలు తెలిపారు. వాటిని సమగ్రంగా విచారణ జరిపించండి. దేనిమీదనయినా విచారణకు సిద్ధం అని ఆయన అంటున్నారు. నా దగ్గరవున్న స్టేటుమెంటు మీ ద్వారా మంత్రిగారికి అందజేస్తున్నాను. చేయబోయే విచారణ నామ్‌కేవాస్తే అయితే ప్రయోజనం వుండదు. ఏ విధంగా విచారణ జరుప బోతున్నారో తెలియజేయండి. తప్పు చేయని అధికారులపై నేరారోపణ లేకుండా వుండాలి. రిజల్ట్సు ప్రకటించారు. మార్క్సు మెమో క్రింద స్థాయివరకూ ఎప్పుడు పంపుతారు? వెంటనే మార్కులను పిల్లలకు అందేటట్లు చూడండి. రికౌంటింగ్ కోరితే అది వెంటనే జరగాలి. గత సంవత్సరం చాలా అవస్థలు పడ్డారు. ఈ సంవత్సరం అలాంటి పరిస్థితి రాకుండా రోజులలోనే అన్నీ పూర్తయేటట్లు చర్యలు తీసుకోవాలని, ఈ విషయాల్లో ప్రభుత్వం క్విక్‌గా మూవ్ కావాలని కోరుతున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఒక మచ్చు తునక. లక్షలాది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన సమస్యను ఈ ప్రభుత్వం చాలా తేలికగా తీసుకున్నదని స్పష్టమవుతున్నది. కంప్యూటరైజేషన్ సిస్టమ్‌లో ఎటువంటి యిబ్బందులు వస్తాయో ముందు ఆలోచించకుండా ప్రభుత్వ సంస్థకు కాకుండా ప్రయివేటు సంస్థకు ఇచ్చి చేయించడం వలన దీని వెనుక ఎంత గూడుపుఠాణి, ఎంత స్వార్థం వున్నదో అర్థం అవుతున్నది. ఈనాడు ఎస్. ఎస్. సి. ఇంటర్‌మీడియట్ రిజల్ట్సులో జరిగిన ఆలస్యం వలన విద్యార్థులలో నిరాశ, నిస్పృహ కలిగింది. కంప్యూటరైజేషన్ వలన ఫస్ట్‌క్లాస్ వచ్చిన వారికి సున్న మార్కులు వచ్చినట్లు, సున్న మార్కులు వచ్చిన వారికి ఫస్టుక్లాసులో పాస్ అయినట్లుగా తేలిపే అవకాశం వుంది. పరీక్షలు స్ట్రిక్టుగా నడుపుతాము. కాపీలు అరికడతాము అని చెప్ప వచ్చు, వాటిని సాధించామని తృప్తిపడవచ్చు. కాని రిజల్ట్సును సకాలంలో సక్ర

వంగా ప్రకటించవలసిన బాధ్యతకూడా ప్రభుత్వం మీద వుంది. ఈనాడు రిజల్ట్సు చూచుకుంటే నిజంగా పాస్ అయ్యామా అనేఅనుమానం విద్యార్థులలో కలుగుతున్నది. బాగావ్రాసినవారు తప్పడం, ఏమీ వ్రాయనివారు పాస్ కావడం జరిగివుండవచ్చు. దానికి కారణభూతులయిన అధికారులపై దర్యాప్తు జరిపి సత్వరం చర్యలు తీసుకోవాలి. ఒక అధికారిని సమర్థించాలని కాని, అధికారిని ద్వేషించాలి అని కాని నా వుద్దేశ్యకాదు. కాని 23వ తేదీ ఈనాడు దినపత్రిక, 24వ తేది ఆంధ్రభూమి దినపత్రిక చూస్తే అందులో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు సెక్రటరి కె. ఎన్. ఆర్. మూర్తి కొల్యూడ్ అయినట్లు వ్రాయడం జరిగింది. ఆయన డిసెంబరు 15 వ తేదీననే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు సెక్రటరి పదవి నుండి రిలీవ్ అయినట్లు తెలిపారు. ఔండర్స్ జనవరి 19వ తేదీ ఫైనలైజ్ చేశారు. అటువంటప్పుడు ఒక ఆఫీసర్ రిలీవ్ అయిన తరువాత కూడా అతనిపై అనవసర ఆరోపణలు చేసి అపఖ్యాతిపాలు చేయడానికి అవకాశం ఇస్తే సిన్సియర్‌గా పనిచేసే ఆఫీసర్లు ఎలా పని చేయగలరోకూడా ఆలోచించాలి.

కంప్యూటర్ వలన తప్పులు దొర్లి మా అబ్బాయి పాస్ కాలేదు అని తల్లి దండ్రులు బాధపడకుండా చూడాలి. ఇక ముందు ఇటువంటి తప్పులు జరుగకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో, ఇందుకు బాధ్యులయినవారిపై ఏమి చర్యలు తీసుకుంటుందో మంత్రిగారు తెలపాలి. అట్లాగే రీకౌంటింగు కూడా సత్వరమే జరగటానికి ఏర్పాట్లు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుని మన రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు సక్రమంగా వున్నాయనే విశ్వాసాన్ని ప్రజలలో కలిగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Speaker in the Chair)

11-00 a.m.

SRI S. JAIPAL REDDY :— Sir, it is an excellent illustration of one thing being a scandal and a muddle—stinking scandal and murky muddle. As has been pointed by others, it is necessary to know as to why this particular job was entrusted to a private Computer Company. Why a reputed Central Public Undertaking like E. C. I. L. could not be thought of. What prompted that undertaking to say 'no' to the offer of the Government. All these facts need to be looked into at the highest level. If the Commissioner for Examinations was asked to look into it ......... I do not want to cast a reflection on the Commissioner ... but in view of the magnitude of the question, I think a very high ranking person has to be asked to look into it. Dharma Mahamatra should be asked to enquire into it.

Casting reflections on a senior officer like Sri K. S. R Murthy whom I know is an officer of an outstanding integrity, commitment As has been pointed out he was relieved on 15th December, 1983. This agreement was entered into on 19-1-84 - that means, five weeks after his being relieved of the office. Anyway I am not holding brief for anybody. There is a terrible need for a high power enquiry. Such enquiry must be ordered. There is loss of confidence suffered by this Government in this respect. The student's confidence in the system that is being run by the Government both in regard to education, examinations has been completely shattered. So, the Minister has to do something to rebuild and restore the position. Lastly, in regard to the question of revaluation, I think that question should not arise Computer service was commissioned only for the purpose of tabulation. Anybody can ask for recounting. The delay that occurred is not really extraordinary, but the sensation that accompained the failure in this regard has aroused many apprehensions. So, there is a need to allay apprehensions.

SRI A. MADAN MOHAN :— The situation which has arisen out of the sensational news item that appeared in one of the dailies is really causing anxiety in the minds of the parents as well as the students. It is in fact a matter of real concern for such of those who look to the future generation with a sense of optimism. Such news items play with the lives of the younger generation. If it is going to be a fact. naturally Government must squarely take up the responsibility on its shoulders and has to not only punish such of those who are responsible after they are pinned down that they are the persons responsible but also take other measures. At the same time, the Government owes a public apology for this mistake or negligence. As a person belonging to a responsible party in opposition, I would restrain myself to the facts. I have known or enquired into the whole episode, It is not the nature of my party or myself to unnecessarily hurl stones against the Government or the officers where it does not bear the truth. After due enquiries and going further deeper into the whole situation, except this news item which really caused sensationalism in the public mind, the truth seems to be otherwise If anybody from my point of view could be more guilty of this, it could be the management of a particular daily which has really published this news item Little do we realise in our haste and emotion and we let lose such of those culprits and mischievous elements in the society and unnecessarily try to pass on the buck only to shield a particular person or a particular management so that the public attention could be diverted

towards innocent people like Mr K S.R. Murthy. Mr K.S R. Murthy is known for his proven integrity. We have been watching him. There are very good bureaucrats who really have integrity. As far as Mr. Murthy is concerned he is a man of integrity. They have issued this news item in the daily. Mr. Murthy was not even the Commissioner at the time when it is talked about. I will have to say a word of caution. This is the paper, this is the management which always has thrived on the sensationalism. It has played with the careers of many persons not only belonging to the political life but people in the bureaucracy. They are now making the bureaucracy a scape-goat. Little do we realise the consequences and without realising, without knowing the facts they are writing just because they have the opportunity to write. These matters have to be taken into consideration not only by the Government but even by responsible opposition. That is what I said in that context that I belong to a responsible party. I have the burden of responsibility, I do share the concern and anxiety of the parents. It is not a small thing. Who is the culprit and where is the cause ? This has to be looked into. Mr. Murthy was not the Commissioner. In fact he left that particular post from 15th December, 1983 and tender seems to have been cleared on 19th of January 1984 I will also come to the consideration that exchanged hands. The whole transaction seems only above Rs 4 1/2 lakhs. Newspaper have liberty to write that it has exchanged Rs. 5 lakhs. I want the so-called management and the so-called officers to explain. How can we realise ? We have a sense of responsibility to really reform the society and to wipe the society of such rumours. That is why I want justice in the whole question These are the facts I have known. Subject to correction, the education Minister or the Government can correct me when I say certain things Please try to locate the person who is responsible, who has caused this flutter and rumour, who has contributed to this sensationalism and thereby causing anxiety in the minds of the younger generation of the parents. This is the right approach and probably Govt. would do well in trying not to shield such culprits and blacksheep but really catch the real culprits and put them before the public stating that these are the persons who are responsible for such type of rumours and scandals, Nobody would like these things These are the facts which I have come to know. The Govt. has to make sure. This matter has come before the public eye. You will have to reassure the students as well as the parents that nothing untoware will take place and if there is any suspicion in their minds the Govt. should be ready to allay their fears and give ample opportunity to them and see the students are

satisfied about the approach of the Govt. and about the correctness of the results, This aspect has to be borne in mind by the Government Mi. Venkataratnam who is close to the Govt. and the administration should have known by now that the computer does not value answers. It is a manual valuation. This is the information that I have. Let the Minister tell. I would urge upon the education minister that he has got to take care to allay the fears of the students and police, punish the persons who are responsible and see that sensationalism is not spread in the society. This is not going to do good to the society either for the present or for the future.

శ్రీ ఎం. ఎం. జె. థామస్ చౌదరి:— ఇప్పుడు యీ రిజల్ట్స్ వచ్చిన తరువాత తల్లిదండ్రులలో ఉండే భయాందోళనలు మనందరికీ తెలిసిన విషయమే. ఈ కంప్యూటర్‌లో కొన్ని అవకతవకలు జరిగినాయని, దానిలో మార్కుల్సవల్ల యెంతోమంది విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వెలిబుచ్చడం సహజంగా జరుగుతుంది. ఇంతకుముందు యీ రిజల్ట్స్ సామాన్యంగా యే అనుమానాలకు, అవకతవకలకు అవకాశం లేకుండా వచ్చినాయి. ఇప్పుడు దీనిలో థర్డు క్లాసులో పాస్ అవుతాము అనుకునేవారు ఫస్టు క్లాస్‌లో పాస్ అయినారు. ఫస్టు క్లాసులో పాస్ అవుతాము అనుకొనే వారు థర్డు క్లాసులో పాస్ అయినారు. ఈనాడు విద్యార్థులలో ఒక విధమైన భావం చోటు చేసుకున్నది. అది యేమిటంటే కాంగ్రెసు గవర్నమెంటు టైములో కనీసం థర్డు క్లాస్‌లో ఉండేవారము కాపీ కొట్టి ఫస్టు క్లాస్‌లో పాస్ అయ్యేవారము అనే నమ్మకం వుండేది. కాని యీ రోజులలో మా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత యిన్‌టైములో పరీక్షలు నిర్వహించి, యిన్‌టైములో కరక్షన్ చేసి టేబులేషను చేసి మార్కులు కూడా యివ్వడం జరిగింది. ఒకవేళ ఇది ఒక చిన్న పొరపాటు అయినా, విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో ఆందోళనకరంగా ఉండే విషయాలు ఉన్నప్పుడు వాటిని కరక్టుగా ఎంక్వయిరీ చేయించి, యే ఆఫీసరు బాధ్యులో, యీ అవకతవకలకు యెవరు యెందుకు పాల్పడినారో పరిశీలించి తక్షణం చర్య తీసుకుంటే విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో ఉండే అనుమానం పోగొట్టి ఒక విధమైన నమ్మకం కలిగించడానికి అవకాశం వుంటుంది. మన ఎడ్యుకేషన్ మినిష్టరుగారి ఆధ్వర్యంలో అటువంటు అవకతవకలు జరగవు అనే నమ్మకం వుంది. ఆటువంటి అవకతవకలు జరగడానికి అవకాశం లేదని నమ్మకం ఉందని గట్టిగా చెబుతున్నాను. అటువంటి అవకతవకలు లేనప్పుడు మినిష్టరుగారు ఎంక్వయిరీ చేయించి దానిని సభముందు ఉంచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శంకరరావు :— మొన్న 23వ తేదీన ఈనాడు పేపర్లో, తర్వాత న్యూస్‌టైమ్‌లో వచ్చిన విషయాలపై కొన్ని వాస్తవాలు ఎడ్యుకేషను మినిస్టరుగారి దృష్టికి తమద్వారా తీసుకురాదలచుకున్నాను. Mr. K. S. R. Murthy, was relieved on 15th December, 1983 and the tendars were finalised on 18th January, 1984. The procedure is that the Joint Commissioner and Commissioner for Examinations, the Secretary, Education Department and the Minister for Education and the Secretary, Finance Department and Finance Minister have to finalise the tenders. When Mr. K. S. R. Murthy was holding the charge, the deal was not finalised When he was the Secretary, Education, private people have also come and given tenders in regard to computers and the then Secretary, Education, Mr. K. S. R. Murthy, wrote in the file also that the department should buy computers from E. C I. L. only. So, I request the Hon'ble Minister for Education kindly to keep all the concerned correspondence before the House in connection with this deal,

శ్రీ ఎం. కిషన్‌రావు :— అధ్యక్షా, యూ ఎస్. ఎస్. సి. యింటర్మీడియట్ పరీక్ష ఫలితాలు గురించి యే ఆందోళన అయితే జరుగుతుందో. వాస్తవంలో ప్రభుత్వ పక్షంలో ఉన్నా. యెక్కడ ఉన్నా, యిటువంటి ఆందోళన జరిగినప్పుడు దీనిని తీవ్రంగా తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మరి ఫలితాలు వచ్చినాయో రాలేదో కాని యిప్పుడే వందలాది విద్యార్థులు రావడం, రిప్రజంట్ చేయడం జరిగింది. దీనిలో ఫలితాలు చూస్తే, 38 పర్సంటు వరకు పాస్ అయినట్లు తేలిపోయింది. ఒకవేళ యీ పేపర్లో వచ్చిన వార్తలు యెంతవరకు నిజమో, అబద్ధమో కాని; ఆ వార్తలను చూచిన తర్వాత విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు యెక్కడలేని ఆందోళన కలిగింది. ఎందుచేతనంటే యెవరయితే ఫస్టు క్లాస్‌లో పాస్ అవుతామని అనుకున్నారో వారు ఫెయిల్ కావడం జరిగింది. ఎవరు చక్కగా పరీక్ష వ్రాసినారో వారి నంబరు పేపర్లో లేకపోవడం వారికి అర్థం కాని పరిస్థితిగా ఉంది. నగరంలో ఉండే శాసన సభ్యుని కాబట్టి నేను చెప్పడం జరుగుతున్నది. కనుక న్యాయం జరగలేదనే ఆందోళన ఏదైతే విద్యార్థులలో ఉందో దానిని దూరం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందనేది మంత్రిగారు గుర్తించాలి. యువకుడు తాను జీవితంలో యేదో కావాలని ఆశించేటటువంటి మెట్టు యేదయితే వుందో, దీనికి న్యాయం జరగలేదని అంటే వారి జీవితంలో చాలా కష్టపడతారనేది గుర్తించి దీనికి యేమి చేయాలని విచారణ చేసినప్పుడు, దీనికి 2, 3 సలహాలు యివ్వదలచుకున్నాను. అవి యెంత

వరకు సరియైనవి అనేది ఆలోచించాలి. దీనికి రివేల్యుయేషన్, రీకౌంటింగు కావాలని యెవరయితే అంటున్నారో, దానిని వారం రోజులలో పూర్తి చేసేటటువంటి వ్యవస్థను యేర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈనాడు 35 పర్సెంటు కాని 38 పర్సెంటు యేదైతే ఫలితాలు వచ్చినాయో దీనికి కొన్ని గ్రేస్ మార్కులు ఎనౌన్స్ చేస్తే, విద్యార్థులలో ఉండే ఆందోళన తొలగిపోతుంది. ఈ కంప్యూటర్ పద్ధతి కాని, యే పద్ధతి అయినా కాని అనుకోకుండా పొరబాటు జరిగిందని పేపర్లో రాగానే దీనివల్ల ఒకవిధమైన వాతావరణం యేర్పడింది. మరి లంచగొండితనం నిర్మూలించాలని మనము విప్లవం తలబెట్టినామో దీనికి వ్యతిరేకంగా యిక్కడ లక్షల కొలది రూపాయలు మార్పిడి జరగడం యీ పరిస్థితి యేర్పడిందని అంటే ప్రభుత్వం దీనిని తీవ్రమైన సమస్యగా గుర్తించవలసి ఉంది. కనుక యీనాడు దీనిని ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసరు ద్వారాకాని, మరి యెవరిద్వారా కాని దీనిని యిన్‌వాల్వ్ అయిన శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తిగారిని ప్రతిపక్ష నాయకులు అయిన మదన్‌మోహన్‌గారు చెప్పినట్లుగా ఆయనను స్కేప్‌గోట్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం, యీనాడు వారి మాటలు విన్నతర్వాత అనిపిస్తోంది. నిజానికి అటువంటి ఇంటిగ్రిటీ వున్నా ఒకచక్కని ఆఫీసరును యీ విధంగా చేయడానికి యెవరయినా కుట్రపన్నినారా అనే విషయం మన ముందు ఉంది. దీ కి బాధ్యులయిన వారు తప్పించుకోవడానికి, దీనిని ఒకరిమీద వేస్తున్నారనే అనుమానం ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులయిన వారెవరో చూసి తప్పు చేసిన వారిని శిక్షించవలసిన అవసరం ఉంది. ఈనాడు విద్యార్థులను రక్షించడానికి యీ రెండు చర్యలు తీసుకొని సరియైన ఎంక్వయిరీ చేయించాలి. దీనిని ఎంక్వయిరీ చేయించడానికి ధర్మమహామాత్రకు పంపుతారో, లేక ఒక సీనియర్ ఐ. ఏ. ఎస్. ఆఫీసరును ఎంక్వయిరీకి పెట్టి చేయిస్తారో ఏదో ఒకటి నిర్దుష్టంగా మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీమతి గ్రంధి మాధవి :— ఈనాడు అసెంబ్లీలో యీ ప్రశ్న ఉత్పన్నం అయ్యేవరకు కూడా యీ పరీక్షా ఫలితాలు ప్రకటించకుండా ఉండడం చాలా విచారకరమైన విషయం. అసలు విద్యార్థుల మనస్తత్వం యెట్లా ఉంటుందంటే కష్టపడి చదువుకొని పరీక్షలు బాగా వ్రాసి ఫస్టు క్లాస్‌లో పాస్ కావాలనే ఆలోచన చాలామంది విద్యార్థులలో వుంటుంది. కాని యీనాడు ఉన్న పరిస్థితి పరీక్షా ఫలితాలు ప్రకటించడంలో ఆలస్యం కాని, కుంభకోణం కాని జరిగిందనిచూస్తే, యివన్నీ స్వయంశక్తిమీద కాకుండా కంప్యూటర్ పద్ధతివల్ల పరీక్షా ఫలితాలు తెలుస్తాయనే ఆలోచన విద్యార్థు

లలో ఉందో అది విద్యార్థులకు, గొడ్డలిపెట్టు అని తెలియ జేస్తున్నాను. ఎంతో కష్ట పడి రోజు కూలీ చేసుకొని వారు తమ పిల్లలను బాగా చదివించి వారికి ఉన్నత విద్యావ కాశాలు కావాలనే ఉద్దేశ్యంతో ఉంటారు. అటువంటి వారికి యీనాడు యిటువంటి తీవ్ర పరిణామాలు యేర్పడినాయి. దీనివల్ల యెన్నో దుస్సంఘటనలు జరగడం 11-30 a.m. గతంలో కూడా చూడడం జరిగింది. అయితే ఈనాడు ఈ పరీక్ష ఫలితాలను త్వరగా ప్రింట్‌చేసి తెలియజేయుటకుగాను త్వరగా ప్రింటుచేసి తెలియజేయుటకు గాను కంప్యూ టర్‌కు పంపారు. ఆ ప్రయివేటు కాంట్రాక్టరు ఎవరు? ఎందుకు ప్రయివేటు ఫరమ్‌కు యివ్వవలసి వచ్చింది? దానిమీద ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నాను. ఎస్. ఎస్. సి. ఇంటర్మీడియెట్ ఈ రెండింటి ఫలితాలను కూడా ప్రయివేట్ ఫరమ్స్‌కు యిచ్చారు. ప్రయివేటు కంప్యూటర్‌కు ఇవ్వాలని కమిటీ ఏదయినా ఏర్పడి ఫైనలైజ్ చేసిందా? లేక అపుడున్న ఎడ్యుకేషన్ సెక్రటరీ లెవెల్‌లో ఇండివిడ్యువల్‌గా డిసిషన్ తీసుకోవడం జరిగిందా? ఆనాడు టెండర్లు కాల్‌ఫార్ చేయడం ఫైనలైజ్ చేయడం దీనికి ఎవరు బాధ్యులు? ఫలితాలు డిలేగా రావడానికి ఎవరు కారకులో వారి మీద సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సభ దృష్టికి ఒక సంఘటనను తెస్తు న్నాను. ఈ విద్యా విధానములో కొంత మార్పు తెచ్చి ఉన్నతమైన ప్రణాళికలను అమలు చేయకపోతే, విద్యా విధానము దెబ్బతినే అవకాశముంది. గతములో లాస్టు సెషన్‌లో ఒక విద్యార్థి ఇతర రాష్ట్రాలకు అప్లికేషన్ పెట్టుకొన్నప్పుడు, ఆ అప్లికేషన్ ఆ విద్యార్థికి తిరిగి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ మా రాష్ట్రములోని ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్‌కు సరిపోదని అందులో చెప్పడం జరి గింది. దీనిని ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తెచ్చాము. ఇటువంటి సంఘటన ఇకముందు జరుగకుండా చూడవలసిన బాధ్యత విద్యాశాఖ మంత్రి గారి మీద వుంది. ఎక్కడ జరిగింది ఈ లోపము? ఈ విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ వహించి తిరిగి ఇటువంటిది జరగకుండా విద్యార్థి భవిష్యత్తు దెబ్బతినకుండా ఎంక్వయిరీ చేయుటకు సత్వర చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. భాస్కరరావు (అచంట) :— అధ్యక్షా, జూన్ 23వ తేదీన 'ఈనాడు' న్యూస్‌పైపర్ పేపరులోని ఈ ఫలితాలకు సంబంధించిన స్టేటుమెంటు చూచి విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు కూడా కలవరపడ్డారు. అయినప్పటికీ చాలా తొందరగా ఫలి తాలు పబ్లిష్ చేసినందుకు ప్రభుత్వాన్ని మీద్వారా ఎడ్యుకేషన్ మినిష్టరుగారిని అభినం దిస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ న్యూస్ ఐటం రావడంవల్ల మొత్తము విద్యార్థులు

కలవరపడటం జరిగింది. గత సంవత్సరము పాస్ పర్సెంటేజి, అంతకుముందు సంవత్సరము పర్సెంటేజి, ఈ సంవత్సరము పర్సెంటేజి అలాగే వుంది. స్టాండర్డు అలాగే వుంది. అయితే ఈ కుంభకోణం, ఏదో అన్యాయం జరిగిపోయిందని అనే దానితో నేను ఏకీభవించడంలేదు. మా ప్రియతమ నాయకునికి సన్నిహితంగా వుంది. ముఖ్యంగా మహిళా విశ్వవిద్యాలయంలో గాని, రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టడంలో గాని, మధ్యాహ్న భోజన పథకము ఇంప్లిమెంటు చేయడంలో గాని చాలా ఎఫెక్టివ్‌గా ఇంటిగ్రేటెడ్‌గా బిహేవ్ చేసిన ఆఫీసర్లమీద ఈనాడు నిందలు వచ్చాయి. "ఈనాడు" పేపర్‌లో క్లియర్‌గా ఏమి వ్రాశారంటే 5 లక్షల రూపాయలు డీలింగ్స్‌లో చేతులు మారడం, కె. ఎస్. ఆర్. మూర్తి కాంట్రాక్టు, టెండర్లు ఫైనలైజ్ చేయడం, ఇది ఎడ్యుకేషన్ సెక్రటరీ ఇంట్లో జరిగిందని అన్నారు. నేనొక అధికారిని వెనక వేసుకొని రావడంగాని, ఇంకో అధికారిని దూషించడం గాని చేయడం లేదు. కె. ఎస్. ఆర్. మూర్తిగారు ఆయనకూడా ఒక స్టేట్‌మెంటు పేపరులో యిచ్చారు. డిసెంబరు 15 వ తేదీన ఆయన తన చార్జెస్ నుండి రిలీవ్ అయినట్లుగా పేపరులో స్టేట్‌మెంటు ఇచ్చారు. అదేవిధంగా టెండర్లు జనవరి మధ్య కాలములో ఫైనలైజ్ అయినట్లుగా చెప్పారు. టెండర్లు ఫైనలైజు అవడానికి, లేకపోతే కంప్యూటర్ కన్‌సెల్‌టెన్సీకి యివ్వడానికి, ఎడ్యుకేషన్ సెక్రటరీకి వున్న సంబంధమేమిటో స్పష్టంగా మంత్రిగారు వివరాలు యివ్వాలని కోరుతున్నాను. దీనిలో జరిగిన డీలింగ్స్ అన్నీ పేపర్‌లో వచ్చాయి, మొత్తము కాంట్రాక్టు ఎంత ? ఈ పేపరులో ఈ స్టేట్‌మెంటు రావడానికి వెనకవున్న అదృశ్య హస్తం ఏమి అనేది ఎంక్వయిరీ చేయాలి. ఏ పేపరులో ఇది రాలేదు. ప్రభుత్వ ప్రెస్ నోటు అయితే అన్ని పేపర్లలో వచ్చి వుండేది. కేవలము 'ఈనాడు' న్యూస్‌టైం'లో కనబడింది. 24వ తేదీన ఆంధ్ర భూమిలో వచ్చింది. అయితే పర్టిక్యులర్‌గా, కాలిక్యులేటెడ్‌గా కొందరు సీనియర్ ఆఫీసర్లను వాళ్ళయొక్క క్యారెక్టరుని వమ్ముచేసి మా ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ఎత్తులు పన్నుతున్నట్లు అనుమానము వేస్తున్నది. దీనిమీద స్పష్టంగా ఎంక్వయిరీ చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Minister for Education (Sri P. Anandagajapathi Raju):—

Sir, the S. S. C. Public Examinations were held from 20-3-1984 to 31-3-1984, spot valuation was held from 12-4-1984

to 21-4-1984 and in some cases it was extended to 25-4-1948. It was programmed to release the result on 6-6-1984 in accordance with the schedule.

M/s. Compact Consultancy (Pvt ) Limited, Secunderabad was entrusted with the work of processing of results of S. S. C. Public Examination, March, 1984. As per the schedule finalised after a meeting with the computor officials, current marks were fed from 17-4-1984 to 1-5-1984. The computor ought to have supplied the check lists for the above marks in batches from 20-4-1984 but started supplying from 2-5-1984 and the last batch was received by the Commissioner for Government Examinations on 18-5-1984. Thus there was a delay at this stage. Check lists for correction fed to the computor were not supplied. This supply was essential to ensure that the corrections fed were properly carried over by the Computor firm. On insistence, the corrections were received by the Commissioner for Government Examinations on 24-5-1984 which was further corrected and handedover to the Computer Firm on 26-5-1984.

As there was delay in processing, a meeting with the computer officials was held on 10-5-1984 with the Commissioner for Government Examinations and they agreed for proessing the results by 4-6-1984. But they could not give marks-wanting statements as promissed.

At the Firm was delaying the out-puts a notice was issued to them informing them the delay and also imposing a penalty of Rs. 5,000/- for each day of delay. The Principal Secretary, Education Department also addressed a D. O. letter to the Chairman of the Firm on 2-6-1984 requesting to expedite supply of lists and stick to the schedule. The firm promised before the Principal Secretary (Education) to give the outputs by 8-6-1984 but did not do it.

Meetings were held on 11-6-1984, 12-6-1984 and 15-6-1984 with the Principal Secretary (Education), Commissioner for Government Examinations and Computer Officials. In the meeting held on

15-6-1984 a revised schedule was drawn up according to which the final check list was received by the Commissioner for Government Examinations 16-6-1984 and after scrutiny, corrections were fed to the computor on 18-6-1984. Thus there was a delay in the first stage of giving current marks check lists and again in the second stage of giving marks wanting cases. The computor officials informed that the delay was mainly due to the frequent power breakdown and non-attendance of staff for about a week due to imposition of the curfew. This delay may also be due to handling of other jobs committed by the firm during the period.

The results were released to the Press on 24-6-1984 for publication on 26-6-1984, All possible steps were taken to publish the results by 6-6-1984 but due to unavoidable factors, there was a delay of eighteen days.

Coming to the other aspects raised by other Members, definitely it is not correct to have delayed the results by 18 days. Various doubts have been raised by Members, We will definitely appoint an enquiry committee and see that enquiry is conducted at proper level. Once enquiry is done that report will be placed on the Table of the House and Members can scrutinise and make their suggestions.

Regarding putting the blame on somebody at this stage it is totally incorrect to blame the former Secretary, Education Mr K. S. R. Murthy. That is not in conformity with the norms which we follow. Unless a person is found guilty he cannot be blamed.

to rise to the occasion and look into the particular aspect. He is insisting upon the revenue recovery. We are not opposed to it. My party would certainly extend the support, provided, you also take the other factors of the farmers or the industrialists and their inconveniences into consideration. It is no use saying that a particular officer working in electricity board is immune. Whatever he does or does not do is not accountable. It is not a correct approach. He is both accountable to the electricity board and his superior officers. He is accountable to the Govt. through the Electricity Board. Equally he is accountable to the consumer whether he is domestic consumer or a farmer or an industrialist or a business man. Jaipal Reddy has rightly pointed out if you really think of the recovery from the farmer, I think hardly there were any dues, because you never allow them to have any dues. It is nice thing that he is not getting that additional burden on him. You can think of dues only from the industrial magnets or business magnets. Whether this Government or the electricity board has necessary infrastructure, enforcement agency to recover money from them, because they have many venues left whereby they take refuge. Probably, it is only the poor man who adheres to your laws, the strong man the rich man always honours those laws only in speech. This has been the trend of the society. I do not know to what extent we have been really useful to the society, more specially such of those deserving people who are in majority in the percentage in giving them the necessary relief. The electricity that is now being accorded to two villages in one constituency on the representation of an M. L. A. is confined only to the street lights and no agricultural sanctions are made. It is done only from the statistics point of view. This is nothing but escapism. From the statistics point of view you can broadly acclaim and say to the world outside that this Govt. was able to give electricity to so many villages, but in practice it is nothing but an addition to the misery to the people in the village. Unless you give extension to the agricultural loads the very purpose of sanctioning electricity is defeated. People have been living with lantern from ages. He would like to energise his well so that he can bring more production to boost up the economy to generate the economy both by himself as well as to the country. That particular aspect is lost sight of and I hope the power minister would take these factors into consideration and give assurance right now while dealing with the amendment to the Bill so that he is going to give extension to the agricultural loads also. I am sure with his in genuity he will be able to take all these practical aspects into consideration and do the needful to the society.

شری سید باقر آغا ۔ جناب چیرمن صاحب الکٹریسٹی محکمہ کے تعلق سے جو گفتگو ہورہی ہے میں نہایت ہی مختصراً وقت میں مطلب کو واضح کرونگا کہ وہ یہ بات ہے کہ ہم سارے اخبارات میں پڑھ رہے ہیں اور ہم کو پتہ چلتا ہے الکٹریسٹی کی پیداوار بہت ہے اور دوسرے بھی ریاستوں کو بھی سپلائی کیا جارہا ہے ۔ میرا خیال ہے کہ ڈسٹرکٹ میں بھی ایسا اندھیرا نہیں ہوگا جتنا پرانے شہر میں ہے ۔ ایسا محسوس ہوتا ہے کہ ہماری حکومت شہر میں اجالا اور روشنی دیکھنا نہیں چاہتی ۔ یہاں پر کوئی توجہ نہیں دے رہی ہے ۔ خصوصیت کے ساتھ پرانے شہر میں ۔ اور یہاں کے جو انیسرس ہیں وہ انکے مڈ پر ہے جب چاہے کُھلا رکھتے ہیں اور جب چاہئے بند کردیتے ہیں ۔ اگر میں غلط کہہ رہا ہوں تو مسٹر اسپیکر صاحب یا ہمارے منسٹر صاحب جناب این بھاسکر راؤ صاحب کبھی بھی چل کر رات کے وقت پرانے شہر کا معائینہ کرسکتے ہیں ۔ کہ پرانے شہر کا کیا حال ہے ۔ میں خود جناب ناتا راؤ صاحب سے ملکر یہاں کے بورے حالت سے واقف کروایا تو اس وقت انھوں نے مجھ سے وعدہ وعدہ کیا کہ ٹیوب لائیٹ سپلائی کرونگا لیکن آجتک کچھہ نہیں ہوا ۔ ہمارے منسٹر صاحب کو کئی لیٹرس لکھا خصوصیت خصوصاً میرا حلقہ کاروان کیلئے دو ہزار ٹیوب لائیٹ کی ضرورت ہے انھوں نے وعدہ کیا لیکن اس پر کوئی عمل نہیں ہوا ۔ بڑی تعجب کی بات ہے ۔ الکٹریسٹی کے لوگ یہ نئیتی بنالئیے ہیں جب بھی کوئی چیز کا مطالبہ کرتے ہیں تو وہ یہ کہتے ہیں کہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کا پیسہ نہیں آیا لہذا ہم بنانے کیلئے تیار نہیں ہیں ۔ جو بجٹ قلی قطب شاہ کو دیا جاتا ہے کیا اس بجٹ میں سے منہا کر کے دیا جاتا ہے ۔ خصوصیت کے ساتھ آپ ان چیزوں پر توجہ دیں ۔ میں سمجھتا ہوں کہ اب جو بھی اسپیکر صاحب ہیں وہ آئیں اور پرانے شہر کا معائینہ کریں ۔ جو بھی افسرس ہیں وہ وعدہ کررہے ہیں کہ ہم لوگ پرسوں آئینگے لیکن کوئی بھی معائینہ کرنے کیلئے نہیں آیا ۔ میں اپنی گفتگو کو ختم کرتا ہوں آپ شہر کو اندھیرے سے بچائیں ۔

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :— అధ్యక్షా, బోర్డుకు నష్టం వస్తున్నదంటే అందుకు కారణం ఇప్పుడున్న యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయకపోవడం అని అనిపిస్తుంది. వారికి ఇంకా ఎక్కువ అధికారాలు ఇస్తే అవి రైతాంగాన్ని పీడించటానికి ఉపయోగపడతాయి తప్ప వేరే విధంగా ఉపయోగపడవని అనుభవపూర్వకంగా చెబుతున్నాను. అరవపల్లిలో 3 హార్స్‌పవర్ మోటారు పెట్టుకున్న రైతుకు 3 వేల రూపాయలు కట్టాలని బిల్లు పంపారు. అతను నెలకు ఇరవై రూపాయలు కడుతున్నాడు. నేను బిల్‌కలెక్టరు వద్దకు వెళ్ళి చూస్తే 300 రూపాయలకు లెక్క తేలింది. వసూలుకోసం వెళ్ళినప్పుడు ఖర్చులు కూడా ఇవ్వాలి, జరిమానా కట్టాలి అని అంటున్నారు. అడిగిన ప్రతివారికి విద్యుచ్ఛక్తి ఇచ్చే పరిస్థితి లేనప్పుడు జబర్దస్తీగా వసూలు చేసే హక్కు కూడా వుండకూడదు. ఇటువంటి బిల్లును రైతాంగంపై ఉపయోగించడం మంచిదికాదు కనుక ఈ బిల్లు అవసరం లేదని మనవి చేస్తున్నాను.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

శ్రీ డి. సత్యనారాయణ :— అధ్యక్షా, విదుచ్ఛక్తి శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తున్నాను. ఈ బిల్లు కేవలం వ్యవసాయదారుల నుండి బకాయిలు వసూలు చేయటానికి మాత్రమే వుండకూడదని మనవి చేస్తున్నాను. వ్యవసాయదారులు బిల్లులు చెల్లించటానికి తగిన అవకాశాలు మనం కల్పించటం లేదు. పది ఇరవై గ్రామాలకు నెలలో ఒకర్రోజు కట్టటానికి అవకాశం ఇస్తే అందరూ అదే రోజు కట్టటానికి అవకాశం లేకుండా వుంది. కనుక బిల్ చెల్లించటానికి జాతీయ బ్యాంకులలో అవకాశం కల్పించాలి. తమ బిల్లులు బ్యాంకుల ద్వారా చెల్లించే అవకాశం రైతులకు కలుగచేయాలని కోరుతున్నాను. పెద్దపెద్ద వ్యాపారస్థులు, పారిశ్రామికవేత్తలు బిల్లులు కట్టకపోయినా వారిపై చర్యలు తీసుకోవడంలేదు. నిజామాబాద్‌లో జగదీష్ అనే ఒక పారిశ్రామికవేత్త వున్నాడు. ఆయన పెద్ద వ్యాపారస్థుడు కూడా. ఆయని కోటీ 50 లక్షల రూపాయలు ప్రభుత్వానికి బకాయి వున్నాడు. అందులో 10 లక్షలు విద్యుచ్ఛక్తి బిల్లుకు సంబంధించిన బకాయి వుంది. బిల్లు వేసిన సమయంలో తాను ఫ్యాక్టరీని నడపలేదని పిటీషన్ పెట్టుకుని తప్పించుకోవాలనుకుంటుంటే అటువంటి వారిపై చర్య తీసుకునేవారు కన్పించడం లేదు. ఇలాగే సినిమా హాల్స్‌వారు, హోటల్స్‌వారు కూడా తప్పించుకుంటున్నారు. అటువంటివారిపై కూడా ఈ బిల్లు వర్తించేటట్లుగా, వారినుండి కూడా వసూలు చేసేటట్లుగా మార్పులు తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డు రికవరీ డ్యూస్ యాక్టు యేదయితే వుందో దానివల్ల అసలు వినియోగదారులను మరొక విధంగా కష్టపెట్టడమే తప్ప మరొకటి కాదు. దీనివల్ల ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు లాభం కలగాలి అని యిందులో చెప్పినప్పటికీ ఆఫీసర్సును వెనకేసుకొస్తున్నట్లుగా వుంది. వినియోగ దారులు బిల్స్ పేచేయకపోతే 2 పర్సంటు సర్ చార్జి వేసిన తరువాత కోర్టులో కేసులు దాఖలు చేసినప్పుడు సకాలములో ఫైలు చేయకపోతే కాలదోషం పట్టిపోతుందని యీ బిల్లును తీసుకువస్తున్నారు. సకాలములో ఫైలు చేయవలసిన బాధ్యత ఆఫీసర్ల మీద వున్నప్పటికీ వారిమీద చర్య తీసుకోకపోగా మరొక శాసనం తీసుకువచ్చి వినియోగ దారులకు మరింతకష్టం కలిగేవిధంగా చేయడంవల్ల చిన్న వినియోగదారులకు కష్టనష్టం కలుగుతుంది. పెద్ద ఇండస్ట్రియలిస్టుల మీద సీలింగు పెట్టి యింత ఎమౌంటు వుంది యిన్ని రోజులలో పే చేయడపోతే కోర్టులో కేసు ఫైలు చేస్తామని చెప్పడములో అర్థం వుంది. కాని చిన్నవారికి పెద్దవారికి ఒకే సూత్రము పెట్టి కొత్త యాక్టు తీసుకువచ్చి పేద ప్రజలను బాధ పెట్టడానికి చేసే ప్రయత్నం ప్రభుత్వానికి తగింది కాదు. అస్తమానం ఆఫీసర్లు చేసే ఆగడాలను వెనకేసుకొచ్చే విధంగా వుంది. ఈ మంత్రిగారు వచ్చిన తరువాత డెమొక్రటిక్ వేలో పోవాలని కొత్త ఆలోచన చేసి సబ్ స్టేషన్ కమిటీలకు చైర్మన్‌గా ఎం. ఎల్. ఏ. లను వేశారు. ఇంతకు ముందు ప్రజలు ఆఫీసర్లను తిట్టేవారు, ఇప్పుడు యం. ఎల్. ఏ.లకు తిట్టించుకునే అవకాశాన్ని మంత్రిగారు కల్పించారు. మావద్ద సబ్‌స్టేషన్ కమిటీలో రెవ్యూ చేసినప్పుడు గత సంవత్సరము యీ రెజొల్యూషన్సు చేశాము. అవి ఎంతవరకు అమలు అయినాయని తెలుసుకుంటే ఏదీ అమలు అయింది లేదు. ఎందుకు అమలు చేయలేదు అని డివిజనల్ ఇంజనీరును అడిగితే, వారకంటే ముందు వున్న అతను చేయలేదు నేను ఏమి చేయాలి, యికముందు అలాంటి లోటు జరగకుండా చూస్తాను అన్నాడు. అలాంటప్పుడు యీ కమిటీలు ఎందుకు? ఈవిధంగా జరుగుతుండడం వల్ల రైతులు సూటిగా వచ్చి మీరు కమిటీకి చైర్మనుగా వున్నారు, ఏమి చేస్తున్నారు, అంతా మీరే చేసుకుంటున్నారా, యిదేదో గూడుపుఠాణీగా వుందని మమ్ములను తిట్టడం మరొకటి లేదు. ఆఫీసర్సుకు తప్పించుకునే అవకాశం కలిగింది. ఈ సబ్‌స్టేషన్ కమిటీలు సక్రమంగా నిర్వర్తించబడాలంటే పాసు చేయబడిన రెజొల్యూషన్స్‌ను యిన్‌టైంలో అమలు చేయటానికి స్ట్రిక్టు యిన్‌స్ట్రక్షన్సు యివ్వవలసిన అవసరం వుంది. అంతే గాకుండా ప్రతిసారి ఆఫీసర్సును వెనకేసుకొచ్చే విధంగా యాక్టును తీసుకురావడం మంచిదికాదు. వినియోగదారులకు అవకాశం కల్పించాలి. ఎప్పుడయితే వినియోగ

దారులకు మెటీరియల్ సప్లయి, పవరు సప్లయి జరుగుతున్నదని సంతృప్తి కలిగి నప్పుడు వారు బిల్స్‌ను సరిగా పే చేయకపోతే యాక్షను తీసుకోవడంలో అర్థంవుంది. గాని మీ బోర్డు రెవిన్యూను పెంచడానికి ఆలోచనచేసి యీ విధమైనటువంటి యాక్షన్సును తీసుకువచ్చి వినియోగదారులను బాధపెట్టడం మంచిదికాదు. ఇప్పుడున్న వంటి పద్ధతిలో మెటీరియల్ సప్లయిగాని పవరు సప్లయిగాని సరిగాలేదు. దానిని ఏవిధంగా మెరుగుపరచడానికి మీరు చర్య తీసుకోబోతున్నారో స్పష్టం చేయాలి. ఈ విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డును స్ట్రింగ్తైను చేస్తున్నాము, యీ విధంగా వినియోగ దారులకు పవరు సప్లయిగాని మెటీరియల్ సప్లయిగాని సక్రమంగా జరిగేటట్లు చూస్తు న్నాము అని మీరు అవలంభించబోయే పద్ధతులను గురించి చెప్పవలసి వుంది. ఈ బిల్లు మాత్రము వినియోగదారులకు మరి వారి యింటరెస్ట్సుకు వ్యతిరేకంగాను అధికారు లను వెనికేసుకొచ్చే విధంగాను వున్నందున దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తూ యిటువంటి బిల్లును తీసుకురావడానికి బదులు కూలంకషంగా ఆలోచించి యీ డిపార్టు మెంటును బాగుచేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— అధ్యక్షా, బిల్లు చిన్నదైనా సలహాలు చాలా బాగా యిచ్చారు గౌరవ సభ్యులు. అపోజిషను నాయకులు చెప్పిన దానిలో చాలా యథార్థాలు కూడ వున్నవి. కాదనడానికి సిద్ధంగా లేను — యీ శాఖను నిర్వర్తించు చున్నప్పటికీ కూడ — ఈ శాఖలో కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి, కొన్ని అవక తవకలు వున్నాయి. ఎంతోమంది వచ్చి నాకు రిపోర్టు చేశారు. ఒక కరెంటు పోల్ యివ్వమంటే 500 రూపాయలు అడుగుతారు, ఒక కండక్టరు యివ్వమంటే 500 రూపాయలు అడుగుతారని, యిలా అనేక విధాలుగా కోకొల్లలుగా నావద్ద కంప్ల యింట్సు వచ్చాయి. శాసన సభ్యులు కూడ కొంతమంది చెప్పారు. చాలా బాధ పడి ఏమిటీ యిది, ఎందుకు ఈ విధంగా జరుగుతున్నదని యీ మధ్యన ఎనర్జీ సెక్ర టరీ, చైర్మన్‌ను, యిద్దరిని పిలిచి కొంత దీనిలో చురుకుగా వ్యవహరించకపోతే నా అంతట నేనే నిర్ణయాలు యివ్వవలసివస్తుంది బోర్డువారికి అటానమస్‌గా వున్నప్పటికీ— దీనిని సక్రమంగా నిర్వర్తించి కొద్ది రోజుల్లో నాకు రిజల్ట్సు చూపించవలసిన అవసరం వుందని వారికి నొక్కి వక్కాణించటం జరిగింది. ఇక్కడ డిస్కషను చాలా జన రల్‌గా జరిగింది, బిల్లుకు సంబంధించి ఆన్సరు చేయవలసిన అవసరం లేకపోయినా

మనవి చేస్తున్నాను. రెవిన్యూ కలక్షను సెంటర్సును పెంచాలని నిర్ణయము చేశాము. అలాగే బ్యాంకులద్వారా కట్టడానికి వీలు అవుతుందేమోనని హైదరాబాదు పట్టణంలో కొన్ని బ్రాంచీలకు బిల్లులు కలెక్టు చేయండి అని అధికారాలు జారీచేయడం జరిగింది. ఈమధ్యన నేను తెలుసుకున్నాను. ప్రజలు ఎంతవరకు ఉత్సాహంగా యిందులో పార్టిసిపేట్ చేస్తున్నారని తెలుసుకుంటే చాలా మందకొండిగా స్పందని ఆ బ్యాంకు ఫెసిలిటీస్‌ను ఎక్కువమంది వుపయోగించుకోవడం లేదని తెలిసిందని మనవి చేస్తున్నాను. పోతే గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే - బిల్లు కలక్టర్సు వెళ్ళినప్పుడు సాయంత్రము తిరిగి బస్సు ఎక్కి రావలసి వుంటుంది. కలెక్టు చేసిన క్యాష్‌ను బ్యాంకులో వేయవలసి వుంటుంది గాబట్టి - యీ లోపల అక్కడ కట్టవలసినవారు కట్టరు, మళ్ళీ అతను 80 మైళ్ళ ప్రయాణం చేయవలసి వుంటుంది. కట్టేది 20 రూపాయలు అయినా యితనికి 30, 40 రూపాయల టి. ఎ. ఖర్చులు అవుతుంది. అలాంటి వ్యవహారం వున్నమాట వాస్తవమని ఒప్పుకుంటున్నాను. అందుకనే లైన్ మెన్ వేయాలంటే వారి గురించి వున్న యిబ్బందులను చెప్పడం జరిగింది. క్రిందటి సారి ఈ సభలోనే మనవిచేశాను. గ్రామ సర్పంచు ఎవరినయినా లైన్‌మెన్‌ను పెట్టుకుంటే బోర్డునుండి 150 రూపాయలు యిప్పించడం జరుగుతుందని వుత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆ సౌకర్యాన్ని కూడ ఎక్కువమంది సర్పంచులు వుపయోగించుకోవడం లేదు.

శ్రీ యం. ఓంకార్ :— పదియవ తరగతి క్వాలిఫికేషను అతనికి విధిగా వుండాలని చెబుతున్నారు. అనుభవం వుండి అన్ని పనులు చేస్తున్నప్పటికీ ఆ క్వాలిఫికేషను వుండాలని చెప్పడముతో కష్టం అయిపోతున్నది.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— ఇప్పుడు వారు చేసిన సూచనను కూడ ఆలోచన చేయడం జరుగుతుంది. అతనికి ఎలక్ట్రిసిటీలో చాలా అనుభవం వుండి ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషను ఒకటే హర్డిల్‌గా వుంటే దానిని ఏవిధంగా ఓవర్‌కం కావాలో ఆలోచన చేస్తానని మనవి చేస్తున్నాను. ఈ విధంగా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ అపోజిషను నాయకులు చెప్పిన దానిమీద ఒక కమిటీని వేసి మొత్తం ఓవర్‌హాల్ చేద్దామని, కొత్తమలుపు తీసుకు వద్దామని వుత్సాహం చూపించి వెంటనే ఫైలు తెప్పించి రాజ్యాధ్యక్షుడిని చేస్తే బాగుంటుందని నిర్ణయించాము. ఎందుకంటే మన రాష్ట్రములో ఇప్పుడున్న చైర్మన్‌కంటే పైన అధికారి లేడనే భావనవుంది.

ఆయనకు టెక్నికల్‌గా బాగా తెలుసుననే ఒక వాతావరణం సృష్టించబడింది యిక్కడ. కనుక యీయనకంటే బాగా తెలిసినవారు ఎవరయినా వున్నారా అని ఢిల్లీలో తెలుసుకుంటే రాజాధ్యక్షుడు అన్న వున్నారు అని ఎనర్జీ సెక్రటరీ సలహా యిస్తే ఆయన అయితే బాగా వుంటుందన్న ఆయనను ఎపాయింటు చేయండి కమిటీకి అని నేను ఆర్డర్సు వేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడ ఒప్పుకున్నారని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కనుక వారు యిచ్చే సూచనలు కూడ ఏ మేరకు యిస్తారో ఎలా యిస్తారో చూచి ఎలా అమలు చేస్తే బాగా వుంటుందోననే దానికి వేచి వున్నామని మనవి చేస్తున్నాను. నాకు కష్టాలు తెలియవు అని కాదు, నాకు 16 ఏండ్లు వచ్చేవరకు నా వూరిలో కరెంటులేదు. తరువాత కరంటు వచ్చింది. కరంటు ఎందుకు వచ్చిందిరాబాబు లేనిపోనిది మన వూరికి, బిల్లులవారు వచ్చి బాధపెడుతారు ఎత్తుకుపోండి ఈ కరంటును అన్న సందర్భాలు కూడ వున్నవని మనవి చేస్తున్నాను.

1-00 p.m. అటువంటి కుగ్రామంలో యెన్నో అవస్థలు పడుతున్నారు. ఇది ఎవరో ఒక ఆఫీసర్ చేసేదికాదు. చిన్న చిన్న ఆఫీసర్స్‌ను పెట్టి ఈ ఆఫీసర్స్ క్రింద అనేక విధాలుగా బాధలు పడుతున్నారనే దానిలో మీతో పూర్తిగా యేకీభవిస్తున్నాను. అయితే దానిని అనాలోచితంగా కాకుండా బాగా ఆలోచనచేసి యే విధంగా సమన్వయ పరచాలనే బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. అందువల్ల దానిని మొత్తం రెవ్యూ చేయాలని ఒక రోజున శాసన సభ్యులు పెద్దలను పిలిచి 6, 7 గంటలు కూర్చున్నాము. ఆనాడు ముఖ్యమంత్రిగారు కూడా వచ్చి వెళ్ళినారు. అయితే అది కొంత అధికారం కేంద్రీకృతం అయిపోయిందని, గౌరవ సభ్యులు అందులో ముఖ్యముగా అపోజిషన్ లీడరు మదన్‌మోహన్‌గారు చెప్పినదానితో యేకీభవిస్తున్నాను. ఇదేదో ఒక వ్యక్తికోసం ఒక అధికారాన్ని యిన్నాళ్లు కేంద్రీకృతం చేసినారు. అది మీరు చేసినారా? వారు చేసినారా? ఒక పార్టీవారు చేసినారా అనేదికాదు. దానిని ఛేదించాలి, అనే భావంతో ఆ అధికారాలు క్రింద ఆఫీసర్స్‌కు పంచిపెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆ డిస్ట్రిబ్యూషన్ ఉంటే తప్ప ఆ డీసెంట్రలైజేషన్ ఉంటే తప్ప ఆ కార్యక్రమం నడవదనే భావంతో, దానిని అంతా సాధించినానని చెప్పడం కాదు కాని 8 పర్సంటు, 5 పర్సంటు, 10 పర్సంటు వరకు కొంత సాధించడం జరిగింది. ఆ విధంగా కొంత డీసెంట్రలైజేషన్ జరిగింది. కొన్ని లోపాలు కూడా వున్నాయి. అన్ని లోపాలను ఒకసారి తీర్చగలం అని చెప్పడంలేదు. అది ఒక మహాసముద్రం లాగా వుంది. ఇందులో 5000 మంది వర్కర్స్ వున్నారు. దగ్గర దగ్గరగా అందరి కోరికలు నెర

పేర్చడంలో కొన్ని లోపాలు ఉంటాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ కరెంటు డ్యూస్ యేవయితే ఉన్నాయో అవి రైతాంగం మంచి యెక్కువ లేవన్నది ఒప్పుకుంటున్నాను. ఈ యాక్టువల్ల వారికి పెద్ద యిబ్బంది జరుగుతుందని అనుకోవద్దని మనవిచేస్తున్నాము. అయితే పెద్దవారు, చిన్నవారు కన్స్యూమర్స్ ఒకటే కేటగిరీ కనుక వారిని పెద్ద కేటగిరీ, చిన్న కేటగిరీ అని చేస్తే రేపు కోర్టులకు పోతే ఇబ్బంది పోవచ్చునని గౌరవ సభ్యులకు మనవిచేసినాను. జయపాల్‌రెడ్డిగారు నాకంటే లాయరు, వీరు పట్టాలేని ప్లీడరుగా....

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు కూడా సూత్రప్రాయంగా ఒప్పుకున్నది యేమిటంటే రైతులు యివ్వవలసిన డబ్బు యేదైతే ఉందో యెక్కువగా లేదని ఒప్పుకున్నారు. ఆ ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్స్ They should be made available to this House. It does not appear to be immediate question. He agreed in principle that the amount due from the farming community is not large as compared to other sectors. కాని నా పాయింట్ ఏమిటంటే రైతులను ఎగ్జెమ్ప్టుచేసేకూడా I don't think it will attract. అది ఆర్టికల్ 14 క్రింద యెట్లా వస్తుంది ? నేను రైతులను ఎగ్జెమ్ప్టు చేయమనడం లేదు. రైతులకు, ఎగ్జెమ్ప్టు చేసినా రాదు. 20 హార్సు పవర్ కంటె ఎక్కువ ఉన్న వారికే యిది అప్లయి అవుతుంది. ఈ విషయం నేనెందుకు మనవిచేస్తున్నానంటే - యిన్‌ప్రాక్టికల్ 20 హార్సు పవర్ కంటె యెక్కువ కనక్షన్ ఉన్నవారంతా Either they are public institutions or industrial magnets రైతులు కానేకాదు. వారికి మీరు యాక్టు అప్లయి చేయలేరు. ఎందుచేతనంటే యీ యాక్టులో సమ్మరీ ప్రొసీజర్ ఉందికనుక. He will find it easy to obtain stay order. It is the farmer who cannot do that. The expenditure to be incurred in litigation will be higher than the dues he has to pay. Farmer has to be specifically protected.

శ్రీ ఎం. రామకృష్ణారావు (Khammam) :— ఫార్మర్స్ అని వుండాలి. ఎందుచేతనంటే లిఫ్టు యిరిగేషన్‌కు 20 హార్సు పవర్ కంటె యెక్కువ వుంటుంది. కనుక ఫార్మర్స్ అని వుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాము.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, యీ డిస్క్రిమినేషన్ తమకు తెలిసిందే. ఇప్పుడు కొన్ని వాస్తవాలు నా దగ్గర వున్నాయి. ఎగ్జాక్టుగా యెంత

అని చెప్పలేకపోయినా సబ్జక్ట్ టు కరక్షన్ హైటెన్షన్ కన్స్యూమర్స్ నుంచి రావలసిన బాకీలు రూ. 28 కోట్ల 1 లక్ష, లోటెన్షన్ కన్స్యూమర్స్‌నుంచి రావలసిన బాకీలు రు. 25 కోట్లు 2 లక్షలు మొత్తం యీ రెండు కలిపి రూ. 53 కోట్ల 3 లక్షలు రావలసిన బాకీలు ఉన్నాయి. వీరు యెన్నాళ్ళు అయినా యిప్పటికీ పే చేయడం లేదని యింతవరకు హైటెన్షన్ కన్స్యూమర్స్‌కు ఉన్నవాటిమీద 1 లక్ష 60 వేలు వరకు, అట్లాగే లోటెన్షన్ కన్స్యూమర్స్‌కు ఉన్నవాటిమీద 8 కోట్ల 80 లక్షలవరకు డిస్‌కనక్షన్ చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికి నా దగ్గర యింకా కొన్ని వివరాలు వున్నాయి. ఏమి వున్నా subject to final conclusion. నేను చెప్పేదేమిటంటే ....

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఇప్పుడు యీ రూ. 25 కోట్లలో లోటెన్షన్ కన్స్యూమర్స్ వందలలో మాత్రమే వుంటారు. ఈ హైటెన్షను కన్స్యూమర్స్ రూ. 28 కోట్లలో వేలు, లక్షలాదిమంది వుంటారు. అందువల్ల యిండివిడ్యువల్‌గా ఫార్మర్స్ యివ్వవలసింది తక్కువ మొత్తం వుంటుంది. కనుక దీనిలో నా అనుభవం మేరకు అది కాంట్రవర్షియల్ అయి వుంటుంది. పోస్టల్ పంపిస్తే రికార్డు కాకుండా వున్నవి యివన్నీకూడా రూ. 25 కోట్లు అనేది లెక్కవేశారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— రైతులను ఒక్కరినే దృష్టిలో పెట్టుకొని పెద్దలు చెబుతున్నారు. ఇక్కడ దుకాణాలు అనేకవిధాలయిన కమర్షియల్ ట్రాన్సాక్షన్సు వాడుతూ వుంటారు. కనుక కన్స్యూమర్స్‌ను కన్స్యూమర్‌గా ట్రీట్‌చేస్తూ యెవరయినా బాకీవుంటే ఆ బాకీ వసూలుచేయడానికి యీ యాక్ట్‌ను అమలుచేయడం తప్ప మరొకటి కాదు. మరి కన్స్యూమర్స్‌లోకూడా కేటగిరీస్‌కు డిస్క్రిమినేట్ చేస్తే బాగుండదు. వారిలో యెట్లాగు బాకీలులేవు. ఈ యాక్ట్‌ను వారిమీద వుపయోగించే అవకాశాలు చాలాతక్కువ వున్నాయి. ప్రమాదం యేమీలేదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా రూ. 50 కోట్లు రూ. 60 కోట్లు వున్నాయి, కనుక వీటికి కోర్టులో దావావేస్తే యెన్నాళ్ళకువస్తాయనేది తమకు తెలిసిన విషయమే. అక్కడ లాయర్ప్ కౌంటర్స్ వేయడం టైము పడుతుంది. జడ్జిమెంటు రావాలి. అది వచ్చిన తర్వాత అమలుచేయాలి. ఈ యిబ్బందులు వున్నాయి. ప్రక్క రాష్ట్రాలలో కూడా యిది పెట్టినారు. ఈవిధంగా డ్యూస్ కలక్ట్‌చేయడానికి సులభతరం అవుతుంది. కనుక దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. SPEAKER : The question is:

"That the Andhra Pradesh State Electricity Board (Recovery of Dues) Bill, 1984 be taken into consideration".

( Pause )

The motion was adopted.

Clauses 2 to 4

Mr SPEAKER : There are no amendments to Clauses 2 to 4.

The question is

"Clauses 2 to 4 do stand part of the Bill"

( Pause )

The motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

Clause - 5

SRI N. RAGHAVA REDDY :— Sir, I beg to move :

Add the following proviso to Clause 5

"Provided that the Andhra Pradesh Electricity Board shall pay the amount deposited along with 18% interest and 2% surcharge plus costs towards the suit in case the suit is discharged in favour of the electric consumer".

Mr. Speaker : Motion moved. The question is :

Add the following proviso to Clause 5.

" Provided that the Andhra Pradesh Electricity Board shall pay the amount deposited along with 18% interest and 2% surcharge plus costs towards the suit in case the suit is discharged in favour of the electric consumer".

( Pause )

The amendment was negatived.

Mr. Speaker : The question is :

That Clause 5 do stand part of the Bill.

( Pause )

The motion was adopted and the clause 5 was added to the Bill.

Clauses 6, 7, 1, Enacting Formula and Long Title

Mr. Speaker : The question is :

That Clauses 6, 7, 1, Enacting Formula and long Title do stand part of the Bill.

The motion was adopted and Clauses 6, 7, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N. BHASKARA RAO :— Sir, I beg to move :

That the Andhra Pradesh State Electricity Board (Recovery of Dues) Bill, 1984 be passed.

**Mr Speaker :** Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ :— బలిమెలలో రిట్రెంచ్ అయిన వర్కర్సు విషయం ఏమిటి? వారు రిటైర్మెంటుకు వచ్చినారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఇది దీనికి సంబంధించింది కాకపోయినా, గౌరవ సభ్యులు రెండు మూడుసార్లు అడిగినారు కనుక యిప్పటికే అయిదుగురిని తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— లేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఐదురుగుని తీసుకోవడం జరిగిందని యింకా కొద్దిమంది మాత్రమే వున్నారని నిన్ననే నాకు యిన్ఫర్మేషన్ వచ్చింది. వారిని కూడా అబ్జార్బ్ చేసుకోమని నేను వారికి చెప్పడం జరిగింది. ఈనాడు కూడా వారితో మాట్లాడబోతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇందులోకూడా ఒక తేడా వుంది. కొన్ని కేటగిరీస్ క్రింద ఒకసారి 30 మందిని, ఒకసారి ఆరుగురిని తీసుకున్నారు. మీరు ఐదుగురిని తీసుకున్నారన్నది ఆ కేటగిరీ వేరు. 30 మందిలో ఒకరు చచ్చేపోయారు. వాళ్ళు కూడా సంవత్సరంలోనో ఆరు నెలల్లోనో రిటైరు అయిపోతున్నారు. వాళ్ళు ఇప్పటి వరకు వర్క్-చార్జిడ్ ఎంప్లాయీస్‌గా వరంగల్లులో, మహబూబ్‌నగర్ అక్కడక్కడ వున్నారు. ఈ 29 మందిని రెట్రాస్పెక్టివ్‌గా అబ్జార్బ్ చేసినట్లయితే, ఆ వచ్చే కాస్త డబ్బుతోనయినా వారి ఆఖరి సర్వీసులో నయినా వాళ్ళ పిల్లల పెండ్లిండ్లయినా చేసే అవకాశముంటుంది.

SRI N. BHASKARA RAO:— Sir, it will be a bad precedent. On the floor of the House, if the Hon'ble Member requests and if I concedre to that, it will become a very bad precedent. I do no concede. I will administrate it as an Administrator but not like this.

శ్రీ ఎం. ఓంకార్ :— 20-30 సంవత్సరాలనుండి రెగ్యులర్‌గా వర్క్-చార్జిడుగా పనిచేస్తూ వుంటే వాళ్ళను ఇంకనూ అలాగే వుంచుకోవడం న్యాయంకాదు.

SRI N. BHASKARA RAO :— But they are still working as "Work Charged". There are certain rules applicable to them. As a matter of fact for work charged people "five years Rule" would apply-plus there are certain other G. Os which have to be considered. I cannot take that decision on the floor of the House like this, Sir.

శ్రీ ఎం. ఓంకార్ :— నేను కూడా అదే జీ. ఓ. గురించి అడుగుతున్నాను. దాని ప్రకారం 5-10 సంవత్సరాలు పని చేస్తే వాళ్ళను పర్మనెంటుగా గుర్తించాలని

వుంది. 20-30 సంవత్సరాలనుండి పని చేస్తున్నారు. ఇదేదో దయాదాక్షిణ్యాల క్రింద ఇస్తున్నట్లు చెబుతున్నారు. వాళ్లు చెమటోడ్చి, రక్తము ధారపోసి వాళ్ళ జీవితాలను డిపార్టుమెంటుకు అర్పించారు. ఆ జి. ఒ. ప్రకారంగానే వాళ్ళను పర్మనెంటు చేయండి. బలిమెలనుండి రిట్రెంచ్ చేయబడ్డారు. టెక్నికల్‌గా ఒరిస్సా ప్రభుత్వము భరించవలెనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భరించవలెనా అని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము బాధ్యత వహించడం అన్ని విధాలా ధర్మం. ఇది వరకు వెంగళరావుగారి ప్రభుత్వంలో ఒక ఒప్పందము జరిగింది. దాన్ని అమలు చేయండి.

SRI N. BHASKARA RAO :— No, No, While I decide this matter I will take his views also.

SRI S. JAIPAL REDDY :— Sir, before we pass the Bill, I think it is necessary for the Hon'ble Minister to give an assurance on the floor of the House that the provisions of this Act will not be applied to the farming community as far as possible. Even if the amendement has not been approved, I think the Minister can offer this Assurance and the Assurance will be kept in view by the Board while enforcing the Act

SRI N. BHASKARA RAO :— Sir, since they are already sincere in paying their Bills, there is no question of this Act. But I cannot assure like that

SRI S. JAIPAL REDDY :— Sir, The Electricity Board will be clothed to apply the provisions of the Act in so far as the farmers are concerned. So, such an Assurance can easily be offered by the Minister on the floor of the House,

SRI N. BHASKARA RAO :— Sir, this Government is always sympathetic towards the ryots and ryots community

SRI S. JAIPAL REDDY :— Sir, empty verbal sympathy does not take the farmers anywhere - nor can it take you anywhere.

SRI A. MADAN MOHAN :— Sir, it does not apply to the merits of the Bill which is before us. Since I had sugggested the Hon'ble Minister, in respect of extension of electricity to aggricultura loads into the villages which are being sanctioned - he has not said anything. కొత్తగా మీరు ఎం. ఎల్. ఏ. కు రెండు గ్రామాలు ఇస్తున్నారు కదా, వాటికి స్ట్రీటు లైట్లు మాత్రమే ఇస్తున్నారు. అక్కడ అగ్రికల్చరుకు కరెంటు యివ్వడం లేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు : — తమరు చెప్పింది నోటు చేసుకొన్నాను. వెంటనే చర్య తీసుకొంటాను. గత సంవత్సరములో ప్రతి ఎం. ఎల్. ఏ. కు

యిచ్చిన రెండు గ్రామాలు పూర్తి అయ్యాయా లేదా అంటే 80 శాతం పూర్తి అయ్యాయని, మిగతా 20 శాతం గ్రామాలకు 50-20 పోల్స్ వేస్తేగాని కరెంటు వెళ్ళదని అన్నారు. కనుక ఆ నిర్ణయంకూడా అయిపోయింది. మరల ఈ సంవత్సరము కూడా యిచ్చే 2 గ్రామాలకు కూడా కరెంటు ఇస్తున్నాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్:— అగ్రికల్చర్ బావులకు కరెంటు లేదండి.

శ్రీ ఎన్. భాస్కరరావు :— అది కూడా వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER — The Question is :

"That the Andhra Pradesh State Electricity Board (Recovery of Dues) Bill, 1984 be passed."

( pause )

The Motion was adopted and the Bill was passed.

## THE ANDHRA PRADESH PUBLIC PREMISES (EVICTION OF UNAUTHORISED OCCUPANTS) AMENDMENT BILL, 1983 (L. A BILL No. 16 of 1983).

MINISTER FOR WORKS (SRI NALLAPAREDDI SRINIVASULU REDDY) :— Sir, I beg to move "that the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1983" be taken into consideration.

MR. SPEAKER :— Motion moved.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, పబ్లిక్ ప్రెమిసెస్‌కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన చట్టమొకటి ఇంతకుముందే వుంది. దానిలో ఒక ఎస్టేటు ఆఫీసరును ఎపాయింటు చేసుకొని స్టేటు గవర్నమెంటు, ఎక్కడయినా ప్రభుత్వ భవనాలలో అనాథరైజుడు అనాథరైజుడు ఆకుపెంట్సు వుంటే, ఎస్టేటు ఆఫీసరు ప్రొసీజరు ఫాలో అయి, వాళ్ళకు ఒక నోటీసు యిచ్చి, ఎవిక్టు చేసే పరిస్థితి వుంది. దాన్ని కార్పొరేషన్స్‌కు, తరువాత కంపెనీస్‌కు 51 శాతం ప్రభుత్వ షేర్సు వుండే కంపెనీలకు లోకల్ ఎథారిటీస్‌కు, ఎక్స్‌టెండ్ చేయాలని దీనియొక్క ఉద్దేశము. 'ప్రెమిసెస్'కు 'ల్యాండ్' యాడ్‌చేసి, ల్యాండ్ ప్రెమిసెస్‌లో వున్నా కూడా ఎవిక్టు చేయాలని ఈ బిల్లుయొక్క ఉద్దేశము. ఎ. పి. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ గాని, స్టేటు రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సంస్థలు గాని, వాళ్లు ఇపుడు సివిల్ కోర్టుకు పోయి అక్కడ ఎవిక్షన్ ఆర్డరు తీసుకొని ఎవిక్టు

చేయించే పరిస్థితి వస్తున్నది. అవిధంగా కాకుండా కార్పొరేషన్ గాని, లోకల్‌బాడీస్ గాని వీళ్ళుకూడా ఎస్టేట్ ఆఫీసరు లాంటివాళ్ళను అంటే గజిటెడ్ కేడర్‌లో ఈక్వల్‌గా వుండే వాళ్ళను వాళ్ళే ఎపాయింటు చేసి, ఎవిక్టు చేసే పద్ధతిని వాళ్ళకు కూడా కలుగజేసే దానికి ఈ అమెండ్‌మెంట్ బిల్లుని తీసుకొని రావడం జరిగింది. లేకపోతే కోర్టుకుపోయి ఎవిక్షను ఆర్డరు తెచ్చే బాధ్యత ఏర్పడుతున్నది. అనాథరైజుడు ఆక్యుపెంట్స్ వుంటే వాళ్ళను తొలగించేదానికి కార్పొరేషన్సుకు గానీ, కంపెనీలకుగానీ కష్టంగా వుంది. అందువల్ల వీళ్ళకు కూడా ఎక్స్‌టెండ్ చేయాలని ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. ప్రతిచోట 'ప్రభుత్వము' అని అన్నచోట 'కార్పొరేషన్ అథారిటీని' యాడ్‌చేస్తూ యీ బిల్లులో పొందుపరచడము జరిగింది. ''Recovery of rent d mages and cost payable to Government or Corporate authority''. ఆ అథారిటీకూడా కోర్టుకు పోకుండానే దీన్ని అమలు చేసే అవకాశము దీనివల్ల ఏర్పడింది. కోర్టుకు జూరిస్‌డిక్షన్ బార్ చేయడం జరిగింది. ఎపీల్ మాత్రమే వుంటుంది. కాని ఇనిషియల్‌గా కోర్టుకు పోయి స్టే తెచ్చే అవకాశము లేకుండా ఈ బిల్లులో పొందుపరచడము జరిగింది. పబ్లిక్ ప్రాపర్టీని సేఫ్‌గార్డు చేయటానికి యీ బిల్లు ఉద్దేశించబడింది. ఎవరికీ యే అపకారము చేయడానికి యీ బిల్లు ఉద్దేశించబడలేదు. కనుక యథాతథముగా దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

SRI A. MADAN MOHAN :-- Mr Speaker Sir, apparently, the way this amendment has been brought about and the Bill has been introduced by the Minister for Public Works with his sweet tongue—he is trying to explain that there is nothing which can be opposed. But, I know the underlying meaning of the Bill that is sought to be introduced, specially when they have said that not only in respect of the public properties owned by the Government but also such of those properties owned by the local authorities and the Corporations, I smell something greater than what he is trying to say. It is not as simple as he is trying to portray.

Here, recently in Musheerabad Area, there were about two hundred families which have been living for generations, where the quarters were constructed by the then N. S. T. and R. T. D. i. e. Nizam State Reilways and Road Transport Department and subseqently - again - I think way back in 1951 or 1952, it gave 60% and the then State Government had contributed the other part of 40% and then constructed those houses - ultimately with a concept that these Houses should be given to those employees, who have been working after their retirement.

Various representations were made and of course the successive Governments were always considerate whenever these representations were made to the Government of India and the Government of India also had shown and given generous expression and ultimately directed those representations to be considered by the State Government.

They were never evicted. Well, if you say that the previous Governments had not been able to solve it - that is the credit of the previous Government that they never evicted them too. Unfortunately after the advent of the Telugu Desam Government, not only harassment is being metted out to them continuously with a sense of vengance they have been victimised day in and day out. About 200 families are living in those quarters. Unfortunately the Corporation to-day takes a decision to convert that into a Bus Depot I have not been able to understand the intelligence and the imagination of this particular Government or the Corporation which is to-day working, to think of really constructing a Bus Depot in the midst and in the heart of the city, especially over-throwing the 200 families who have been living there for more than two generations and with my hunch I may be wrong - then, it is for the Minister to enlighten me whether I am correct or not; or If I am not correct, he should be also able to say that "He will take care of this particular plight of the situation and the plight of the people who are living in those areas"

Sir, yesterday, in the B. A. C. meeting also I made a passing a reference to that and of course the Hon'ble Chief Minister without saying much on that he said that he would look into it when it comes. But my feeling is, by bringing out this draconian piece of Legislation, it is only meant to harass those poor lower class people who have been living there. In fact there were assurances by the previous Government, both by the State and the Central Governments to ultimately give the houses after deducting the depreciation. But to-day they will be rendered homeless. Well, there is one good argument for you that may be extended to say, that all the N. G. Os. living in other areas also will demand. "Yes" - well, probably if it comes to that extent, "Why not?" What are the welfare measures that you have been thinking to take up and what are the welfare measures that you have assured to the Government employees and what is it that you are doing to-day ? You are doing just contra to what has been said about, Exactly there is a big gap between your speaking and performance. There is terrible credibility gap. When time comes, the people would certainly reflex

and reflect their views, probably, through ballots. Well, you will have to and I too will have to wait till such time - but my personal anxiety and concern is restricted and confined to such of those families living in Mushearabad area and no less than 200 families have been living there made representations The other day, the State Government, mercilessly, with a stone heart had sent about a strong contingent of 200 policemen and at the point of guns, the houses were demolished It is only to make them homeless. Could there be more shameless act ? I mean, action on the part of the civilised Government than this ? You may say "Well, you have not been also able to really clear and sort out that problem". Yes, but we were not that unkind and in human, the way and the uncivilised way you have treated them !

Unfortunately I have not been able to cantact the Minister for Public Works, althoguh he is not directly concern - I know that, I know the Minister for Transport is incapacitated He is a little paralysed physically and mentally to really take up such a bold decision. I had no other alternative but to dirict them to the Chief Secretary and the Minister for Finance. Unfortunately, even the Finance Minister had expressed his helplessness to say - since his mentor, the C M, was not here and he was abroad, they would not be able to take a decision. I said "Kindly give them an assurance to wait till such time your Chief Minister comes and take a decision". Let the people of the State come to know as to what is working in his mind and as to what kind of decision whould he be able to take And what is his will, whether he has really got a dual personality of Dr. Jekyl and Mr. Hyde ? This has to be exposed before the people. Why I am saying is - it is not out of relevance I said. My hunch as I said that you are bringing this amendment and trying to deliberately, wilfully and intentionally extend it to the Corporations - is nothing but to really make them homeless and nothing more and nothing less. I hope the Minister for Public Works without looking to his mentor or if necessary, looking to his mentor and seeking his advice, would come out generously with a human heart to understand the plight and the misery of the people living in those areas and say coming forward with a generous assurance "Yes, this Government also is a civilised Government. It is humane - it has a human touch".

Otherwise the inferences that would be drawn both inside and outside would be quite contrary to what you are speaking.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— ఈ బిల్లు పోయిన ప్రభుత్వం కేబినెట్ ఆమోదించింది. తరువాత కేంద్రప్రభుత్వం ఆమోదంకొరకు అపుడు వ్రాయడంజరిగింది

SRI A. MADAN MOHAN : – Sir, that is not at all relevant. I am referring to a different thing and I am referring to a specific thing. I am saying that even if it was brought, it has been brought with a broader approach but not with a narrow approach and only trying to weak the vengeance against particular employees or the particular sector.

శ్రీ ఎన్. శ్రీనివాల్‌రెడ్డి :— ఈ బిల్లు ప్రత్యేకించి ఏ వ్యక్తుల గురించిగాని ఏ సంస్థను దృష్టిలో పెట్టుకొని తెచ్చినది కాదు. అపుడు మదన్ మోహన్‌గారు కేబినెట్ మంత్రిగా ఉన్నపుడు యీ బిల్లు ప్రారంభించబడింది.

SRI A. MADAN MOHAN :— Sir, I am again, to go on record saying that I do not fight shy. In the larger interest of protecting the public properties you said it is necessary but the way you said that it is not being extended to the Corporation - and being brought at this part of the hour, forgetting for the past one or six months you could not get it. These are some motivations and I attribute these motives to this Government.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— హైదరాబాదు కార్పొరేషన్‌లో యిప్పటికి యీ యాక్టు అమలులో వుంది.

SRI A MADAN MOHAN : – Then, I have not been able to understand. I have not spoken about the Municipal Corporation. You said you have inlcuded R. T. C. and other Corporations. My charge against the Government is - it is motivated against those who are living there. You are trying to clothe yourself with the armoury. I know they have referred and gone to the Civil Court. Since they have gone to the Civil Court, you are afraid that they might find the remedy In order to suffocate them ahd throttle them you are trying to come out with this draconian law.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— .1977 సంవత్సరంలోని యీ బిల్లును అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 1979 సంవత్సరంలో అది లాప్స్ అయింది.

SRI A. MADAN MOHAN :— Sir, I would like to tell the Hon'ble Minister for Public Works that let him not be more loyal .... until now a Congress-man throughout - changed into Telugu Desam very recently - a Neo-convert ...

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— మదన్‌మోహన్‌గారు కూ ప్రజాసమితిదా. మొదలైన పార్టీలో వుండి చూసి వచ్చినవారే.

SRI A. MADAN MOHAN :— No No. Don't try to attribute in that way What I am trying to say is - Sir, I am only trying to see the reason in what I am saying. I am not accusing you personally. What I am saying is - even the Minister is not aware as to why this was brought about ? That is my feeling. My charge is that it is motivated Kindly look into it if you have a heart Otherwise, well, many have come in those days in those benches and many will go and I thought Mr. Sreenivasul Reddy would create a history for himself and I never knew that he would become so meek as to allow himself to be drowned.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ బిల్లులో ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. కార్పొరేషన్ అనేది కొత్తగా పెట్టి అమెండుమెంటు తీసుకువస్తున్నారా ? లేక ఇంతకు ముందు బిల్లులోకూడా యీ కార్పొరేషన్ ఉందా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇంతకు ముందు బిల్లులో కూడా యీ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ని ఇంక్లూడ్ చేయాలని ఉంది. అప్పుడు తీసుకున్న కాబినెట్ డెసిషన్‌నే యిప్పుడు అమలు చేస్తున్నారు. అంతేకాకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. మొదలైన కార్పొరేషన్స్ కోసమీదట యీ బిల్లు తీసుకు రావటం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మదన్‌మోహన్‌గారు ఏమో అప్పుడు కాబినెట్ డెసిషన్‌లో కార్పొరేషన్స్ సంగతి లేదంటున్నారు. ఇపుడు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. కి సంబంధించిన కాలనీనుంచి ప్రజలను ఎవిక్టు చేస్తున్నారని అంటున్నారు. మంత్రి గారేమో కార్పొరేషన్స్ కూడా యిదివరకు కాబినెట్ డెసిషన్‌లో ఉన్నాయంటున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : స్టేటు గవర్నమెంటుకు సంబంధించినంత వరకూ యిప్పటికే ఎనాక్టుమెంటు ఉంది. దానిని కార్పొరేషన్స్‌కు, కంపెనీస్‌కు లోకల్ బాడీస్‌కు ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతోంది. అదికూడా పోయిన కాబినెట్ తీసుకున్న నిర్ణయం. దానిని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఏ. మదన్‌మోహన్ : నాకు తెలిసినంతవరకూ ఆర్. టి. సి. విషయం అప్పుడు కాబినెట్‌లో చర్చకు రాలేదు. I am telling you that I am not fighting shy. Note it very clearly But that was not intended to apply with motivation to harass a particular group of employees. ఆనాడు ఒక బ్రాడ్ కాన్సెప్ట్ క్రింద తీసుకొని అప్పటి ప్రభుత్వం కాబినెట్ డెసిషన్ చేసి ఉండవచ్చును. But that was not and never introduced in this House May be for various reasons, due to subsequent incidents and for the reasons that have cropped up, they might have not taken into consideration for introducing it Now, if they take refuge to say that - well' the previous Government has done it, then it dose

not carry conviction. I know the responsibility of the previous Government and did not have a heart to introduce it I would like to ask as to what is your answer before the people ?

## ANNOUNCEMENT

Re : Fixation Date and time of for the receipt of amendments.

MR. SPEAKER :— I am to announce to the House ihat the amendments to the following Bills will be received upto to 5-00 p m, to-day i. e., on 26-6-1984.

1) The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1983.
2) The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1984.
3) Andhra Pradesh obscence Cinema Posters (Prohibition) Bill, 1984.

·30 P.M. Now I adjourn the House till 8-30 a. m., to-morrow

(The House then adjourned to meet again at 8-30 a. m., the next day i. e. on Wednesday the 27th June, 1984)

## APPENDIX

### REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 25TH JUNE, 1984.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 25th June 1984 in regard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 27-6-1984 (Wednesday) | 1. The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1983 (L. A. Bill No. 45 of 1983) |
| | 2. The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill. 1984(L.A. Bill No.24 of 1984s |
| | 3, The Andhra Pradesh Obscene Cinema Poster (Prohibition) Bill, 1984 (L. A Bill No. 16 of 1984) |
| 28-6-1984 (Thursday) | 1. The Hindu Succession (Andhra Pradesh Amendment) Bill, 1983 (L. A. Bill No 12 of 1983) (As reported by the Select Committee) |
| | 2. Discussion on the Statement made by the Chief Minister on 25-6-1984 on his visit to United States of America. |
| 29-6-1984 (Friday) | 1. Bills left - over from the Agenda dated the 28th June, 1984. |
| | 2. Private Members Business. |

—0—